
భర్తృహరి నీతి శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం


ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

మహాత్మాగాంధీ, అంబేద్కర్‌లను అగౌరవించిన ఫలితమే ఓటమి 03



సంపుటి 07, సంచిక: 186 | శుక్రవారం | 07-06-2024 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00



## స్టాక్‌మార్కెట్ స్కాంలో మోదీ, షా

సామాన్య పెట్టుబడిదారులకు రూ.30 లక్షల కోట్లు నష్టం

కుంభకోణంపై జెపిసితో విచారణ జరిపించాలి

రాహుల్‌గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ :** అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాలు ప్రత్యక్షంగా భాగస్వాములు అయ్యారని, ఇందులో సామాన్య పెట్టుబడిదారులు రూ.30 లక్షల కోట్లు నష్టపోయారని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ కుంభకోణంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో గురువారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ఒక రోజు ముందు తప్పుడు ఎగ్జిట్ పోల్స్‌తో స్టాక్ మార్కెట్ ఎగసిందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున దారుణంగా పడిపోయిందన్నారు. సాధారణ పెట్టుబడిదారులు రూ.30 లక్షల కోట్లు తరువాయి 2లో

## నేడు ఎన్‌డిఎ ఎంపిల భేటీ

మోదీని నాయకుడిగా ఎన్నుకోనున్న నూతన సభ్యులు



**న్యూఢిల్లీ :** కొత్తగా ఎన్నికైన బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమి ఎంపిలు నేడు సమావేశం కానున్నారు. ఎన్‌డిఎ నేతగా నరేంద్ర మోదీని ఎన్నుకోనున్నారు. దీంతో మూడవ సారి ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేందుకు మోదీకి మార్గం సుగమం కానుంది. ఎంపిలతా ఎన్‌డిఎ నేతగా మోదీని ఎన్నుకున్న తరువాత టిడిపి నేత చంద్రబాబునాయుడు, తరువాయి 2లో

## 8న సిడబ్ల్యుసి సమావేశం



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) ఈనెల 8వ తేదీన భేటీ కానుంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై చర్చించనుంది. సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఏర్పాటు కానుంది. సమావేశం ఉదయం 11 గంటలకు పార్టీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 99 స్థానాలను గెల్చుకుని రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 2019లో జరిగిన ఎన్నికల్లో 52 సీట్లు మాత్రమే వచ్చిన తరువాయి 2లో



## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

ప్రజాపక్షం/హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురువడంతో నగర వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం సమయంలో కూడా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నగరవాసులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం తరువాయి 2లో

### మూడురోజులు భారీ వర్షాలు

రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గురువారం మాత్రం తరువాయి 2లో


### అంతా కాంగ్రెస్ వారే, అయినా..

## ఎలా ఓడిపోయాం?

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఫలితంపై ముఖ్యమంత్రి అసంతృప్తి

కాంగ్రెస్ ఓటమిపై త్వరలో రేవంత్ సమీక్ష

ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకునే ప్రయత్నంలో పిసిసి చీఫ్




ప్రజాపక్షం/హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గం ఫలితాలపై ఆ నియోజకవర్గ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో సమీక్ష చేయనున్నారు. సిఎం ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి గెలవడంపై సిఎం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. సిఎం సొంత జిల్లాకు చెందిన మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో గెలిచిన ఏడుగురు ఎంఎల్‌ఎలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే అయినప్పటికీ ఈ లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఓటమిపాలయ్యారు. కచ్చితంగా మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం తమ పార్టీదేనని అంచనా వేసిన హస్తం నేతలు వంశీచంద్‌రెడ్డి ఓటమితో షాక్‌కు గురయ్యారు. ఆ నియోజకవర్గంలో వచ్చిన ఫలితాలు కాంగ్రెస్ నేతలను నిరాశ పరిచాయి. కొడంగల్, షాద్‌నగర్, జడ్చర్ల అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్‌కు మెజారిటీ ఓట్లు వచ్చినప్పటికీ మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో తరువాయి 2లో

### చంద్రబాబుకు సిఎం అభినందనలు

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నారా చంద్రబాబునాయుడుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి గురువారం స్వయంగా చంద్రబాబునాయుడుకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తరువాయి 2లో



## ఇద్దరు యువకుల దారుణహత్య

రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌లో ఘటన

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలోని బటర్ ఫ్లయ్ సిటీ వెంచర్ విల్లాలో ఇద్దరి యువకుల దారుణ హత్య స్థానికంగా కలకలం రేపింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండల తరువాయి 2లో

## పతనం అంచున ప్రభుత్వవిద్య

పాలకుల నిర్లక్ష్యం - కొరవడిన అంకిత భావం

గణనీయంగా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

ఫలితమివ్వని బడిబాట

ప్రజాపక్షం/ ఖమ్మం



పాలకుల నిర్లక్ష్యం, కొరవడిన అంకిత భావం వెరసి ప్రభుత్వ విద్య సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుంది. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదు. గతంతో పోల్చినప్పుడు ప్రభుత్వ విద్య మసకబారుతున్నది. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియమాకం ఇతరత్రా విషయాలు ప్రభుత్వ విద్యను దిగజారుస్తున్నాయి. ప్రైవేటు పోటీని తట్టుకోలేకపోతున్నాయి. దీనితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సైతం పది లోపు విద్యార్థులు ఉంటున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన తరువాయి 2లో

### ఆంధ్రప్రదేశ్, బీహార్‌లకు

## ప్రత్యేక హోదా ఇస్తారా?

ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా హామీని ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తారా అని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. పదే పదే మోదీ 3.0 ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారని, వాస్తవానికి ఇది మోదీ 1/3 ప్రభుత్వం అని అన్నారు. ఈ మేరకు గురువారం తన ఎక్స్ ఖాతాలో వీడియో ప్రకటనను విడుదల చేశారు. 2014 ఏప్రిల్ 30న పవిత్ర నగరం తిరుపతిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని మోదీ చేసిన వాగ్దానాన్ని గుర్తు చేశారు. ఇది గడిచి పదేళ్ళు అవుతోందని, ఇప్పటికైనా ఆ వాగ్దానాన్ని మోదీ నెరవేరుస్తారా అని జైరామ్ రమేశ్ నిలదీశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణను అన్ని పార్టీలు వ్యతిరేకించాయని, ఆ ప్రక్రియను నిలిపివేస్తారా? అని ప్రశ్నించారు. అలాగే 2014లో మోదీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానం తరువాయి 8లో

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో ఉత్కంఠ

మొదటి ప్రాధాన్యతలో తేలని ఫలితం.. విజయానికి రెండవ ప్రాధాన్యత ఓట్లే కీలకం

18,565 ఓట్ల లీడ్‌లో తీన్మార్ మల్లన్న



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలికి జరిగిన ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముందంజలో ఉన్నారు. మొదటి నుంచి మూడు రౌండ్ల తరువాయి 2లో



## కోటీశ్వరులసభ!

కొత్తగా కొలువుతీరనున్న లోక్‌సభను కోటీశ్వరుల సభగా పేర్కోవచ్చు. ఈసారి గెలిచిన అభ్యర్థుల్లో ఏకంగా 93 శాతం మంది మిలియనీర్లు ఉన్నారు. 2019లో కోటీశ్వరులు 88 శాతం మంది. సంఖ్యాపరంగా చెప్పాలంటే, 543 మంది సభ్యుల్లో 504 మంది కోటీశ్వరులే. గత సార్వత్రిక ఎన్నికల్లో 475 మంది, అంతకు ముందు, 2014లో 443 మంది (82 శాతం) మిలియనీర్లు ఉన్నారు. 2009లో కోటీశ్వరుల సంఖ్య 315 (58 శాతం)గా ఉండగా, అప్పటి నుంచి క్రమంగా పెరుగుతునే ఉన్నారు. లక్షాధికారులు కూడా ఎన్నికల బరిలోకి దిగేందుకు భయపడే పరిస్థితి నెలకొంది. ఇక సామాన్యులు ఎన్నికల పేరు వింటేనే ఆమడదూరం పారిపోతున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి చెందిన 240 మంది విజయం సాధించిన విషయం తెలిసిందే. వీరిలో 227 మంది, అంటే, 95 శాతం మంది కోటీశ్వరులు. అదే విధంగా, గెలిచిన 99 కాంగ్రెస్ అభ్యర్థుల్లో 92 మంది (93 శాతం) మిలియనీర్లు. డిఎంకెకు చెందిన 22 మంది ఎన్నికైతే, వారిలో 21 మంది (95 శాతం) తోపాటు ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (ఎఐటిఎంసి)కు చెందిన 29 మందిలో 27 మంది (93 శాతం), సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి)కి చెందిన 37 మందిలో 29 మంది (92 శాతం) కోటీశ్వరులు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)తరఫున ముగ్గురు, జెడియు నుంచి 12 మంది, టిడిపి నుంచి 16 మంది మిలియనీర్లు ఈసారి లోక్‌సభలోకి అడుగుపెట్టనున్నారు. పోటీ చేసిన కోటీశ్వరుల్లో 19.6 శాతం మంది విజయం సాధిస్తే, కోటి రూపాయలకు తక్కువ ఆస్తి ఉన్న అభ్యర్థుల్లో కేవలం 0.7 శాతం మంది మాత్రమే ఎన్నికయ్యారు. మొత్తం మీద ఈసారి లోక్‌సభలో 42 శాతం మంది అభ్యర్థులు రూ. 10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారని ఎడిఆర్ నివేదిక పేర్కొంది. 19 శాతం మంది అభ్యర్థుల ఆస్తులు రూ.5 నుంచి తరువాయి 8లో

జాతీయ స్థాయి పరీక్షలలో....... ప్రభంజనం..
42 YEARS OF EXCELLENCE
NEET-2024 UNBEATABLE SEQUENTIAL MARKS
685 MUSAB HUSSAIN
681 NIKHIL B
676 SYED MUZAKKIR ALI
671 SHASHANK M | 670 ADITYA A | 667 KARAN A | 665 SANDEEP KUMAR P | 657 AJIT KUMAR R | 655 VIVEK SIDDHARTH | 651 MALAVIKA S | 633 MUZMMIL KHAN
599 SPOORTHI V | 582 KEERTHANA. J | 567 RAHUL V | 558 SAHRISH AIMAN | 542 GANGASRI N | 538 ALEHYA R | 538 SREEJA M | 537 PRANAY P
536 VIGNESH. CH | 535 AYESHA MAHAJABEEN | 532 ASHLESHA Y | 523 SRIDEEPA P | 522 KULAKARNI H | 507 SAI MOHITH REDDY | 505 GOUSE PASHA SK | 496 SIDDARTHA K
485 ARCHANA KASTURI | 482 ANUSHA D | 481 AFIFA MIRZA | 481 ARSHITHA A | 475 RANI K | 466 AISHWARYA N | 463 KAVYA. R | 461 ARCHANA KOLLURI
456 RAKESH B | 455 RAJA SRI. A | 453 YASHWANTH . D | 449 NAGAJYOTHI V | 447 PAVAN TEJ CH | 444 ASHWITHA Y | 434 LAXMI PRASANNA | 434 VYSHNAVI D
431 THARUNI M | 427 DEVIKA KRISHNAN N | 424 ALLE SAHITHYA | 423 SRINU .A | 423 JOHN CH | 415 MADHU SRI N | 415 SMARANI P | 410 SRIDHAR. P
408 SIRI SRI K | 408 VARSHA. M | 403 TEJASWINI D | 401 BUSHRA AIMAN | 400 VIKAS RAJ .P | 400 SRIVARSHINI G | 400 GANESH. L | 400 KISHOR V
NEET LONG TERM-2025 CONCESSIONS
AC Class Rooms, Exclusively Senior Eminent Faculty, Micro schedule
Residential Fee: Rs.1, 58,000 Day Scholar Fee: Rs. 98,000
MERIT CONCESSIONS BASED ON IPE/NEET2024 MARKS

| IPE-2024 Marks | NEET-2024 Marks | % of Consession | Residential Fee after Concession | Day Scholar Fee after Concession |
|---|---|---|---|---|
| Above 980 | Above 440 | 100% | 0 | 0 |
| 970-979 | 425-439 | 80% | Rs. 31,600 | Rs. 19,600 |
| 950-969 | 400-424 | 70% | Rs. 47,400 | Rs. 29,400 |
| 930-949 | 375-399 | 60% | Rs. 63,200 | Rs. 39,200 |
| 900-929 | 350-374 | 50% | Rs. 79,000 | Rs. 49,000 |

NEET LONG TERM (2024-25)
CLASSES COMMENCE FROM 16-06-2024
INTER ADMISSIONS OPEN
CAREER POINT
KOTA-RAJASTHAN
CAREER POINT
IIT-JEE (MAINS)
• JEE (ADVANCED) • NEET
★ KARIMNAGAR ★ WARANGAL ★ HYDERABAD
7330269999
In Association with
TAMASOMA JYOTIRGAMAYA
TRINITY
NEET ACADEMY
KARIMNAGAR 8386059999
PEDDAPALLI 8520911559

## ఐసిసిపై ఆంక్షలకు యుఎస్ తీర్మానం



**వాషింగ్టన్ :** అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి)పై ఆంక్షలు విధించేందుకు అమెరికా దిగువసభ ఒక తీ ర్మానం ఆమోదించిది. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యా హూ, ఆ దేశ రక్షణమంత్రి యోవ్ గాలంట్‌లకు అరెస్టు వారెంట్లు జారీ చేయాలని ఐసిసి ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ మే 20 న ఒక విజ్ఞప్తి చేయడంపై అమెరికా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐసిసిపై ఆం క్షలు విధిస్తామని, ఈమేరకు తీర్మానం చేస్తామని ఆనాడే అమెరికా ప్రభు త్వం ప్రకటించింది. ఐతే ఈ బిల్లు చట్టరూపం ధరించే అవకాశం కనిపించడం లేదు. జూన్ 4న అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 247 మంది ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. 155 మంది వ్యతిరేకించారు. వీరిలో42మంది డెమోక్రాట్లు, 205మంది రిపబ్లికన్లు ఉన్నారు.

### అంతర్జాతీయ కోర్టులో ఇక దక్షిణాఫ్రికాకు స్పెయిన్ తోడు



పాలస్తినా ప్రాంతంలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దారు ణ మారణ కాండకు వ్యతిరేకంగా అంతర్జాతీయ న్యాయస్థానంలో ఒంటరి పోరాటం చేస్తున్న దక్షిణి ప్రభుత్వానికి ఇకమీదట స్పెయిన్ దేశ ప్రభుత్వం కూడా తోడుగా ఉంటుంది. ఈ న్యాయపోరాటంలో తాము కూడా గొంతు కలిపి పాలస్తినా ప్రజలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నామని స్పె యిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవలే స్పెయిన్ దేశం పాలస్తినాను ఒక స్వతంత్ర రాజ్యంగా గుర్తించింది. గాజా ప్రాంతంలో సామూహిక ఊచకోత, దమనకాండల ద్వారా అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ ఉల్లంఘించిందని, ఆ దేశ ప్రధానమంత్రి నేతన్యాహూకు అరెస్టు వారెంటు జారీ చేయాలనీ, తక్షణం యుద్ధం ఆపాలనీ, గాజా నుం డి ఇజ్రాయిల్ సైన్యం వైదొల గాలని కోరుతూ దక్షిణాఫ్రికా హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో సుదీర్ఘపోరాటం కొనసాగిస్తు న్నది. స్పెయిన్ విదేశాంగమంత్రి జోస్ మేన్యువల్ ఆల్బెరస్ గురువారం మాట్లాడుతూ, ఎంతమంది చెప్పినాగానీ ఇజ్రాయిల్ తన మొండిపట్టు విడనాడటంలేదనీ, యుద్ధం ఆప డం లేదనీ, అందుకే తాము దక్షిణాఫ్రికాతో కలిసి న్యాయపోరాటంలో జత కలిశామని అన్నారు.

## సెంట్రల్ సూడాన్‌లో దాడి

**ఖాటౌమ్ :** ఆఫ్రికాదేశం సూడాన్‌లో పారామిలిటరీ దళాలు జరిపిన దాడుల్లో గురువారంనాడు 100 మంది సామాన్య పేద ప్రజలు మరణించారు. పెద్ద సంఖ్యలో గాయపడినవారు ఉన్నందువల్ల మృతుల సంఖ్య కూడా మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. సెంట్రల్ సూడాన్‌లోని వాద్ అల్ నౌరీ గ్రామంపై పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (పిఆర్ఎస్ఎఫ్) ఈ దాడులు చేశాయి. గెజిరాస్టేట్‌లో ఈ దాడి జరిగింది. లోకల్ నైబర్‌హుడ్ గ్రూప్ ''ద రెసిస్టెంట్ కమిటీ'' ఈ విషయం వెల్లడించింది. ఐతే ర్యాపిడ్ ఫోర్సెస్‌గానీ, సూడాన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌గానీ ఈ దాడులపై ఇంత వరకూ స్పందించలేదు. ఐతే సూడాన్ గ్రామం వాద్ అల్ నౌరీలో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సు సాధాన అమాయక జనాన్ని ఊచకోత కోసిందని సూడాన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. సామాన్య ప్రజలపై దాడులు చేయడం, వారి ఆస్తులు దోచుకకోవడం, వారిని చంపడం, బలవంతంగా వారి స్థానిక ప్రాంతాల నుండి గెంటేసి వీధులుపాలు చేయడం అత్యంత దుర్మార్గకరమైన చర్యలని పేర్కొంది. 2023 ఏప్రిల్ 15 వ తేదీ నుండీ సూడాన్‌లోని పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్, సూడాన్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మధ్య భీకర యుద్ధం జరుగుతున్నది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 15,550 మంది మరణించారు. సూడాన్ దేశవ్యాప్తంగా 80.80 లక్షలమంది ప్రజలు ఇళ్ళువదలి పారిపోయారు.

# మా జోలికొస్తే అణ్వాయుధ ప్రయోగం

- ఉక్రేన్‌కు ఆయుధ సరఫరా ప్రత్యక్ష యుద్ధంతో సమానం



**మాస్కో :** తమ జోలికి వస్తే ఆణాయుధ ప్రయోగం చేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ పశ్చిమ దేశాలకు హెచ్చరిక చేశారు. ఉక్రేన్‌కు అమెరికా, జర్మనీలు తమ ఆయుధాలను సరఫరాచేసి వాటిని ఉపయోగించేందుకు అనుమతి ఇవ్వడం అత్యంత ప్రమాదకరమైన విషయమని ఆయన అన్నారు. ఉక్రేన్‌కు అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంగల ఆయుధాలను సరఫరా చేసి దాడికి ప్రోత్సహించడం అంటే ప్రత్యక్షంగా ఆయా దేశాలు జోక్యం చేసుకుని రష్యాతో యుద్ధంలో పాల్గొన్నట్లేనని కూడా ఆయన హెచ్చరించారు. గడచిన జనవరిలో జర్మనీ అత్యాధునిమైన లియోపార్డ్ 2 ఎ 6 యుద్ధ ట్యాంకులను సర ఫరా చేయాలని నిర్ణయించిందనీ, రష్యా భూభాగంలోకి ఆ విధమైన ఆయుధాలను ప్రయోగించేందుకు ఉక్రేన్‌కు అనుతిస్తూ అమెరికా, జర్మనీ అంగీకారం తెలియజేయడం ప్రమాదకరమని అన్నారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌తో యుద్ధం ప్రారంభించిన తర్వాత మొదటిసారి పుతిన్ బుధవారంనాడు అంతర్జాతీయ మీడియాతో మాట్లాడారు. సీనియర్ ఎడిటర్లతో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. జర్మనీ ఆయుధాలు గనుక తమ సరిహద్దులుదాటి తమను ఢీకొంటే మాత్రం పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. అలాంటి పరిస్థితుల్లో జర్మనీ–రష్యా మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయని చెప్పారు. ఉక్రేన్‌కు గనుక అమెరికా, రష్యాలు ఆయుధాలు సరఫరా చేయడం ప్రారంభిస్తే తాము కూడా ఆ దేశాలపై దాడులు చేయడానికి వీలుగా మిగిలిన దేశాలకు ప్రమాదకరమైన ఆయుధాలను సరఫరా చేయగలమని, వారు అలా చేసినప్పుడు తాము ఎందుకు చేయకూడదని ఆయన ప్రశ్నించారు. యుద్ధంలో మొట్టమొదట అణ్వాయుధాలు ప్రయోగించడం రష్యా విధానం కాదనీ, అందుకు తమ ప్రభుత్వం విరుద్ధమనీ చెబుతూనే, అమెరికా, జర్మనీ మిత్రదేశాలు గనుక ఉక్రేన్‌కు సరఫరాచేసే ఆయుధాలవల్ల రష్యా సార్వభౌమాధికారానికి గనుక విఘాతం కలిగితే తమ దేశం చూస్తూ ఊరుకోదనీ, అణ్వాయుధాలను ప్రయోగిస్తుందని తీవ్ర హెచ్చరిక చేశారు. అదేవిధంగా నాటో కూటమి దేశాలపై రష్యా దాడులు చేస్తుందన్న వాదనలు, ప్రచారాలన్నీ వట్టి మాటలేనని కొట్టిపారేశారు. ఈ విషయాన్ని ఆయన పదే పదే తిరస్కరించారు. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం తోటి సభ్యదేశంపై ఈ విధమైన దాడి అన్నిదేశాలపై దాడితో సమానమని గుర్తు చేశారు.

ప్రపంచం

# ఫ్రాన్స్ 80వ విముక్తి దినోత్సవం

- ప్రపంచ నేతల సంస్మరణ



**నార్మండీ :** రెండవ ప్రపంచ యుద్ధంలో 1944లో ఫ్రాన్స్ విముక్తిచెంది నేటికి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి. ఫ్రాన్స్‌లోని నార్మండీలో అతిపెద్దస్థాయిలో సముద్రమార్గంలో యుద్ధ దాడి జరిగిన పరిణామాలే రెండవ ప్రపంచ యుద్ధంలో మిత్రకూటమి విజయా నికి బాటలు వేశాయి. కోడ్ భాషలో ఆరోజు జరిగిన దాడిని ఆపరేషన్ నెప్ట్యూన్ లేదా డి–డే గా పిలుస్తారు. ఈ సందర్భంగా గురువారం నాడు పలువురు ప్రపంచ నాయకులు నార్మండీ యుద్ధంలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. బ్రిటన్ రాజు ఛార్లెస్, బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రభృతులు ఈ సంస్మరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో, ఫ్రాన్స్ ప్రధానమంత్రి గాబ్రియేట్ అత్తల్ తదితరులు పాల్గొని నాటి యుద్ధ వీరులకు పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. 00 80 ఏళ్ళ క్రితం ఈ యుద్ధంలో పాల్గొన్న శతాధిక వయోవృద్ధుడు రిచర్డ్ రోహమెర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ప్రధాన ఆకర్షణగా నవిలిచారు. ఆయన ఆనాటి అనుభవాలను అందరిక వివరించారు. ఉక్రేన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతున్నందువల్ల ఈ సంస్మరణ కార్యక్రమానికి రష్యా ప్రతినిధులను ఆహ్వానించలేదు. 80 ఏళ్ళ తర్వాత ఈనాడు ప్రాణత్యాగం చేసిన నాటి యోధులను గుర్తుచేసుకుని వారికి కృతజ్ఞతలు తెలిజేయాలని బ్రిట న్ రాజు ఛార్లెస్ తన ప్రసంగంలో అన్నా రు. కొద్దినిమిషాలసేపు నాయకులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఆనాటి యుద్ధకాల కుటుంబాలలో ఆ స్మృతులు తెలిసిన, వాటిని అనుభవించిన ఈనాటి వృద్ధులు పెద్ద సంఖ్యలో ఈ సంస్మరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలలో ఈ సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి. నార్మండీలో 1944 జూన్ 6వ తేదీన భూతల, గగనతల దాడులు జరిగాయి. ఈ ప్రాంతానికి ఏటా వెళ్ళి సంస్మరణ చేస్తారు. ఐదేళ్ళక్రితం ఆనాటి యోధులు 225 మంది ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనగా కాలధర్మం చెందినవారు పోగా ఈనాడు కేవలం 23 మంది మాత్రమే పాల్గొన్నారు. నార్మండీలో ఉన్న ఐదు సముద్రతీర ప్రాంతాలలో 80 ఏళ్ళ క్రితం 1,50,000 మంది సైనికులు మోహరించి యుద్ధానికి తలపడ్డారు. వాయువ్య యూరప్ ప్రాంతాన్ని ఆక్రమించిన నాజీ సైన్యాన్ని వెళ్ళగొట్టేందుకు భీకరయుద్ధం జరిగింది.

## చెక్ రిపబ్లిక్ రైలు ప్రమాదంలో నలుగురు మృతి

**ప్రాగ్ :** జెక్ రిపబ్లిక్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రయాణికుల రైలు–గూడ్సు రైలు ఢీకొన్న ఘటనలో నలగురు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. జెక్ రిపబ్లిక్ నగరం పార్డ్యుబైస్‌లో ఈ ఘటన జరిగింది. దేశ రాజధాని ప్రాగ్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉనన పార్డ్యుబైస్ స్టేషన్ దాటిన తర్వాత ఉన్న కొద్దిదూరంలోనే ఈ ఘటన జరిగిందని స్థానిక ఎమర్జెన్సీ స్పోక్స్‌పర్సన్ అలెనా కిసియాలా చెప్పారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళుతున్న 300 మందిలో ఎక్కువమంది విదేశీయులే ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలోఎక్కువమంది స్వల్పగాయాలతోనే తప్పించుకున్నారని చెక్ రిపబ్లిక్ హోంమంత్రి విట్ రకుసాన్ చెప్పారు.

## గాజా స్కూలుపై దాడి : 40 మంది మృతి



**గాజా :** సెంట్రల్ గాజాలో పాలస్తీనియన్లు తలదాచుకుంటున్న ఐక్యరాజ్యసమితి స్కూలుపైన, నుసైరత్ శరణార్థ నివాసంపైన ఇజ్రాయిల్ సైన్యం గురువారం జరిగిన దాడుల్లో 40 మంది మర ణించా రు. ఐతే ఇది స్కూలు కాదనీ, ఉగ్రవాదులు ఆ స్కూలు నుండి ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణకు ఒక కేంద్రంగా ఉపయోగించుకుంటున్నారనీ ఇజ్రాయిల్ సైన్యం వాదిస్తున్నది. ఈ స్కూల్లో 36 మంది హమాస్ ఉగ్రవాదులుఉన్నారనీ, వారంతా హతులయ్యారనీ ఐడిఎఫ్ (ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్స్) చెప్పింది. ఈ దాడిలో మృతులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. డజన్లసంఖ్యలో ఇక్కడ తలదాచుకున్న శరణార్థులు గాయాలపాలయ్యారు. వీరందరినీ అల్ అక్సాలోని ఆసుపత్రికి తరలించారు. కాగా లెబనాన్ సమీపంలో ఒకఅతిపెద్ద దాడికి ఇజ్రాయిల్ సన్నద్ధం అవుతున్నదని ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ గురువారం ప్రకటించారు. ఐతే సరిహదులకు అతీతంగా పనిచేస్తున్న వైద్యులు మాత్రం ఈ దాడుల్లో 70 మంది మరణించారని చెప్పారు. ఐతే గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ సమాచార ప్రకారం గడచిన 24 గంటల్లో 68 మంది పాలస్తీనియన్లు దాడుల్లో మరణించగా, మరో 235 మంది గాయపడ్డారు. ఉత్తర ఇజ్రాయిల్ పట్టణంపై హిజ్బుల్లా కార్యకర్తలు డ్రోన్ దాడులు చేశారు. ఈ దాడుల్లో ఒకరు మరణించారు.దీంతో 2023 అక్టోబరు 31వ తేదీ నుండీ గాజాలో ప్రారంభమైన యుద్ధంలో ఈనాటి వరకూ మృతుల సంఖ్య 36,586 మందికి చేరుకోగా, గాయపడినవారి సంఖ్య మరో 83,074 మందికి చేరింది. కాగా 'జెరూసలెం డే' సందర్భం గా ఇజ్రాయిల్ సైన్యం 18 మందిని అరెస్టు చేసింది. 1967లో ఆరు రోజుల పాటు జరిగిన యుద్ధంలో తూర్పు జెరూసలెంను ఆక్రమించిన సందర్భంగా ఇజ్రాయిల్ ప్రతి సంవత్సరం జూన్ 5న ఈ 'జెరూసలెం డే' నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా నిరసన ప్రదర్శనలు జరి పారన్న నేరంపై ఈ అరెస్టులు చేశారు. ఈ ఏడాది జరిగిన కార్యక్రమంలో వందలాదిమంది యూదులు ముస్లింలు నివసించే ప్రాంతాల నుండి ప్రదర్శనలు జరిపారు. ఇందుకోసం 3000 మంది పోలీసులను కాపలాగా ఉంచారు.

### అమెరికా సహా 16 దేశాలు.. శాంతి ప్రణాళికకు మద్దతు

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రతిపాదించిన మూడు అంచెల శాంతి ప్రణాళికకు అమెరికాతో పాటు దాని 16 మిత్రదేశాలు కూడా మద్దతు తెలియజేశాయి. మే 31వ తేదీన బైడెన్ ఈ శాంతి ప్రణాళిక ప్రతిపాదించారు. దీని ప్రకారం తొలుత ఆరు వారాలపాటు యుద్ధ విరమణ అమలులో ఉం టుంది. ప్రతి రోజూ పాలస్తినాకు 600 ట్రక్కుల్లో ఆహార పదార్థాలను సరఫరా చేస్తారు. తర్వాత ఇజ్రాయిల్ నుండి ఖైదీలను, పాలస్తినా హమాస్ అతివాద సంస్థ నుండి బందీలను పరస్పరం మార్పిడి చేసుకుంటారు. మూడవదశలో గాజా పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపడతారు. ఐతే దీనిపై హమాస్ ఉన్నతాధికారి సామి అబూ జుహ్రి గురువారంనాడు రాయిటర్స్‌వార్తాసంస్థతో మాట్లాడుతూ బైడెన్ ప్రణాళిక బాగానే ఉందిగానీ, శాశ్వత కాల్పుల విరమణకు ఈ ప్రణాళిక ఎలాంటి హామీ ఇవ్వలేదని విమర్శించారు. మరోవైపు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ కూడా వీలైతే ఆరు వారాలు యుద్ధ విరమణ చేస్తాంగానీ, తిరిగి యుద్ధం ప్రారంభించడం తమ ఇష్టమని, హమాస్‌ను అంతం చేసేవరకూ యుద్ధం కొనసాగుతుందని అన్నారు.

## దంచికొట్టిన వాన

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, షేక్ పేట్, గోల్కొండ, టోలిచౌకి, మెహదీపట్నం, ఖైరతాబాద్, పంజాగుట్ట, లక్డీకపూల్, ముషీరాబాద్, చిక్కడపల్లి, రాంనగర్, అశోక్ నగర్, బషీర్ బాగ్, అబిడ్స్, కోటి, సుల్తాన్ బజార్, బేగం బజార్, అఫ్జల్ గంజ్, నాంపల్లి, మంగళ్ హాట్, కవాడిగూడ, అశోక్ నగర్, దోమలగూడ, ఇందిరా పార్క్, లోయర్ ట్యాంక్ బండ్, ముషీరాబాద్, సికింద్రాబాద్, జెబిఎస్, కోఠి, సుల్తాన్ బజార్, బేగంబజార్ సహా పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాహనదారులు తడిసి ముద్దయ్యారు. అశోక్ నగర్ చౌరస్తా స్టీల్ బ్రిడ్జ్ పిల్లర్ నెంబర్ 17 వద్ద రెండు విద్యుత్ స్తంభాలు, ఓ భారీ వృక్షం నేలకొరిగింది. పరిసర ప్రాంతాల్లో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సంఘటన స్థలాన్ని చేరుకొని విద్యుత్ స్తంభాలు చెట్లను తొలగించారు. జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ వర్షం కురుస్తోండటంతో నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. వర్షం ధాటికి చెట్ల కొమ్మలు, భారీ హోర్డింగులు కింద పడ్డాయి. భారీ వర్షం నేపథ్యంలో జిహెచ్ఎంసి యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసరమైతే 04021111111, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లలో సంప్రందించాలన్నారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీవర్షాలుపడతాయనివాతావరణకేంద్రం అధికారులు చెప్పారు.

## మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలతో పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇదే సమయంలో గంటకు 30 నుంచి 40కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. శుక్ర, శనివారాల్లో కూడా దాదాపుగా ఇదే పరిస్థితి ఉంటుందని గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గురువారం నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి మెదక్, భద్రాచలం గుండా వెళ్తుందని తెలిపారు. మరోవైపు నైరుతి రుతుపనవాలు తెలంగాణ, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో మరికొన్ని ప్రాంతాల్లో ప్రవేశించాయి. రాబోయే మూడు నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కర్ణాటక, తెలంగాణ, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో కూడా ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. బుధవారం దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లో ఆయా పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం గురువారం రాయలసీమ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందన్నారు.

## నేడు ఎన్‌డిఎ ఎంపిల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జెడియు నేత నితీశ్‌కుమార్ వంటి కూటమిలోని సీనియర్ నేతలు మోదీతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కార్యక్రమంలో పాల్గొనున్నారు. పార్లమెంట్ సభ్యుల మద్దతుతో కూడిన జాబితాను ఆమెకు అందజేయనున్నారు. కాగా, ఈనెల 9న మోదీ ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి. 542 సభ్యులుగల లోక్‌సభలో మెజారిటీ మార్క్ 272 కాగా, ఎన్‌డిఎకు 293 ఎంపిలు మద్దతు ఉంది. కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ సహా బిజెపి సీనియర్ నేతలు నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి పార్టీలో చర్చలు జరపనున్నారు. అయితే కూటమి ప్రభుత్వ ఏర్పాట్లను చేసేందుకు బుధవారం మోదీ నేతృత్వంలో అధికార కూటమి సమావేశమైన విషయం తెలిసిందే. మిత్రపక్షమైన జెడియు కీలక శాఖలను కోరాలను చూస్తోంది. 16 మంది ఎంపిలతో టిడిపి అతిపెద్ద మిత్రపక్ష పార్టీగా అవతరించగా, 12 ఎంపిలతో జెడియు రెండవ మిత్రపక్ష పార్టీగా ఉంది. కొత్తగా ఏర్పడే బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం బతికిబట్టకట్టాలంటే ఈ రెండు పార్టీలపై ఆధారపడాల్సిందే. మరోవైపు బిజెపి నేతలంతా మంత్రి పదవులు పొందేందుకు కూటమి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# స్టాక్‌మార్కెట్ స్కాంలో మోదీ, షా

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోయారని తెలిపారు. ఇది అత్యంత పెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణమని రాహుల్ గాంధీ విమర్శించారు. మొదటిసారిగా ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు స్టాక్ మార్కెట్ గురించి మాట్లాడారని అన్నారు. ''ఐదు కోట్ల కుటుంబాలను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రధాని, కేంద్ర హోం మంత్రి ఎందుకు ప్రత్యేకంగా సలహా ఇచ్చారు? పెట్టుబడుల సలహా ఇవ్వడం వాళ్ల పనా? స్టాక్‌లలో అవకతవకలకు పాల్పడడంపై సెబీ దర్యాప్తును ఎదుర్కొంటున్న వ్యాపార సంస్థకు చెందిన మీడియా సంస్థకే ప్రధాని, హోం మంత్రి ఇంటర్వ్యూలు ఎందుకు ఇచ్చారు?'' అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బిజెపికి, తప్పుడు ఎగ్జిట్ పోల్స్ సంస్థలకు, ఎగ్జిట్ పోల్స్ ప్రకటనకు ఒక రోజు ముందే పెట్టుబడులు పెట్టి, ఐదు కోట్ల వేతనజీవులను పణంగా పెట్టి లాభాలు ఆర్జించిన అనుమానస్పద విదేశీ సంస్థలకు మధ్య సంబంధాలు ఏమిటి? అని నిలదీశారు. ఈ అంశంపై జెపిసి వేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని, ఇదొక పెద్ద కుంభకోణమని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. భారతీయ సాధారణ పెట్టుబడిదారులను పణంగా పెట్టి ఎవరో వేల కోట్లు సొమ్ము చేసుకున్నారని అన్నారు. స్వయంగా ప్రధాని, హోం మంత్రే పెట్టుబడులు పెట్టాలని సూచించారని, అందుకే జెపిసి విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాగానే స్టాక్ మార్కెట్ నూతన శిఖరాలను తాకుతుందని స్వయంగా ప్రధాని మోదీ మే 23న అన్నారని, జూన్ 4న రికార్డు స్థాయిలో స్థానాలను బిజెపి గెలుచుకోగానే ఇది జరుగుతుందని విశ్వాసంతో చెబుతున్నానని ఆయన చెప్పారని రాహుల్ తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం మే 13న లోక్‌సభ ఎన్నికలకు స్టాక్ మార్కెట్‌కు నేరుగా ముడిపెట్టారని తెలిపారు. 'గతంలో అనేక మార్లు స్టాక్ మార్కెట్ కిందికి పడిపోయాయి. కాబట్టి దానిని నేరుగా ఎన్నికలతో ముడిపెట్టొద్దు. పడిపోవడానికి కొన్ని పుకార్లు కారణం కావొచ్చు. నా అభిప్రాయం ప్రకారం జూన్ 4 లోపు షేర్లు కొనుగోలు చేయడం. మార్కెట్ పైకి ఎగబాకుతుంద'ని అమిత్‌షా ఒక ఛానల్‌తో మాట్లాడుతున్నారని అన్నారు. ఎన్నికల ఫలితాలకు సంబంధించి ప్రధాని, అమిత్ షా వద్ద వాస్తవ సమాచారం ఉన్నందునే సాధారణ మదుపుదారులను స్టాక్ కొనమని సలహా ఇచ్చారని చెప్పారు. ఇది అదానీ కంటే కేసు కంటే విస్తృతమైనదని, ఇది అదానీ అంశంతో సంబంధం ఉందని, కాని మరింత విస్తృతమైనదన్నారు. ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఐబి నుండి రహస్య సమాచారం అందుబాటులో ఉన్నందునే సాధారణ మదుపరులను స్టాక్స్ కొనమని ప్రధానమంత్రి, హోం మంత్రి ని, ప్రధాన మంత్రి, కేంద్ర హోం మంత్రి సలహా ఇచ్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని, ఏ ప్రధాని కూడా స్టాక్ మార్కెట్ గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని, స్టాక్ మార్కెట్ భారీగా పెరగనుందని ప్రధాని అనేక మార్లు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి అని చెప్పారు. అదే సమయంలో ఎగ్జిట్ పోల్స్ అని తప్పు అనే సమాచారం ప్రధాని వద్ద ఉన్నదని, ఐబి సమాచారం ఉన్నందున ఏమి జరగబోతుందో ఆయనకు తెలుసునని, ఆయన స్వంత పార్టీ సమాచారం కూడా ఆయన వద్ద ఉన్నదని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## దారుణ హత్య (మొదటి పేజీ తరువాయి)

కేంద్రానికి సమీపంలోని బటర్ ఫ్లయ్ సిటీ వెంచర్ విల్లాలో ఇద్దరు యువకులు హత్యకు గురైనట్లుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో మృతుల కుటుంబ సభ్యులు సమాచారం అందించారు.విషయం తెలిసిన వెంటనే ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఈ మేరకు తాళం వేసి ఉన్న విల్లాను తెరిచి చూడగా రెండు గదుల్లో రక్తపు మడుగులో పడి ఉన్న ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.మృతుల గురించి ఆరాతీయగా కడ్తాల్ మండలంలోని గోవిందాయపల్లి గ్రామానికి చెందిన కారు డ్రైవర్ గా పని చేసే శేషిగారి శి(27),చికెన్ షాప్ లో పనిచేసే గుండెమోని శి(25)లు గా గుర్తించారు. మృతదేహాలు పడి ఉన్న బటర్ ఫ్లయ్ సిటీ వెంచర్ విల్లా నెంబర్ 3/4 అండ్ 5 లను అదే గ్రామానికి చెందిన జలకం రవి, జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పల్లె రాజు గౌడ్ మరికొంతమంది కలిసి జలకం రవి అద్దెకు తీసుకున్న విల్లాలో చప్పి వేసి వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ హత్యలు బుధవారం రాత్రి జరిగినట్లుగా సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కర్తాల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇరువురు యువకుల హత్యలకు సంబంధించి రాజకీయ,భూతగాదల, మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నా నేపథ్యంలో పోలీసులు ఉన్నతాధికారుల సహకారంతో స్థానిక పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీస్ స్టేషన్ ముందు బైటాయించిన ఇద్దరు యువకులు హత్య విషయం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు పెద్ద మొత్తంలో పోలీస్ స్టేషన్ కు తరలివచ్చి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం బైటాయించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న హత్య యువకుల కుటుంబ సభ్యులను, బంధువులను ఓదార్చారు, హత్యకు బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేసి, శిక్షపడేలా అండగా ఉంటానని,అంతే కాకుండా ప్రభుత్వపరంగా తుల కుటుంబాలకు న్యాయం జరిగేలా అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## చంద్రబాబుకు సిఎం అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపై మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎంపి బలరాంనాయక్ తదితరులతో కలిసి సమీక్ష జరుగుతుండగా ఎపిలో టిడిపి విజయం ప్రస్తావన రాగానే చంద్రబాబు నాయుడుకు రేవంత్‌రెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని చంద్రబాబునాయుడతో రేవంత్‌రెడ్డి ఆకాంక్షను వ్యక్తం చేశారు. విభజన చట్టానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని చంద్రబాబు నాయుడును సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## సిడబ్ల్యుసి సమావేశం (మొదటి పేజీ తరువాయి)

విషయం విదితమే. లోక్‌సభలో కాంగ్రెస్ గత పదేళ్ల నుంచి ప్రతిపక్ష హోదాకు దూరమైంది. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో పది శాతం కంటే తక్కువ ఓట్లు రావడంతో ప్రతిపక్షహోదాను కోల్పోయింది. శనివారం నాటి భేటీలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీతో ఇతర పార్టీ సీనియర్ నేతలు పాల్గొనున్నారు.

## ఎలా ఓడిపోయాం? (మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఎక్కువ ఓట్లు రావడంతో ఆ పార్టీ అభ్యర్థి డి.కె.అరుణ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిపై బిజెపి అభ్యర్థి డి.కె.అరుణ 4 వేల 500 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నియోజకవర్గాల వారీగా, బూత్‌ల వారీగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లకు వచ్చిన ఓట్ల సంఖ్యను పరిశీలించినట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్‌కు ఓట్లు తగ్గడం, బిజెపికి అధికంగా రావడం ఎలా సాధ్యమైందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశాలపై త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి ఆ నియోజకవర్గ నాయకులతో సమీక్ష నిర్వహించి ఎక్కడ తప్పిదం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రె స్ అభ్యర్థి బలరామ్ నాయక్ 3.24 లక్షల మెజారిటీతో గెలవడం పట్ల సిఎం అభినందనలు తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గ ఫలితాలపై సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క), ఎంపి బలరాం నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాం చంద్ర నాయక్, నియోజకవర్గంలోని ఎంఎల్‌ఎలతో సమీక్ష జరిపారు. నియో జకవర్గం ఫలితాలు, కాంగ్రెస్‌కి మెరుగైన పరిస్థితి, భవిష్యత్‌లో చేపట్టదలిచిన కార్యక్రమాల గురించి మంత్రి సీతక్క సిఎంకి వివరించారు.

## పతనం అంచున ప్రభుత్వ విద్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు వెలవెలపోతున్నాయి. ప్రభుత్వం కులాల పరంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది. గత పదేళ్లలో ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్ లేకపోవడం ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించలేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తం గా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉన్న విద్యార్థుల సం ఖ్యలో పోల్చినప్పుడు సగం కూడా లేని దుస్థితి.

### మౌలిక వసతులు కరువు :

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువవుతున్నాయి. తరగతి గదులు, ఇతర వసతుల కల్పన లేకపోవడం విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థులు లేకపోవడం, విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులు లేకపోవడం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉంటే కూర్చునేందుకు గదులు లేకపోవడం విద్యార్థుల సంఖ్య తగ్గేందుకు కారణమవుతుంది. ఇదే సమయంలో గత ప్రభుత్వం విద్యపై పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. మండల విద్యాశాఖాధికారుల నియమాకాలు లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. తల్లిదండ్రుల్లో తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళితే చదువు రాదన్న భావన బలపడింది. పట్టణాలలోనే కాదు పల్లెల్లో సైతం ప్రభుత్వ బడుల్లో చేరడం లేదు. పక్కనే బడి ఉన్న దానిని పట్టించుకోకుండా కిలో మీటర్ల దూరం బస్సులు, సైకిళ్ల పై వెళ్లి ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు.

## లెక్కింపులో ఉత్కంఠత (మొదటి పేజీ తరువాయి)

వరకు ప్రతి రౌండ్‌లోను ప్రత్యర్థి అభ్యర్థులకంటే ఎక్కువ మెజార్టీతోనే మల్లన్న దూసుకెళ్లారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి నల్లగొండ పట్టణంలోని అనిశెట్టి దుప్పలపల్లి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములో మొదలైన ఓట్ల లెక్కింపు ఉత్కంఠబరితంగా కొనసాగింది. రెండు రోజులుగా ఓట్ల లెక్కింపు కొనసాగినా మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజేతగా ఎవరు నిలువలేకపోయారు. రెండు రోజులుగా మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియనే కొనసాగినప్పటికీ నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రులు ఉపయోగించుకున్న ఓట్లలో చెల్లుబాటైన ఓట్లలో సగభాగంకు పైగా ఓట్ల మెజార్టీ సాధించిన అభ్యర్థులే విజేతగా ప్రకటించే అవకాశముంది. అయితే ఆ మెజార్టీ ఓట్లను ఏ అభ్యర్థి కూడా సాధించలేకపోయారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లను గురువారం రాత్రి నుంచి ప్రారంభించారు.రెండవ ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించే అవకాశం కనిపిస్తుంది. అయితే నాలుగో రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తయేసరికి పోలైన 3,36,013 ఓట్లలో 2,88,000 ఓట్లను లెక్కించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 1,04,248,బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి 43,313 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు 29,697 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 18,876 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మొదటి రోజు నుంచి ప్రారంభమైన మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో 99,097 ఓట్లను లెక్కించగా 88,369 ఓటు చెల్లుబాటు కాగా 7,728 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అందులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 36,210 , బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 28,540, బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి 11,395, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 9,109 ఓట్లు రాగా రెండవ రౌండ్‌లోనూ 96,168 ఓట్లకు గాను 88,770 ఓట్లు చెల్లుబాటు కాగా మరో 7,398 ఓట్లు చెల్లుబాటు కాలేదు. చెల్లుబాటు అయిన ఓట్లలో తీన్మార్ మల్లన్నకు 34,574, రాకేష్ రెడ్డికి 27,574, ప్రేమేందర్‌రెడ్డికి 12,843, అశోక్‌కు 11,214 ఓట్లు రావడం జరిగింది. మూడవ రౌండ్‌లో 87,077 చెల్లుబాటైన ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థికి 35,450, బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి 31,242, బిజెపి అభ్యర్థికి 10,278, అశోక్‌కు 7,115 రావడం జరిగింది.

**కౌంటింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్**

నల్లగొండలో జరుగుతున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ వికాస్ రాజ్ పరిశీలించారు. నల్లగొండ పట్టణ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం వద్ద గత రెండు రోజులుగా సాగుతున్న కౌంటింగ్‌ను ఆయన పరిశీలించారు. కౌంటింగ్‌లో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## నేటి నుంచి మళ్లీ 'ప్రజావాణి'

- ప్రజలు సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ జి.చిన్నారెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ''ప్రజావాణి'' అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునఃప్రారంభం కానుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 'ప్రజావాణి' కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. గత ఏడాది డిసెంబర్ 8న హైదరాబాద్‌లోని ''మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆతర్వాత ప్రతి మంగళ, శుక్రవారం రెండు రోజుల పాటు ప్రజావాణి కార్యక్రాన్ని నిర్వహిస్తున్నారు .లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో శుక్రవారం ప్రజావాణిన్ని పునః ప్రారంభించనున్నట్టు ప్రజావాణి కార్యక్రమ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఇక నుంచి ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. కాగా 'ప్రజావాణి స్టేట్ నోడల్' అధికారిగా మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

## బిజెపి వద్ద కెసిఆర్ సుపారి తీసుకున్నారు

- అందుకే మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఓటమి
- కాంగ్రెస్ ఎంఎల్‌ఎ యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపిని గెలిపించేందుకు ఆ పార్టీ నేతల వద్ద మాజీ సిఎం కెసిఆర్ సుపారి తీసుకున్నారని, ఆయన కుటుంబం కోసం లక్షల మంది బిఆర్‌ఎస్ కార్యకర్తలను మోసం చేశారని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. అందుకే మహబూబ్ నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. సిఎంకు సొంత జిల్లా అంటూ ఉండదని, రాష్ట్రం అంత సిఎందేనని ఆయన పేర్కొన్నారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా అసెంబ్లీ ఎన్నికల్లో 65 స్థానాల్లో కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారని ఆయన అన్నారు. బిజెపి రాములవారి పేరు మీద ఓట్లు అడిగినా కాంగ్రెస్ పార్టీని 8 పార్లమెంట్ సీట్లలో ప్రజలు గెలిపించారన్నారు. ఎన్నికల్లో బిజెపి గెలుపు బలుపు కాదని, అది వాపు అని గుర్తు పెట్టుకోవాలని, కెసిఆర్ మద్ద తుతో బిజెపికి ఓటింగ్ పెరిగిందన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు సామాజిక న్యాయం చేయలేదని, బిఆర్‌ఎస్ నాయకులు ఇప్పటికైనా బిఆర్‌ఎస్ అధ్యక్షుడిని మార్చి దళితుడికి పార్టీ పగ్గాలు అప్పజెప్పి సామాజిక న్యాయం చేయాలని సూచించారు. అహంకారంతో విర్రవీగిన కెసిఆర్‌కు కర్రు కాల్చి వాత పెట్టారని, ఎపిలో వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వా మ్యాన్ని నిర్వీర్యం చేసిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 70 శాతం ఓట్లు వస్తాయని ఆయన చెప్పారు.

## ఎన్నికలు ముగిశాయి.. పాత జిల్లాలకు పంపించండి

సిసిఎల్‌ఎకు తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ వినతి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఆదేశాలతో బదిలీ అయిన తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు పంపించాలని సిసిఎల్‌ఎ నవీన్ మిట్టల్‌ను తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ) కోరింది. ఈ మేరకు టిజిటిఎ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని సిసిఎల్‌ఎ కార్యాలయంలో నవీన్‌మిట్టల్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఒకే జిల్లాలో మూడేళ్ల కంటే ఎక్కువ కాలంగా పని చేస్తున్న, సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్లను బదిలీ చేయాలని శాసనసభ ఎన్నికలకు ముందు ఈసి ఆదేశించిందని ప్రతినిధి బృందం గుర్తు చేసింది. అనేక మంది తహశీల్దార్లు వారు పని చేస్తున్న జిల్లాల నుంచి చాలా దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారని,దీంతో వారు తమ పిల్లల చదువులు, తల్లిదండ్రుల వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా కుటుంబాలను తాము పని చేస్తున్న దూర ప్రాంతాలకు తీసుకెళ్లలేకపోతున్నారని టిజిటిఎ ప్రతినిధి బృందం నవీన్ మిట్టల్ దృష్టికి తీసుకెళ్లింది. ప్రస్తుతంశాసనసభతో పాటు తాజాగా లోక్‌సభ ఎన్నికలు కూడా ముగిసినందున తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేసింది. 2009 ఎన్నికల నుంచి ఇలా ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీ అయిన తహశీల్దార్లను, ఎన్నికలు పూర్తి కాగానే తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేసిన విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా అదే విధానంతో తహశీల్దార్లను తిరిగి పాత జిల్లాలకు బదిలీ చేయాలని, అలాగే పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. నవీన్‌మిట్టల్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి పాక రమేష్, సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధా, కోశాధికారి శ్రీనివాస్ శంకర్, తహసీల్దార్లు ఇలియాస్ అహ్మద్, పుష్యమి, లావణ్య, శంకర్, శ్రీదేవి, సరిత, విశ్వనాద్, టి. భీమయ్య, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశాం : మంత్రి పొన్నం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చేప ప్రసాదం పంపిణిపై సచివాలయంలో హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపణి కార్యక్రమం ఉన్నందున బత్తిని సోదరులు మంత్రిని ఆహ్వానించారు. చేప ప్రసాదం పంపిణికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి తెలిపారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలిస్తానని మంత్రి అన్నారు.

## చేపప్రసాదం పంపిణికి ఏర్పాటు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఈనెల 8వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే చేప ప్రసాదం పంపిణి కార్యక్రమం నిర్వహణ కోసం ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, అబిడ్స్ పోలీస్ ఎసిపి చంద్రశేఖర్, ఫిషరీస్ జాయింట్ కమిషనర్ శంకర్ రాథోడ్‌లు పనులను పర్యవేక్షించారు.

# మహాత్మాగాంధీ, అంబేద్కర్‌లను అగౌరవించిన ఫలితమే ఓటమి

- తక్షణం వారి విగ్రహాలను పునఃప్రతిష్టింపజేయండి
- మోడీకి లేఖలో సిపిఐ నాయకుడు బినోయ్ విశ్వం డిమాండ్



**న్యూఢిల్లీ :** పార్లమెంటు పాత భవన ప్రాంగణం నుండి తొలగించిన దేశ ప్రముఖుల విగ్రహాలను పునఃప్రతిష్టించే విషయంపై ఇప్పటివరకూ ఎన్‌డిఎ ప్రభుత్వం ఎందుకు ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని సిపిఐ జాతీయ సమితి కార్యదర్శి, పార్లమెంటులో సిపిఐ గ్రూపు విశ్రాంత నాయకుడు బినోయ్ విశ్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని నిలదీశారు. దేశానికి ఖ్యా తి తెచ్చిన జాతి నిర్మాతలు మహాత్మా గాంధీ, డా.అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలను తొలగించిన తర్వాత పునఃప్రతిష్ట చేసేవిషయంపై ఇప్పటివరకూ ఎందుకు పెదవి విప్పలేదని ప్రధానమంత్రిని ప్రశ్నించారు. ఈ నాయకులను అగౌరవపరచినందువల్లనే దేశ ప్రజలు మీ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన విమర్శించారు. ఈ మేరకు ప్రధానమంత్రికి రాసినలేఖను గురువారంనాడు బినోయ్ విశ్వం పత్రికలకు విడుదల చేశారు. ''మన దేశ సమ్మిళిత చరిత్ర పైన ఇకమీదట మీ వ్యక్తిగత గుణాలను, స్వభావాలను ప్రదర్శించకుండా ఈ జాతి నాయకుల విగ్రహాలను పునఃప్రతిష్టింపజేసేందుకు ప్రముఖ స్థలాలను రిజర్వు చేయాలని ఆ లేఖలో బినోయ్ విశ్వంకోరారు.''మహాత్మా గాంధీ, .అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలు కేవ లం లోహ విగ్రహాలో, రాతి దిమ్మలో కాదు, వలస పాలకుల సంకెళ్ళను తెంచుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి దేశ తలరాతను తిరగరాసిన ఆ ప్రముఖులు మన ప్రజలకు అనితరసాధ్యమైన స్ఫూర్తిని నింపినవారు. పురాతన పార్లమెంటు భవంతిని ఇప్పుడు సంవిధాన్ సదన్‌గా పిలుస్తున్నారు, స్వాతం త్ర్య సాధన, రాజ్యాంగం అమలు, రిజర్వేషన్ల అమలు, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు వంటి తదితర జాతికి పునాదులవంటి చారిత్రక ఘట్టాలకు పురాతన పార్లమెంటు భవంతి ఒక సజీవసాక్ష్యంగా నిలిచి ఉంది. పార్లమెంటును, చట్టసభలను కొత్త ప్రాంగణంలోకి తరలించడం ద్వారా మీ ప్రభుత్వం ఈ పురాతన భవంతిని ఒక పురావస్తు ప్రదర్శన కేంద్రంగా మార్చివేశారు. పార్లమెంటు భవంగి ప్రాంగణంలో ఉన్న జాతీయ నాయకుల విగ్రహాల స్థాయిని తగ్గించే పద్ధతుల్లో ఇప్పుడు మీరు మన సమష్టి వారసత్వం పైన దాడి చేస్తున్నారు. పార్లమెంటు భవంతిలో ఉన్న 50 దేశ ప్రముఖుల విగ్రహాలలో ప్రతి విగ్రహానికి ఒక చరిత్ర, వాటిని అక్కడ ప్రతిష్టించడానికి ఒక కారణం ఉంది. మన జాతి జీవనాన్ని తీర్చిదిద్దిన వ్యక్తులకు గుర్తింపుగా పార్లమెంటు భవంతిలో వారి విగ్రహాలను మనం ప్రతిష్టింపజేసుకున్నాం, కమ్యూనిస్టు నాయకులు ఎస్.ఎ. డాంగే, భూపేష్ గుప్తా, ఎ.కె.గోపాలన్, ఇంద్రజిత్‌గుప్తా వంటి చాలామంది వ్యక్తులు చేసిన సేవలకు గుర్తుగా వారిని ఈ విధంగానే మనం గౌరవించుకున్నాం. ఈ నాయకులందరూ ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంతాన్ని వ్యతిరేకించినవారే, ఆర్‌ఎస్ఎస్ సిద్ధాంత నియంత్రణలో ఉన్న ఒక ప్రభుత్వానికి ఆ విధమైన వ్యక్తుల వారసత్వాన్ని లేకుండా చేయాలనే ప్రయత్నం సహజంగానే ఉంటుంది. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని తప్పనిసరిగా ప్రత్యేకంగా వేలెత్తి చూపిస్తున్నాను, మహాత్మాగాంధీని, డా.అంబేద్కర్‌ల జీవితాలను, వారు చేసిన సేవలను, రచనలను గడచిన పది సంవత్సరాలుగా మీ ప్రభుత్వం అగౌరవపరుస్తున్నది. అందుకే దేశ ప్రజలు ఈ ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని తిరస్కరించారు. గాంధీ, అంబేద్కర్, శివాజీ తదితరుల విగ్రహాలను పునః ప్రతిష్టింపజేసేందుకు ప్రముఖ ప్రదేశాలను రిజర్వు చేయాలని కోరుతున్నాను'' అని బినోయ్ విశ్వం తన లేఖలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంట్‌లోని గాంధీ, అంబేద్కర్, శివాజీ విగ్రహాల స్థానాల మార్పు..

కాంగ్రెస్ ఆగ్రహం



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ వంటి విగ్రహాల స్థానాలను మార్చారు. పార్లమెంట్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ల్యాండ్‌స్కేపింగ్ ఆధునీకరణ కోసం అన్ని విగ్రహాలను ప్రాంగణంలో ఒకే చోట ఉంచుతున్నారు. ఇందులో భాగంగా గిరిజన నాయకుడు బిర్సా ముండా, మహారాణా ప్రతాప్ విగ్రహాలను కూడా పాత పార్లమెంట్ భవనం, పార్లమెంట్ లైబ్రరీ మధ్య ఉన్న గార్డెన్‌లోని మార్చారు. దీంతో పార్లమెంటు ఆవరణలోని ప్రముఖుల విగ్రహాలన్నీ ఇప్పుడు ఒకే చోట ఉన్నాయి. కాగా, పార్లమెంట్ ఆవరణలోని ప్రముఖుల విగ్రహాల స్థానాలను మార్చడంపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దౌర్జన్యపు చర్య అని ఆరోపించింది. పార్లమెంట్ భవనం ముందు ఉన్న గాంధీ, అంబేద్కర్, శివాజీ విగ్రహాలను వాటి స్థలాల నుంచి మార్చడం దారుణమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో విమర్శించారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బిజెపి పరాజయంతో పార్లమెంట్ ప్రాంగణంలోని శివాజీ, అంబేద్కర్ విగ్రహాలను కేంద్ర ప్రభుత్వం మార్చిందని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధినేత పవన్ ఖేరా విమర్శించారు. అలాగే గుజరాత్‌లో క్లీన్ స్వీప్ రాకపోవడంతో గాంధీ విగ్రహాన్ని కూడా మరోచోటకు తరలించారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒకవేళ బిజెపికి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చకుండా ఉంటారా? అని ఎక్స్ పోస్ట్‌లో ప్రశ్నించారు.

## ఇంటర్‌బోర్డ్‌ను ప్రక్షాళన చేయాలి : ఎఐవైఎఫ్ డిమాండ్

- అధికారులపై చర్యలు తీసుకుంటాం ఇంటర్ బోర్డు కార్యదర్శి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అనధికార కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవ డంలో పూర్తి విఫలమైన ఇంటర్‌బోర్డ్‌ను ప్రక్షాళన చేయాలని అఖిల భారత యుజవన సమాఖ్య (ఎఐవైఎఫ్) నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో ఇంటర్ బోర్డ్ నుంచి ఏలాంటి గుర్తింపు పొందకుండా వందలాది ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిర్వ హిస్తున్నా చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహించిన అధికారులను వెంటనే తొలగించి ఇంటర్‌బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నాంపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు ఈ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల 202425 విద్య సంవత్సరం అఫి లియేషన్ పూర్తి చేయకుండానే అడ్మిషన్ ఒక చోట, తరగతులు మరోచోట నిర్వహిస్తూ తమ మాయాజాలంతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మో సం చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేని కళా శాలల్లో అడ్మిషన్లు పొందితే విద్యార్థులు తమ విద్యా భవిష్యత్‌ను నష్ట పోయే ప్రమాదమున్నదని తెలిసినా బోర్డ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రధానంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 200లకు పైగా జూనియర్ కళాశాలలు ఇంటర్ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి రక్షణ చర్యలు లేని మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో అనధికారికంగా నడుస్తున్నాయని ఆరోపించారు. అక్ర మ అడ్మిషన్లతో పాటు ఇంటర్ బోర్డ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలలపై శ్రీచైతన్య, నారాయణ, రిసోనెన్స్, విజ్ఞాన్ వేదాంత్, ఎస్‌ఆర్ గాయత్రి, చైతన్య హబ్, ఇంపల్స్ తదితర వాటిపై చర్యలు తీసుకోవాలని ఎఐవైఎఫ్ ఇప్పటికే పలు మార్లు ఫిర్యాదు చేస్తే అధికారులు మాత్రంకేవలం నోటీసులతో సరిపెడుతూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ధర్నా అనంతరంఎఐవైఎఫ్ ప్రతినిధుల బృందం ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ ఎఐవైఎఫ్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం కనబర్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, మాజీద్, శేఖర్, కళ్యాణ్, విజయ్, బాలు, మహేష్, శ్రీకాంత్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సిఆర్ సేవలు మరువలేనివి




- సురవరం సుధాకర్‌రెడ్డి
- ఘనంగా చంద్ర రాజేశ్వర్‌రావు జయంతి

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్‌రావు సిపిఐ పార్టీకి , బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు ఫౌండేషన్‌లో నిర్వహించిన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ, సిఆర్ పౌండేషన్ ప్రధానకార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, చాడవెంకట్‌రెడ్డి, కార్యదర్శిలు చెన్నమనేని వుంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి చంద్రశేఖర్ రావులు హాజరయ్యారు. అనంతరం చంద్రరాజేశ్వర్‌రావు విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రరాజేశ్వర్‌రావు అడుగు, జాడలలో ప్రతి ఒక్కరూ నడుస్తూ బడుగు, బలహీన వర్గాల ఆభివృద్ధికి తోడ్పాలన్నారు. అదే విధంగా సిపిఐ పార్టీ బలోపేతానికి ఆయన ఏనలేని కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను తమ వద్దే ఉంచుకొని వారికి సేవలు చేయాలని తెలిపారు. అదే విధంగా పర్యావరణాన్ని కాపాడుతూ పెరుగుతన్న కాలుష్యాన్ని అరికట్టే విధంగా తప్పకుండా చెట్లను నాటి వాటిని రక్షి ంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రావు, చన్నపనేని వెంకటేశ్వర్‌రావు, సిఆర్ పౌండేషన్ కోశాధికారి చెన్నకేశవ రావు, ఆరోగ్యశ్రీ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి రజనీ, ఆరోగ్యశ్రీ సిఓ యూసి మాజీ కార్యదర్శి విజయలక్ష్మి, డాక్టర్ సరస్వతి, నాజేంద్రరావు, వెంకటేశ్వర్ రావు, హోమ్ మేనేజర్ శ్రీనివాస్, వృద్ధాశ్రమ వాసులు, మహిళ సంక్షేమ కేంద్రం విద్యార్థినులు, సిపిఐ నాయకులు విచ్చేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అభ్యుదయ రచయిత చంద్ర మోహన్ గౌడ్ చంద్ర రాజేశ్వర్‌రావుపై రచించిన గేయాన్ని ఆలపించి విడుదల చేశారు.

## ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయం అంగన్‌వాడీల ముట్టడి




రిటైర్మెంట్ బెనిఫిట్ జి.ఓను సవరించాలని ఎఐటియుసి డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత ప్రభుత్వం సమ్మె కాలం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ విరమణ సమయంలో టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు హామీని నిలబెట్టుకోవాలని ఎఐటియుసి అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్ జిఒను సవరించాలని డిమాండ్ చేస్తూఅంగన్‌వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో గురువారం ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ స్పందిస్తూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లుతామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అంగన్ వాగీ టీచర్లుకు గత ప్రభుత్వం కాలంలో సమ్మె కాలం వేతనం ఇవ్వడంతో పాటు వేతనం నెలకు రూ.26000 పెంచాలని, ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు..అంగన్వాడీల ధర్నానుద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ కుమారి మాట్లాడుతూ 1975 సంవత్సరం నుంచి ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ఉద్యోగ విరమణ తర్వాత వారికి ఏలాంటి బెనిఫిట్ ఇవ్వకుండనే ఇంటికి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పేరుతో గత 40ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్న అంగన్‌వాడి టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి పెన్షన్ రూ. 10వేలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ధర్నా అనంతరం అంగన్‌వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం ఐసిడిఎస్ డైరెక్టర్ క్రాంతి వెస్లీకి సంఘం వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేంపావని, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విలాస్, నరాటి ప్రసాద్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు యం.సాయీశ్వరీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సీతామహాలక్ష్మి, నాయకులు ప్యారీజాన్, సుమతి, చంద్రకళ, శోభ, కుమారి, మీనా, భాగ్యలక్ష్మి , ఎఐటియుసి హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, చెట్టుకిందిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌కు సిపిఐ నేతలు ఘన నివాళి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రముఖ కమ్యూనిస్టు యోధులు చంద్ర రాజేశ్వరరావుకు సిపిఐ నేతలు ఘనంగా నివాళ్లు అర్పించారు. చంద్ర రాజేశ్వరరావు 110 జయంతి వేడుకలను సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ సీనియర్ నాయకులు ప్రేమ్ పావని, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డిలు చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మి నారాయణ రాజేశ్వరరావును కీర్తిస్తూ గీతాన్ని ఆలపించారు.

## నేటి నుంచి రెండురోజుల ప్రపంచ వరి శిఖరాగ్రసదస్సు

సదస్సును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు హైదరాబాద్ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం, అమెరికాకు చెందిన అంతర్జాతీయ కమాడిటీస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సులో వరి సాగులో అధిక దిగుబడులే లక్ష్యంగా హైబ్రిడ్ వరి విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, బియ్యం అంతర్జాతీయంగా ఎగుమతులు,దిగుమతులు అంశాలపై శాస్త్రీయంగా చర్చించనున్నారు. అంతర్జాతీయ కమాడిటీస్ సంస్థ అధ్యక్షులు జెరెమీ జ్వింగర్ అధ్యక్షత వహించనున్న ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారు.ఈసదస్సులో వివిధ దేశాల నుంచి 150 మంది వ్యవసాయ పరిశోధన సంస్థల కన్సార్టియం శాస్త్రవేత్తలతో పాటు తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి మరో 150మంది శాస్త్రవేత్తలు, రాష్ట్రానికి చెం దిన 30 మంది అదర్శరైతులు, 30మంది రైస్ మిల్లర్లు పాల్గొననున్నారు. ఐసిఐ సలహాదారు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, వ్యవసాయశాఖ కార్యదర్శి ఎం. రఘునందన్‌రావు,పౌరసరఫరాలశాఖప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ తోపాలు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొనున్నారు. ప్రారంభోత్సవ సదస్సు అనంతరం అంతర్జాతీయంగా బియ్యం ఎగుమతులు, దిగుమతులు, హైబ్రిడ్ వరివంగడాలు, అంతర్జాతీయ ఆహార భద్రతకు సంబంధించిన విధివిధానాలపై గోష్టులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి.. జన్మదినోత్సవాన్ని జరిపితే తప్పేమిటి

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు జి.నిరంజన్**

ప్రజాపక్షం/హైదరాబాద్ : డిసెంబర్ 9న తెలంగాణ తల్లి జన్మదినంగా జరిపితే తప్పేమిటీ అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు జి.నిరంజన్ అన్నారు. బిజెపికి ఉలుకేందుకని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో గురువారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం 60 సంవత్సరాల పోరాటం తరువాత, నాటి కేంద్ర హోంమంత్రి చిందబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రకటించి, సోనియా గాంధీ జన్మదినోత్సవమైన డిసెంబర్ 9ననే కదా అని అన్నారు. యుపిఏ ఛైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం, పట్టుదల ఈ నిర్ణయం తీసుకోవాల్సి ఉండే, కానీ అప్పటి సిఎం కెసిఆర్, తన పేరు ఎక్క డ మరుగున పడుతుందోనని సంకు చిత బుద్ధితో వ్యహరిం చారని అన్నారు. రాష్ట్రంలో తమకు సీట్లు పెరిగాయని చంకలు కొ ట్టుకోవడం మాని, దేశం లోని ప్రజలు బిజె పికి ఎందుకు చెక్ పెట్టా రో ఆత్మవిమర్శ చేసు కొని, వ్యవహా రశైలి, భాష తీరు మార్చు కోకుంటే వారికి భవిష్యత్ ఉండదని హెచ్చరించారు.

## సిఎంని కలిసిన డా॥జి.రామేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలోని సెంటినరీ కన్వెన్షన్ సెంటర్ ప్రారం భోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు ఆహ్వానించారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ఆహ్వానాన్ని మన్నించి, హాజరవుతానని హామీనిచ్చారని రామేశ్వర్ రావు తెలిపారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌ఆఫ్ ఇండి యా కార్యాకలాపాలకు సంబంధించిన సంక్షిప్తసమాచారం తోకూడిన పుస్తకాన్ని బహుకరించామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.**
NIT. No. 01/EE(R&B)/CBD/DB/HD/e-proc./24-25/153, ఇ-ప్రొక్యూర్‌మెంట్ తేది: 6/06/2024
హైదరాబాద్‌లో భవన నిర్వహణ పనులు(3) నెం.లకు (మొత్తం ఇసివి: రూ.7,60,400), 1) R&B ఆఫీస్, ఎసి గార్డ్స్ : రూ.2,98,789, 2) QtrBH-6/4, బంజారాహిల్స్: రూ.82,599, 3) R&B ఆఫీస్, ఎసి గార్డ్స్ : రూ.3,79,012. బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 6.06.2024న మ.1.00గం.లకు, బిడ్ దాఖలుకు ముగింపు తేది: 10.06.2024న మ.1.00గం.లకు, మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.inను చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B),
DIPR R.O. No. : 3-DP/CL/ADVT/1/2024-25 Date: 06-06-2024 సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.

**DOCUMENT LOST**
I, **G.S.R.V. PRASAD, S/O. G.RAMAKRISHNA RAO,** R/o. Rajiv Swagruha Sahabhavana Township, Block No. B03, 1st Floor, Flat No.108, Anand Nagar, Bandlaguda, Nagole, Hyd. Have lost my Two Wheeler Original RC, with the Vehicle No. **AP12L0291.** while house shifting. If found Contact: **6303278105**

ప్రజాపక్షం
శుక్రవారం, జూన్ 07

## ఆంధ్రప్రదేశ్ ఫలితాలు–ఏమి చెబుతున్నాయి?

లోక్‌సభతోపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో విశేషంగా చెప్పకోవలసింది. టిడిపి – జనసేన–బిజెపి (ఎన్‌డిఎ) కూటమి ఘనవిజయంకాదు– వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని పాలక వైఎస్సార్‌సిపి ఘోరపరాజయం. ఐదేళ్ల క్రితం 175లో 151 సీట్లతో సాధించిన అపూర్వమైన విజయం ఇంతలోనే వేసవి ఎండ వేడిమి తగిలిన వెన్నలా కరిగిపోయి కనీసం ప్రతిపక్ష హోదా కూడా (18) దక్కకుండా 11 సీట్లుకు పరిమితం కావటం మిత్రులే కాదు ప్రత్యర్థులు సైతం ఊహించనిది. బస్తీమేసవాల్ అన్నట్లు నూటికి నూరు శాతం విజయాల ఆకాంక్షతో ''వైనాట్ 175'' అనే నినాదాన్ని ఊరూవాడా మోగించిన జగన్‌రెడ్డికి ఇంతటి పరాభవమా? రానున్న కురుక్షేత్ర (ఎన్నికలు) మహాసంగ్రామంలో ''నేను అభిమన్యుణ్ణికాదు–అర్జునుడిని'' అంటూ తొడగొట్టిన నేత అస్త్రశస్త్రాలేవీ అక్కరకురాక నిస్సహాయునిగ ఒరిగిన కర్ణుడివలె చావుదెబ్బ తినటానికి హేతువేమిటి? ఆయన ఢంకాబజాయించినట్లు జరిగింది పేదలకు ధనికులకు మధ్య యుద్ధమా? తండ్రి పాలనకాలంలో రూ. 40 వేలకోట్ల ప్రజాధనాన్ని వంచనతో దోచుకున్నట్లు సిబిఐ 11, ఇడి 9 కేసుల్లో ఛార్జిషీటు దాఖలు చేయగా 16 మాసాలు అండర్‌ట్రైలర్ ఖైదీగా జైల్లో, ఆపై బెయిలుపై ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి తాను పేదవాడినంటే జనాలు నమ్ముతారా? తన సొంత ఎన్నికల అఫిడవిట్‌ల ప్రకారమే దేశంలో ముఖ్యమంత్రులందరికన్నా సంపన్నుడాయన. దోపిడీ శక్తులను ఓడించటానికి నేను ''సిద్ధం'', మీరు సిద్ధమా అని సభకులను ప్రశ్నించి వందిమాగధులచేత ''సిద్ధం'' అనిబదులుపలికించుకున్నాడు. 4 సంవత్సరాల తొమ్మిది మాసాలకాలంలో 201 సార్లు బటన్‌నొక్కి రూ.2 లక్షల 46 వేల కోట్లు తన ''అవ్వాతాతల, అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముల'' బ్యాంకు ఖతాల్లోకి నేరుగా జమచేసిన తన ఉదారస్వభావమే తనకు తిరుగులేని ఓటుబ్యాంక్ అని నమ్మిన వ్యక్తి ఆయన. అయితే ఓటర్లు శ్రీకాకుళం నుండి అనంతపురం వరకూ ఎందుకని ఆ నమ్మకాన్ని వమ్ముచేశారు? తెలుగుదేశం పార్టీ తనపై అక్రమంగా అవినీతి కేసులు బనాయించిందని విశ్వసించిన జగన్‌మోహన్‌రెడ్డి, తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాలంలో తెచ్చుకున్న మంచిపేరును రాష్ట్రమంతా ప్రచారంచేసి, వందలాది విగ్రహాలు ప్రతిష్ఠించి ఆ సద్భావనను పెట్టుబడిగా ఉపయోగించుకుని, మరోవైపు సోనియాగాంధిని ఎదిరించిన ధీశాలిగా రాజకీయాల్లో ఎదిగారు. పేరులో ఉన్న కులంపేరు ''రెడ్డి'', ఆచరించే మతం ''క్రైస్తవం'', తల్లి –చెల్లి ఇతర కుటుంబ సభ్యుల అండ, సుదీర్ఘమైన పాదయాత్ర అతన్ని ప్రజలకు దగ్గరచేశాయి. 2019 ఎన్నికల్లో అపూర్వ విజయం అందించాయి.

అయితే ముఖ్యమంత్రి పదవి చేబట్టాక ఆతనిలోని మరో పార్శ్వం – కసి, ప్రతీకారం పురులు విప్పింది. 'ప్రజావేదిక' ధ్వంసంతో అది ఆరంభమైంది. 'నవరత్నాల' పేరుతో ఉచితంగా డబ్బు పంపిణీ చేసే సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను మభ్యపెడుతూ, రెండోవైపున ప్రతిపక్ష టిడిపిపైనే కాదు, ప్రభుత్వాల వ్యతిరేకంగా గళమెత్తిన వ్యక్తులు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు తదితర విభాగాలపై ఉక్కుపాదం మోపారు. ప్రతిపక్షనాయకునిగా రాష్ట్రరాజధానిగా అమరావతిని స్వాగతించి గట్టిగా సమర్ధించిన జగన్‌మోహన్‌రెడ్డి, మూడు రాజధానులంటూ మూడు ప్రాంతాల ప్రజలను ఒకరిపై మరొకరిని ఉసిగొల్పి రాజకీయంగా మూడు ప్రాంతాల్లో ఓట్లు సంపాదించవచ్చనే దుష్ట ఆలోచన అమలు చేశారు. ఇక ఆయన పాలన అవినీతికి నిలయంగా ఆరోపణలకు గురైంది. మద్యనిషేధం విధిస్తానన్న పాలనలో చౌకబారు బ్రాండ్ల లిక్కర్ ప్రవహించింది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మద్యంపై వచ్చే ఆదాయాన్ని అప్పచెల్లింపునకు మళ్లించే హామితో అప్పుచేసిన ఘనుడాయన. ఇసుక, మట్టి, గనులు భారీ దోపిడీకి గురైనాయి. వీటన్నిటికీతోడు అధికారం పూర్తిగా కేంద్రీకృతమైంది. కోటరీకి తప్ప ఎమ్మెల్యేలు, మంత్రులకు సైతం ముఖ్యమంత్రి దర్శనం లభించదు. కేంద్రీకృత అధికారం టిడిపి నేతలందరిపై అన్ని జిల్లాల్లో కేసులు బనాయించి వేధించింది. చివరకు చంద్రబాబునాయుడిపై సైతం కేసులు బనాయించి జైల్లో బంధించి పైశాచిక ఆనందంపొందింది. ఆ పార్టీనాయకులు ఛోటా నియంతలవలె ఇటువంటి హింసను కిందిస్థాయిలో విచ్చలవిడిగా అమలుజరిపారు. పాలక పార్టీకి వ్యతిరేకంగా నోరెత్తితే కేసులు, అరెస్టులతో ప్రజలు పెదవివిప్పటానికి భయపడ్డారు. మీడియాను బాకాగా మార్చుకున్నారు. వ్యతిరేక మీడియాను వేధింపులకు గురిచేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ప్రతిపక్ష టిడిపిపై దాడికి కేటాయించబడిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం నీచమైన భాషతో దూషించటాన్ని ప్రజలు సహించలేదు. చంద్రబాబు సతీమణిపై శాసనసభలోనే నిందలుమోసిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి కనీసం మందలించలేదు.

ఎన్ని ఉచితాలు ఇచ్చినా తమ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను హరిస్తే ప్రజలు సహించబోరని ఆంధ్ర ఓటర్లు మరోసారి నిరూపించారు. సంక్షేమ పథకాలకు జగన్‌రెడ్డి ఆద్యుడుకాదు. గతంలో ఎన్‌టిఆర్, చంద్రబాబు ఇచ్చారు. అయినా ప్రజలు వారిని ఓడించిన సందర్భాలున్నాయి. చరిత్రనుండి గుణపాఠాలు తీసుకోకుండా అహంకారం, కక్షసాధింపు , కుల, ప్రాంతీయ విభజన రాజకీయాలు చేస్తూ, నిరంకుశపాలనసాగించారు. ప్రజాధనాన్ని ప్రజలకు పంచిపెడుతూ అది తమను కాపాడుతుందనే జగన్ భ్రమను బద్దలుకొట్టారు ఆంధ్ర ఓటర్లు.

జగన్ పాలనను రాక్షసపాలనగా వర్ణించిన జనసేననేత పవన్‌కళ్యాణ్ దాన్ని ''అధఃపాతాళానికి'' తొక్కటమే ధ్యేయంగా ముందుగా టిడిపితో జట్టుకట్టారు. ఆ తర్వాత బిజెపిని అందులోకి తేవటంలో కృతకృత్యులయ్యారు. బిజెపి కూటమిలోకి రావటంవల్ల ఎన్నికల కమిషన్ చురుకుగా వ్యవహరించింది. అధికారయంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అవకాశాన్ని జగన్ కోల్పోయారు. ఇదికూడా ఓటర్లు ధైర్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటుచేసేందుకు వీలుకల్పించింది. పర్యవసానంగా కూటమి –వైసిపి మధ్య ఓటు వ్యత్యాసం 15.91 శాతానికి చేరింది. వైసిపి ఓటు 2019తో పోల్చితే 49.95 శాతం నుంచి ఈ సారి 39.37 శాతానికి పడిపోయింది. కాగా టిడిపి ఓటు 39.17 శాతం నుంచి 45. 60 శాతంకు పెరిగింది. మూడు పార్టీల కూటమి సమిష్టిగా 55.28 శాతం ఓట్లు పొంది రికార్డు సృష్టించింది. అందులో జనసేన వాటా 6.85, బిజెపి వాటా 0.84 నుండి 2.83 శాతానికి పెరిగింది.

ప్రజాపరిపాలన ఎలా ఉండకూడదో జగన్‌రెడ్డి నిరూపించారు. అంతకుమించిన మెజారిటీ సీట్లతో అధికారం చేబడుతున్న కూటమి అందుకు భిన్నంగా సంక్షేమం–అభివృద్ధి మేళవించిన పరిపాలన అందిస్తుందని ఆశించుదాం. కేంద్రంలో బిజెపి గుత్తాధికారం కోల్పోయి సంకీర్తణ ప్రభుత్వం ఏర్పడుతున్నందున అందులో ప్రధానభాగస్వామిగా ఉన్న తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రయోజనాలకు దాన్ని ఉపయోగించి ప్రత్యేక హోదా సాధిస్తుందని, పోలవరం త్వరగా పూర్తిచేస్తుందని, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపుతుందని, విభజన చట్టంలోని ఇతర హామీలను సాధిస్తుందని ఆశించుదాం!

# సంక్షేమమే సర్వస్వమా జగన్?



డి.సోమసుందర్

'నిజంగా... ఆశ్చర్యంగా కూడా ఉంది... ఊహించను కూడా ఊహించలేదు... ఇలా జరుగుతుందని... ఇలా వస్తాయని'! శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పలికిన పలుకులు ఇవి. పోలింగు పూర్తయిన రెండోరోజు తనకు రాజకీయ కన్సల్టెన్సీ సేవలు అందిస్తున్న ఐ ప్యాక్ సిబ్బందికి కృతజ్ఞతలు చెబుతూ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలు కూడా మనం ఒకసారి గుర్తుచేసుకోవాలి. 'ఎన్నికల్లో 151 స్థానాలు మించి గెలుస్తాం.. ఫలితాలు చూసి దేశం మొత్తం లేచి నిలబడి ఆంధ్రప్రదేశ్ ఫలితాల వంక ఆశ్చర్యంతో చూస్తుంది' అన్నారు జగన్ మోహన్ రెడ్డి. అయితే ఫలితాలు వెలువడ్డాక వాటిని చూసి దేశం సంగతి ఎలా ఉన్నా ఆయనే ఆశ్చర్యపోయారని వెల్లడి అయ్యింది. 2019లో 175కు 151 స్థానాలు గెలిచి అత్యంత భారీ విజయాన్ని నమోదు చేసిన వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన తర్వాత ఇంతటి భారీ పరాజయాన్ని మూట కట్టుకోవడం చాలామందికి నిజంగానే ఆశ్చర్యకరంగా ఉండవచ్చు. ఐదేళ్ల వ్యవధిలో నిర్వహించిన రెండో పత్రికా సమావేశంలో జగన్ మాట్లాడిన ధోరణిలో ఓటమికి గల కారణాలను పరిశీలించుకునే ఉద్దేశ్యం ఎంతమాత్రమూ కనిపించలేదు. లక్షల కోట్ల రూపాయలు వ్యయం చేసి కోట్లాదిమంది అక్క చెల్లెమ్మలకు, అవ్వా తాతలకు, రైతన్నలకు, బడిపిల్లలకూ, చిన్నారులకు అమలు చేసిన సంక్షేమ పథకాలు తనకు ఓట్లుగా మారకపోవడంపై జగన్ ఆశ్చర్యపోయినట్లు ఆయన మాటలు వెల్లడించాయి! 'కూటమిలో పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారు, ఎక్కడో ఏదో జరిగింది, కానీ నా దగ్గర ఆధారాలు లేవు, పైన దేవుడు చూస్తున్నాడు' అంటూ ఫలితాలపై తన ఆపనమ్మకాన్ని సైతం జగన్ బైట పెట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో తమకు పదకొండు స్థానాలు మాత్రమే రావడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించినా 9శాతం ఓట్లు రావడంపై జగన్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారు. 2014 నుండి రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగానూ, 2019 నుండి అధికారపక్షంగానూ వ్యవహరించినందువల్లనూ, తాజాగా ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలించుకోవాల్సిన బాధ్యత వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఎవరు ఎన్ని నినాదాలు ఇచ్చినా, ఎన్ని ప్రసంగాలు చేసినా, ఎన్ని మ్యానిఫెస్టోలు ప్రకటించినా ఎన్ని ప్రచారాలు చేసినా, ఎన్ని విశ్లేషణలు చేసినా, ప్రజల తీర్పు విస్పష్టంగా ఉంది. రాష్ట్రంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలనను ఇక ఎంతమాత్రమూ కొనసాగించాలని అనుకోలేదు! జగన్ను అధికారంలో ఉంచాలా, దించాలా అనే ఒకే ఒక్క అంశంపై రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు దించాలనే గట్టి నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇంతటి ఘోర పరాజయానికి రాష్ట్రంలో వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అమలుచేసిన 'పరిపాలనా నమూనా' యే ప్రధానకారణం. 2019లో రాష్ట్ర ప్రజలు తనకు ఇచ్చిన ఒకభారీ విజయాన్ని ఆయన తప్పుగా అర్థం చేసుకున్నారు. 151 స్థానాలతో గెలిచాను కాబట్టి తాను ఏమి తలిస్తే అదే చేయవచ్చని జగన్ మోహన్ రెడ్డి గట్టిగా భావించారు. శాసనసభలో ప్రతిపక్షానికి, శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోయినా ప్రజాజీవితంలో ప్రముఖంగా ఉన్న వివిధ రాజకీయ పక్షాలకు, ప్రజా ఉద్యమ సంస్థలకు, మీడియాకు, పౌరసమాజానికి ఒక స్థానం ఉంటుందన్న ప్రాథమిక ప్రజాస్వామిక సూత్రాన్ని జగన్ ఖాతరు చేయలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్ట సభలకు, శాసనసభ్యులకు, మంత్రులకు, వివిధ కమిటీలకు వేర్వేరు బాధ్యతలు ఉంటాయి. ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలకు కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నిటినీ పక్కనబెట్టిన జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనను విపరీతంగా 'కేంద్రీకృతం' చేశారు. సెక్రటేరియట్‌కు కూడా వెళ్లకుండా తన అధికార గృహం నుంచే పరిపాలన సాగించారు. జగన్ వ్యవహార శైలిని గమనిస్తే పైన దేవుడు, తర్వాత తాను, కింద ప్రజలు తప్ప మిగిలిన వ్యవస్థలు ఏమీ ఆయన దృష్టిలో లేకుండా పోయాయన్న సంగతిని మనం గమనించవచ్చు. నవరత్నాల పేరుతో తాను ఇచ్చే సంక్షేమ పథకాల సొమ్ము అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు పంపడమే పరిపాలన అనే గట్టి నమ్మకం ఆయనలో పాతుకుపోయింది. తన ఓటమికి ఆశ్చర్యపోతూ జగన్ మాట్లాడిన మాటల్లో సంక్షేమ పథకాలు పొందినవారు తనకు ఎందుకు ఓట్లు వేయలేదని వాపోవడం చూడవచ్చు. నేను ఇస్తున్నాను కాబట్టి విశ్వాసం చూపడం ప్రజల బాధ్యత అన్నట్లుగా జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. అయితే నాయకులకు లేని స్పృహ తమకు ఉందని లబ్ధిదారులు రుజువు చేశారు. ఎవరి సొమ్ము ఎవరికి ఇస్తున్నారన్న లబ్ధిదారుల ప్రశ్న బహుశా జగన్ మోహన్ రెడ్డి చెవులకు సోకలేదు. 2019 ఎన్నికల్లో ఫలితాలు చూసి చంద్రబాబు కూడా ఇలాగే వాపోయిన సంగతి గుర్తు చేసుకోవాలి. రైతు రుణ మాఫీ, పసుపుకుంకుమలాంటి బోలెడు పథకాలు ఇచ్చినా ప్రజలు తెలుగుదేశాన్ని గద్దె దింపారు. ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చినా తెలంగాణలో కెసిఆర్‌ను గద్దె దింపారు. అదే కోవలో ప్రస్తుతం ఆంధ్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డిని కూడా గద్దె దింపారు. సంక్షేమం ఒక్కటే చాలదని ప్రజలు భావిస్తున్నారనడానికి ఈ ఫలితాలే రుజువు. ప్రజల ఆకాంక్షలు, మనోభావాలు పట్టించుకోకుండా ఏకపక్షంగా నియంతృత్వ, అహంకార పూరిత పరిపాలన సాగిస్తే ప్రజలు ఆదరించరని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు చెప్పిన తీర్పుతో స్పష్టంగా వెల్లడి అయ్యింది. అత్యంత శక్తివంతమైన కాంగ్రెస్ అధిష్టానాన్ని ధిక్కరించి సొంతపార్టీ స్థాపించుకున్న వై.ఎస్. జగన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక తిరుగుబాటు దారుని చూశారు. తిరుగుబాటు చేసినవారిని సాహసవీరునిగా ఆరాధించడం మన సమాజంలో ఒక సంప్రదాయం! ఓదార్పు యాత్ర ద్వారా కోట్లాది ప్రజలకు చేరువైన జగన్‌లో ఒక కష్టజీవి ఇమేజిని వారు చూశారు. ప్రతిపక్షనేత హోదాలో ప్రజా సమస్యలపై చేసిన పోరాటాల ద్వారా ఒక ప్రజానాయకునిగా ఆయన ఆవిర్భవించారు. తన మానిఫెస్టో ద్వారా సంక్షేమ రాజ్యాన్ని తెచ్చే గొప్ప ఆదర్శ పరిపాలకుని రూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ఆయన చేసిన విజ్ఞప్తికి ప్రజలు కూడా ఒక్కసారి భారీగా స్పందించారు. కానీ ఆయన అధికారంలోకి వచ్చాక అంతకు ముందు తాను సాధించుకున్న సానుకూల ఇమేజిని తన వ్యవహారశైలి ద్వారా జగన్ క్రమేపీ చేజార్చుకున్నారు. గత ఐదేళ్లలో శాసనసభను నిర్వహించిన తీరు, రాష్ట్రంలో పౌర సమాజంలోని వివిధ శ్రేణుల వాణిని అణచివేయడం, ప్రతిపక్షాన్ని అవమానించడం, విమర్శనాత్మక మీడియాను శత్రువులుగా ప్రకటించడం వంటి చర్యల ద్వారా జగన్ మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యానికి తనదైన కొత్త భాష్యం చెప్పారు. మానిఫెస్టోలోని అంశాలను అమలు చేయాలని కోరిన వర్గాలను ఆయన సహించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను, అసమ్మతిని, నిరసనలను అణచి వేయడంతో పాటు వారిపై కక్ష గట్టి వ్యవహరించారు. ప్రభుత్వ ఉద్యోగులపట్ల ఆయన వ్యవహరించిన తీరు ఒక పెద్ద ఉదాహరణ. తమతో ఏకీభవించని వారిపై సామాజిక మాధ్యమాల్లో ప్రచార దాడిని సాగించారు. అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులు రాష్ట్రంలో నిత్యకృత్యంగా మారాయి. చివరికి అధికార యంత్రాంగం లోని సీనియర్ ఉన్నతాధికారులను సైతం నిరంతర అభద్రత లోనికి నెట్టారు. మాట వినని వారిపై వేటు వేశారు. న్యాయస్థానాలను కూడా లెక్క చేయని తెంపరితనాన్ని ప్రదర్శించారు. తాను పేదలకు సంక్షేమం ఇస్తుంటే పెత్తందార్లు అడ్డుకుంటున్నారని జగన్ మోహన్‌రెడ్డి నమ్మడమే కాకుండా అదే విషయాన్ని నిరంతరం చెబుతూ వచ్చారు. సంక్షేమం తనతోనే పుట్టిందని గతంలో ఎవరూ చేయనివన్నీ తాను చేస్తున్నానని గట్టిగా వాదిస్తూ వచ్చారు. సొంతపార్టీలోని మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను కూడా కలుసుకోకుండా పాలన సాగించారు. ఏరికోరి పెద్ద సంఖ్యలో నియమించుకున్న సలహాదారులను సైతం ఆయన నెలల తరబడి కలుసుకోలేదు. కలుద్దామనుకున్న వారికి అపాయింట్ మెంట్ ఇవ్వలేదు. వారి సలహాలను సూచనలను తీసుకోవాల్సిన అవసరం లేదన్నట్లు ఆయన వ్యవహరించారు. ప్రజలకు తనకూ మధ్య ఇతర వ్యవస్థల అవసరం లేదని ఆయన విశ్వసించారు. ఒకప్పుడు ప్రజలకు అందుబాటులో ఉన్న జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అదే ప్రజలను దూరం పెట్టారు. 'సంక్షేమ పథకాల సొమ్ము ఇస్తున్నాను కదా, అదే పరిపాలన, అంతకుమించి ఏమీ ఉండదని' జగన్ గట్టిగా భావించారు. తన పథకాల అమల్లో ఉన్న లోపాలు ఆయన దృష్టికి పోనేలేదు. అవి ప్రజల జీవితాలను మార్చడం లేదన్న వాస్తవం ఆయనకు తెలియలేదు. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అన్నట్లు జగన్ ఇచ్చే పథకాలకు ప్రజల ఆకాంక్షలకు పొంతన లేకుండా పోయింది. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన 'పరిపాలనా నమూనా' ఆయన్ని ప్రజలకు దూరం చేసింది. రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు, యువత, కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు వంటి ప్రజా విభాగాలు జగన్ మోహన్‌రెడ్డి నమూనా వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని గ్రహించాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారులు సైతం కులం, మతం ప్రమేయం లేకుండా ఒకే అభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో తమ జీవితాలు మారడం లేదని వారు గ్రహించారు. రాష్ట్రానికి ఒక రాజధాని లేకపోవడం, ఉపాధి అవకాశాలకు గండిపడటం, వలసలు పెరగడం, రోడ్లు లేకపోవడం, అభివృద్ధి స్తంభించి పోవడం, రుణ భారం పెరిగిపోవడం, కార్మికుల జీవితాలు అతలాకుతలం కావడం, పెరిగిన పన్నుల భారాలు, పోలీసు అధికారాల దుర్వినియోగం, కక్ష సాధింపులు, ఇసుక, మద్యం విధానాల్లోని అవినీతి వంటి సవాలక్ష కారణాలు ప్రభుత్వ వ్యతిరేకతను తీవ్రంగా పెంచాయి. ప్రత్యర్థులను ఎన్నికల్లో రాజకీయంగా ఓడించడానికి కొన్ని అబద్ధాలని సృష్టించి, వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళే ప్రచార వ్యూహాలను రూపొందించడం రాజకీయ పార్టీలలో ఒక ధోరణిగా ఇటీవల స్థిరపడింది. వాటిని ప్రజలు నమ్మడం నమ్మకపోవడం అనేది వేరే విషయం. కానీ పదే పదే చెప్పి చెప్పి నేతలే తమ అబద్ధాలనే నిజాలనుకోవడం వేరు. తన మానిఫెస్టో ని 99 శాతం అమలు చేసానని, దానివల్ల రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రచారసభల్లో చెప్పడం వరకూ సహజమే అనుకోవచ్చు. నిజం కాదని తెలిసికూడా కొంతమేరకు భరించవచ్చు. కానీ ఇంత భారీ పరాజయం తర్వాత కూడా వాటినే నిజాలని జగన్ మోహన్‌రెడ్డి నమ్మడం ఆయన రాజకీయ నమూనా లోని ఒక విషాదకర పార్శ్వం. ఇలాంటి సంప్రదాయేతర ప్రచారవ్యూహం విఫలం అయ్యాక కూడా దాన్ని గుర్తించకపోవడం మరింత విషాదం. 39 శాతం ఓట్లబలం పొందిన వైకాపాకు చెందిన వేర్వేరు శ్రేణుల నాయకులు, కార్యకర్తలు తమ పరాజయానికి తగిన కారణాలను అన్వేషించక పోతే తర్వాత వచ్చే పరాజయాల పరంపర చివరికి పార్టీ ఉనికికి నష్టం తెస్తాయి. రాష్ట్రంలో కూటమికి లభించిన ఏకపక్ష విజయం కూటమి నేతలకు వినయాన్ని, హుందాతనాన్ని నేర్పాలి. రాజకీయ ప్రత్యర్థులపై పగ ప్రతీకారాలు తీర్చుకోవడం కోసం అధికారాన్ని వినియోగించడం ప్రజల తీర్పును తప్పుగా అర్థం చేసుకోవడమే అవుతుంది. గాడితప్పిన రాష్ట్ర గమనాన్ని సరైన దారిలో పెట్టడం మీద కూటమి దృష్టి సారించాలి. జగన్ మోహన్ రెడ్డి నమూనాకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పులోని సారాంశాన్ని వారు సవ్యంగా అర్థం చేసుకుంటారని ఆశిద్దాం!

## సురక్షిత ఆహారంతో సురక్షిత జీవనం

నేడు 7 ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం

మనం తీసుకుంటున్న ఆహారపదార్థాల నాణ్యత మీద మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కలుషితమైన ఆహారం అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది. ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్న చాలా ఆహార పదార్థాలు కల్తీవే..! ఈ మధ్యనే హైదరాబాద్లో పేరొందిన హోటల్స్ లో కుళ్లిపోయిన మాంసం, నాసిరకం ఆహారపదార్థాలు ఉన్నాయని దాడులు నిర్వహించిన అధికారులు నిర్ధారించడం మనకందరికీ తెలిసిందే.

**ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం:** వరల్డ్ ఫుడ్ సేఫ్టీ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని అనుసరించి 2019 నుండి ప్రతి సంవత్సరం జూన్ 7న జరుపుతున్నారు. ఈ సంవత్సరం సురక్షిత ఆహారం ఊహించని వాటికి సిద్ధం అనే నేపథ్యంతో నిర్వహించబడుతుంది. ఇక్కడ ఊహించని వాటికి అంటే అనుకోకుండా ఆహారం ద్వారా వచ్చే కొన్ని వ్యాధులను ఎదుర్కోవాలని అర్థం. సురక్షితమైన ఆహారం గురించి అవగాహన పెంచడానికి ఈ రోజును జరుపుకుంటారు. మనం తినే ఆహారం సురక్షితంగా ఉందని మన ఆరోగ్యానికి హాని కలిగించదని నిర్ధారించుకోవడానికి ఈ రోజును పాటిస్తారు. ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు భాగస్వామ్యంతో వినియోగదారులు సురక్షిత ఆహారాన్ని పొందగలుగుతారు. గ్లోబల్ ఫుడ్ సెక్యూరిటీ ఇండెక్స్ 2022 ప్రకారం 113 ప్రధాన దేశాలలో మన దేశం 68వ స్థానంలో ఉంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన స్టేట్ ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ 2023 సురక్షిత ఆహారాన్ని నిర్ధారించడంలో రాష్ట్రాలకు ర్యాంకింగ్ ఇస్తుంది. ఇది సురక్షిత ఆహారంపై రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల పనితీరును కొలిచే వార్షిక మూల్యాంకనం. పెద్ద రాష్ట్రాలలో కేరళ మొదటి స్థానంలో నిలవగా, పంజాబ్, తమిళనాడు తరువాతి స్థానాలలో ఉన్నాయి. చిన్న రాష్ట్రాలలో గోవా అగ్రస్థానంలో నిలవగా, మణిపూర్, సిక్కిం రాష్ట్రాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో జమ్ముకశ్మీర్, ఢిల్లీ, చండీగఢ్ వరుసగా మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించాయి.

**సురక్షిత ఆహారం వలన నష్టాలు:** ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అరవై కోట్ల మంది లేదా



పది మందిలో దాదాపు ఒకరు కలుషితమైన ఆహారం తిన్న తర్వాత అనారోగ్యానికి గురవుతున్నారు. యేటా 4,20,000 మంది మరణిస్తున్నారు. వీరిలో 1,25,000 మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నారు. కలుషిత ఆహారం తినడం వల్ల 200కు పైగా వ్యాధులు వస్తున్నాయి. మనదేశంలో కలుషితమైన ఆహారం, అసురక్షిత పద్ధతులవలన, ఫుడ్ పాయిజనింగ్ వలన లక్షలాది మరణాలు సంభవిస్తున్నాయి. హానికరమైన బాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు లేదా రసాయన పదార్థాలను కలిగి ఉన్న అసురక్షిత ఆహారం అతిసారం నుండి క్యాన్సర్ల వరకు అనేక వ్యాధులకు కారణమవుతుంది. శిశువులు, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రభావితమవుతున్నారు. ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు విషపూరితమైన, కలుషితమైన ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించే బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు లేదా రసాయన పదార్థాలవల్ల సంభవిస్తాయి. రసాయన కాలుష్యం తీవ్రమైన విషం లేదా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. అనేక ఆహార సంబంధిత వ్యాధులు దీర్ఘకాలిక వైకల్యం మరియు మరణానికి దారితీయవచ్చు. గుడ్లు, పౌల్ట్రీ, జంతు సంబంధిత పదార్థాలు పాశ్చరైజ్ చేయని పాలు, ఉడకని మాంసం, కలుషితమైన పండ్లు, కూరగాయల వలన బాక్టీరియా, వైరస్ల వలన సాల్మొనెలోసిస్, లిస్టెరియా ఇన్ఫెక్షన్లు, హెపటైటిస్‌ఎ, న్యూరోడెజెనరేటివ్ వంటి వ్యాధులు వస్తాయి. గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం లేదా నవజాత శిశువుల మరణానికి దారి తీయవచ్చు. కొన్ని వైరస్‌లు ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాపిస్తాయి.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర:** ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా దేశంలో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయం, దిగుమతిని, ఆహార ప్రమాణాలను నిర్దేశిస్తుంది. దీని ప్రధాన లక్ష్యం ఆహారంపై శాస్త్రీయ ప్రమాణాలను నిర్దేశించడం. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు ఫుడ్ అనలిస్ట్ ద్వారా విశ్లేషణ కోసం నమూనాలను సేకరించడానికి వీరికి అధికారం ఉంది.

**సవాళ్లు:** పట్టణీకరణ వినియోగదారుల అలవాట్లలో మార్పులు బహిరంగ ప్రదేశాల్లో తయారుచేసిన ఆహారాన్ని కొనుగోలు చేసి తినే వారి సంఖ్యను పెంచాయి. గ్లోబలైజేషన్ అనేక రకాల ఆహారాల కోసం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను ప్రేరేపించింది. జంక్ ఫుడ్లకు, రెస్టారెంట్స్ లాంటి ప్రదేశాలలో రెడీమేడ్ ఆహారానికి, పబ్స్, పార్టీలు, విందులకు ప్రజలు అలవాటు పడ్డారు. వీటివలన అనారోగ్యాలు వస్తునాయు.

**పరిష్కారాలు:** దేశవ్యాప్తంగా సురక్షితమైన ఆహారాన్ని అందించడానికి ఆచరణాత్మక అమలు వ్యూహాలను అవలంబించాలి. వీధి వ్యాపారాల ఆహార నాణ్యతను మెరుగు పరచాలి. ఆహార వినియోగం, జీవ సంబంధమైన ప్రమాదాలు, కలుషితాలు, ఉద్భవిస్తున్న ప్రమాదాలపై డేటాను సేకరించి, క్రోడీకరించడానికి మెకానిజమ్‌లను ఏర్పాటు చేయాలి. ఇది సమర్థవంతమైన పర్యవేక్షణకు దోహదపడుతుంది. వేగవంతమైన హెచ్చరిక వ్యవస్థను ఏర్పరచాలి. సురక్షిత ఆహారం బలమైన ఆహార వ్యవస్థలను నిర్ధారించడంలో సహాయపడటానికి ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య మంచి సహకారం అవసరం. ఏమరుపాటు అనేక ప్రాణాలను తీస్తుంది.

జనక మోహన రావు దుంగ
8247045230

# నాగరిక పేదరికంలో సంక్షేమపథకాలు

సంక్షేమ పథకాలను అమలుచేసే ప్రభుత్వాలపై రాజకీయ పక్షపాత విమర్శ జరుగుతోంది. కేంద్రపాలక పక్షం సంక్షేమ పథకాల పాక్షిక అమలుతో లబ్ధి పొందింది. ఏరు దాటి తెప్ప తగలేసినట్లు ప్రతిపక్షాల ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలని విమర్శించింది. సహేతుక సంక్షేమం సంపూర్ణాభివృద్ధికి దారిదీపం. మరోవైపు మేము చెల్లిస్తున్న పన్నుల సొమ్మును అలగా జనానికిస్తున్నారని, మాకు అన్యాయంచేస్తున్నారని, నూతన మధ్య, ఉన్నత మధ్య తరగతి ప్రజల వాదన. పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్ష పన్నులు చెల్లిస్తారు. వీటిని ఎగవేసే అవకాశాలు, ఎగ్గొట్టించే వృత్తి సంస్థలు ఉన్నాయి. మధ్య తరగతివారు ఆన్ లైన్ కొనుగోళ్ళతోపన్నులు తప్పించుకుంటారు. పేదలు, క్రింది మధ్య తరగతి ప్రజలు పరోక్ష పన్నులు చెల్లిస్తారు. బీడీ సిగరెట్లు, మద్యం, సబ్బుషాంపూలు, బియ్యం, ఉప్పుపప్పులపై పన్నులు పరోక్షాలే. వీరు వీటిని తప్పించుకోలేరు. మనం సమాజం నుండి ప్రాథమిక అవసరాలను తీర్చుకుంటాము. సౌకర్యాలను పొందుతాము. మనం వాడే రోడ్లు, కార్యాలయాలు, బళ్ళు, గ్రంథాలయాలు, ఆస్పత్రులు ప్రజాధనంతోఏర్పర్చినవే. ప్రభుత్వం వాటి నిర్వహణ ఖర్చులకు పన్నులు విధిస్తుంది. ఎవరు ఏ సౌకర్యాలను పొందుతున్నారు, ఎవరు ఏ పన్నులు చెల్లించాలని తేల్చటం కష్టం. పాలకులు పౌరసంపాదనలపై ప్రత్యక్ష పన్నులు, వినియోగాలపై పరోక్ష పన్నులు విధిస్తారు. పెట్టుబడిదారీ ప్రభుత్వాలు సంపన్నులపై పన్నులలో పక్షపాతాలకు, పేదలపై పన్నులలో అసమంజసతలకు, అన్యాయాలకు పాల్పడతాయి.

శ్రమ శక్తి మాత్రమే గల కార్మికులు సామాజిక వనరులను, సౌకర్యాలను తక్కువ వాడుతారు. స్థానిక ప్రయాణాలే చేస్తారు. వాళ్ళ దూర దీర్ఘకాల యాత్రలు బతుకుదెరువుకే. చదువుకోనివారు విద్యాసంస్థలను, గ్రంథాలయాలను వాడరు. సంపన్నులతో పోల్చితే ఆరోగ్యసౌకర్యాలను తక్కువే వాడుతారు. చదువరులపై, ప్రత్యేకించి వైద్య, ఇంజినీరింగ్ వంటి వృత్తి విద్యల విద్యార్థులపై ఎక్కువ ప్రజాధనం ఖర్చవుతుంది. విద్యావంతులు సమాజం నుండి అధికంగా నేర్చుకుంటారు. సమాజ సంపద, మౌలిక సదుపాయాలనూ ఎక్కువగా వినియోగిస్తారు. వీరిలో బుద్ధిజీవులు మేధోవలసతో అభివృద్ధిని సాధిస్తారు. ప్రభుత్వాల అసమర్థ విధానాలు వీరికి దోహదపడతాయి. వృత్తి నిపుణులు, ఉద్యోగులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పేదల కంటే ఎక్కువ సమాజానికి తిరిగి ఇవ్వాలి. కాని ప్రజాధనంతో సౌకర్యాలుపొందినవీళ్ళుసమాజానికి, ప్రభుత్వానికి తక్కువ చెల్లిస్తారు. రైతు కంటే చిరుద్యోగి స్థిరాదాయం పొందుతాడు. అందుకే ప్రజలు చపరాసి ఉద్యోగమైనా కోరుకుంటారు. సంపన్నులు వినోద విలాసాలకు సహజ వనరులను ఖర్చుచేస్తారు. కాలుష్యాలను పెంచుతారు. పేదలకుఇలా చేసే వీలులేదు. మేమే పన్ను చెల్లిస్తున్నాము. మా డబ్బుతో పేదలు బతుకుతున్నారన్న సంపన్నుల వాదనఅవాస్తవం. రైతుల, సామాజికంగా వెనుకబడ్డవారి, కూలీల సంక్షేమ పథకాలు సామాజిక ప్రయోజనాలే. ఉత్పత్తి ఉత్ప్రేరకాలే. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ప్రజల చేత ప్రజాపాలన జరగాలి. పాలనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం. ప్రతి రాజకీయ పార్టీకి నిర్దిష్ట సిద్ధాంతాలు, పాలనా పద్ధతులు ఉంటాయి. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడి, ఎక్కువ స్థానాలు పొందిన పార్టీ/ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి రాష్ట్రాన్ని/దేశాన్ని రాజ్యాంగబద్ధంగా పాలించాలి. ప్రణాళికలను ప్రజానుకూలంగా అమలుచేయాలి. ప్రజా పక్షాలయిన వామపక్షాలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు పేదల, సామాన్యుల సంక్షేమం చూస్తాయి. కార్పొరేట్ పెట్టుబడిదారి పార్టీలు వాణిజ్య వేత్తల, సంపన్నుల ప్రయోజనాలను కాపాడుతాయి. కార్పొరేట్ సంస్థల అధిపతులు, పారిశ్రామిక, వాణిజ్యవేత్తలు, సంపన్నులు సమాజం నుండి పలు రూపాలలో అపార సమాచార జ్ఞాన సంపదలను పొందుతారు. నిజానికి వీరికి ప్రోత్సాహకాల అవసరం లేదు. కాని వృత్తి వాణిజ్య సంస్థల, పరిశ్రమల స్థాపన, నిర్వహణలలో సమాజం నుండి ఎక్కువ సౌకర్యసహకారాలను పొందేది వీరే. ప్రభుత్వాల నుండి మౌలిక సదుపాయాలను, బ్యాంకుల నుండి అప్పుగా ప్రజాధనాన్ని పొందుతారు. తమ సంస్థల్లో ప్రజలకు భాగస్వామ్య కల్పన నెపంతో ప్రజల డబ్బును సేకరిస్తారు. నామమాత్రపు సొంత సొమ్ముతో అధిక లాభాలు సంపాదిస్తారు. ప్రభుత్వాల అండతో ప్రభుత్వ బ్యాంకుల అప్పులు ఎగ్గొట్టి నల్ల డబ్బు పెంచుకుంటారు. వీళ్ళు ఎంత ఎక్కువగా ప్రభుత్వ సౌకర్యాలు, రాయితీలు పొందితే అంత ఎక్కువగా శ్రామిక శ్రమ శక్తి దోపిడి జరుగుతుంది. అంతగా వారి లాభాలు, సంపదలు పెరుగుతాయి.

పేదలు, శ్రామికులు, దిగువ మధ్య తరగతి ప్రజలకు తమ శ్రమ శక్తియే సంపాదన వనరు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలు నిత్యావసరాలకు వారి వెంపర్లాటను తగ్గిస్తాయి. వారి శ్రమ శక్తి ఉపయోగాన్ని, సౌకర్యాల వెసులుబాట్లను పెంచుతాయి. వీటితో వారి కూలీ పెరగదు. కాని వారి శ్రమ సాంద్రత, సామర్థ్యం, ఉత్పత్తి స్థాయి, యాజమాన్య లాభాలు పెరుగుతాయి. సమాజం ప్రగతి సాధించి, దేశ సంపదలు అభివృద్ధిచెందుతాయి. సంక్షేమ పథకాలు, రాయితీలు సమాజ శ్రేయస్సు, దేశోన్నతి, దేశాభివృద్ధి సాధనాలే. ప్రజలకు సామాజిక దృక్పథం అవసరం. సెల్ ఫోన్లు, మోటర్ సైకిళ్ళు, టివిలు వాడేవారు పేదలుకారని కొందరు వాదిస్తారు. ఇవి నాగరిక పేదరిక అవసరాలు, సాధనాలు. సెల్ ఫోన్ పని సంపాదన, అవసర శ్రమ సాధనాల సమకూర్పులో, పనిస్థలాల నిర్ణయంలో, అక్కడికి చేరడానికి ఉపయోగపడుతుంది. నగరీకరణలో కార్మికవాడలు ఊరి బయట, వాటికి దూరంగా పనిస్థలాలు ఉంటాయి. ఇదివరకు ఊర్లోనేపని. పని వద్దకు కాలినడకతో, సైకిళ్లపై చేరుకునేవారు. నేటి సుదూర పనిస్థలాలకు భార్యాభర్తలు ఇద్దరూ కలిసి చేరడానికి మోటర్ సైకిళ్ళు అవసరం. కూలీలు బ్యాంకు అప్పుతో మోటర్ సైకిళ్ళు కొంటారు. విలాస వినోదాల కోసం వినోద కేంద్రాలకు, సినిమా థియేటర్లకు పేదలు వందలు ఖర్చుపెట్టలేరు. నెలకు 2, 3 వందల ఖర్చుతో టివిలో పలు రకాల వినోద కార్యక్రమాలను చూడగలరు. వీటిల్లోనూ ప్రజలను మత్తుల్లో ముంచే ప్రదర్శనలు,వాణిజ్య అసత్య ప్రకటనలే ఎక్కువ. రాజ్యాంగం ప్రకారం మనది సంక్షేమ రాజ్యం. ప్రభుత్వాలు జనజీవితాలను సంపద్వంతుల కోణంలో కాక శ్రామిక దృక్పథంతో చూ డాలి. పేదలను, కార్మికులను మనుషులుగా గుర్తించి,మానవులుగా పరిగణించాలి. సంక్షేమ వాగ్దానాలతో కుర్చీనెక్కిన నేతలు అప్పులు, ఉచితాల బూచితో సంక్షేమాలకు గండికొట్టరాదు. రాజకీయ వ్యక్తిగత కక్షలను ప్రజలపై తీర్చుకోరాదు. ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాలి. కొత్త కేంద్రం సహాయాలను తగ్గించరాదు. ఆపరాదు. రాజకీయ విజ్ఞతను ప్రదర్శించాలి కాని అల్పత్వాన్ని కాదు.

సంగిరెడ్డి హనుమంత రెడ్డి
ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం జాతీయ కార్యదర్శి,
9490 20 4545

## బీదల బిడ్డ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/భువనగిరి :** అధికారంలో లేకపోయినప్పటికీ ఆలేరు ప్రజలకు సేవలందించి మన్నలను పొందిన బీదల బిడ్డ బీర్ల అయిలయ్య అని యాదాద్రి భువనగిరి జిల్లా రేవంత్ సైన్యం అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో జరిగిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టు శాలువా కప్పి మెమొంటోను ఐలయ్యకు బహూకరించి బర్త్డే విషెస్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్పుగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సేవలందిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్న అయిలయ్యకు వెన్నుదన్నుగా ఉంటామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాదాసు గోవర్ధన్, సేవాదళ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ వాజీద్, సరిగడ అమర్, ఎండి షబ్బీర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో పోషక లోపాలు గుర్తించవచ్చు




జిల్లా వ్యవసాయ అధికారిణి కే.అనురాధ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడంతో పోషక లోపాలను గుర్తించవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారిని కే.అనురాధ తెలిపారు. దీంతో పోషక లోపాలను సరి చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకోవచ్చని అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వాయిళ్ల పల్లి గ్రామంలో షెడ్యూల్ తెగ ఉప ప్రణాళిక పథకంలో భాగంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మినీ భూసార పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మినీ భూసార పరీక్ష ద్వారా భూసార పరీక్షలు ఎలా నిర్వహించాలో రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌లు మాట్లాడుతూ నేలలో ఉండాల్సిన పోషకాలు సమపాలల్లో ఉన్నప్పుడే పంటల సాగులో పెట్టి పెట్టుబడులు తగ్గి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందని అన్నారు. భారతీయ వరి పరిశోధనా స్థానం రాజేంద్రనగర్ అభివృద్ధి చేసిన కిట్లతో రైతు స్థాయిలో ప్రధాన పోషకాలు, నత్రజని, పొటాష్ బాస్వరం లోపాలను గుర్తించవచ్చని అన్నారు. రైతులు నేల చేపట్టాల్సిన చర్యలు అనగా పచ్చిరొట్ట వేసి భూమిలో కలియదున్నడం, పశువుల ఎరువు, జీవన ఎరువులు పంట మార్పిడి చెరువు మట్టి వంటివి చేయుట విధిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ అనిల్ కుమార్, మండల యం.వ్యవసాయ అధికారి నాగరాజు, స్థానిక ఎంపీటీసీ జంగయ్య, వ్యవసాయ విస్తారనా అధికారులు నవీన్, పరశురాములు, అరుణ,శివ, శశిబిందు,స్వప్నిక, రైతులు పాల్గొన్నారు.

## శాతవాహన వైస్‌చాన్స్‌లర్‌గా బిసిని నియమించాలి



బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా బిసి సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని బిసి యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం బిసి సంఘం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా శాతవాహన యూనివర్సిటీకి బిసి సామాజిక వైస్ చాన్స్‌లర్ నియమించలేదన్నారు. 2008 కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన ఎస్‌యుకి విసిగా వివిధ వర్గాలకు చెందిన వారిని నియమించారని, ఇప్పటి వరకు బిసి సామాజిక వర్గానికి సంబంధించిన వారిని నియమించకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ చూపి శాతవాహన యూనివర్సిటీకి వైస్‌చాన్స్‌లర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వారిని నియమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, బిసి యువజన సంఘం నగర ఉపాధ్యక్షుడు రావుల రాజు, దాసరి అశోక్, అక్షిత్, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి(నాగారం) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతునందున రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అదించాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సబ్సిడీపై విత్తనాలు అందించాలని, రైతు రుణమాఫి చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఎఐకెఎంఎస్ డివిజన్ అధ్యక్షులు కాశయ్య, నాయకులు జాజుల సామేల్, లింగయ్య, సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, సైదులు, వీరయ్య, ఉప్పలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికే...

# బడిబాట

కలెక్టర్ బి.ఎం.సంతోష్



**ప్రజాపక్షం / గద్వాల :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేసేందుకు జయ శంకర్ బడిబాట కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పేర్కొన్నారు. గురువారం విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20242025 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లా యంత్రాగం సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేయాలని సాధించిన ప్రగతిని తెలపాలని అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,నాణ్యమైన మధ్యాహ్నం బోజనంతో పాటు ప్రభుత్వ పలు కార్యక్రమాలను వివరించి ఏ ఏ సిసి లతో,విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ఈ నెల 12న పాఠశాల పునప్రారంబోత్సవంలో పల బడి ఈడు పిల్లలను బడిలో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ ఇందిర, డిపైఎస్ఓ ఆనంద్, మున్సిపల్ కమీషనర్ శంకర్ సింగ్, ఎంఈఓ సురేష్ విద్యాధికారులు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ చర్చ

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలు చర్చించారు. త్వరలోనే పాఠశాలలు పునప్రారంభం అవుతున్నాయి కావునా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని,గ్రామాల్లో సరియైన రోడ్లు లేకపోవడం,అభివృద్ధి కొరకు నిధుల విడుదల అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తి అయ్యేలా ప్రజలకు ఉపయోగం కోసం కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

## ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ ద్వారానే కౌశిక్ గెలుపు



రాముడి పేరు చెప్పుకొని బిజెపి గెలిచింది


**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ నాయకత్వంలో కార్యకర్తల కృషితో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతోనే 50 వేల పైగా ఓట్లు వచ్చాయని పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయి ఉండి వీణవంక సర్పంచ్ లా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంకలో బి.ఆర్.ఎస్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయని, సింగపూర్ లో ప్రణవ్ కు తక్కువ వచ్చాయని సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వచ్చిన ఓట్లు కూడా బీ.ఆర్ ఎస్ పార్టీకి రాకపోవడం చూస్తేనే హుజురాబాద్ ఎమ్మెల్యే మీద ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయిన విషయం అందరికీ అర్థమవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచారే తప్ప వేరేది కాదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కూడా రాముని పేరును అడ్డం పెట్టుకొని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారని అన్నారు. రాముడు గుడి కట్టిన రాష్ట్రంలోనే బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. 400కు పైగా సీట్లు వస్తాయని చెప్పుకున్న బిజెపి పార్టీ అధికారం కోసం ప్రస్తుతం ప్రాంతీయ పార్టీల సహకారం కోరుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం వచ్చిందని, గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడిందన్నారు. కరీంనగర్ పార్లమెంటులో కూడా బండి సంజయ్ ని చూసి ఎవరు ఓటు వేయలేదని నరేంద్ర మోడీ రాజకీయంతోనే సంజయ్ గెలిచారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని అన్నారు. ప్రణవ్ బాబు ఎంత సౌమ్యుడు అనేది హుజురాబాద్ ప్రజలందరికీ తెలుసుఅన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి బాధితులున్నారని, తప్ప ప్రణవ్ బాధితులు ఎవరూ లేరన్నారు. హుజురాబాద్ లో బిజెపి, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎక్కువ పట్టు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఈ రెండు పార్టీలు ఉంటాయన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ లో మొత్తం బీ.ఆర్.ఎస్ ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ఉన్నప్పటికీ 47 వేల ఓట్లు సాధించడం గొప్పేమి కాదన్నారు. వీణవంకలో 500 ఓట్లు వచ్చింది కూడా కౌశిక్ రెడ్డి ని చూసి కాదని మాజీ సీఎం కేసీఆర్ ,కేటీఆర్, వీణవంకలో బస చేసి మీటింగ్ పెట్టడం వల్లే సాధ్యమైంది అన్నారు. ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని ఓటమికి గల కారణాలను వెతుక్కుంటే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్ కుమార్, వేముల పుష్పలత, సుశీల, ఎర్ర రమేష్, మహేశ్వరి, అఫ్సర్, రామరావు, సుంకరి రమేష్, కుర్ర శ్రీనివాస్, వినోద్, నరసింగం, సూర్య, అనిల్, దిక్షిత్, సతీష్ రెడ్డి, లింగారావు, సదానందంతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయిలయ్యతోనే ఆలేరు అభివృద్ధి



**ప్రజాపక్షం/రాజపేట :** బడుగు బలహీన వర్గాల నాయకుడు, పేదల పెన్నిధి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తోనే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజనరేష్ అన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య జన్మదినం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం యాదగిరిగుట్ట లోని బీర్ల నివాసంలో జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ఇంజ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిలయ్యకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించిన అనంతరం పేద విద్యార్థులకు పంపిణీ చేయాలని నోట్ పుస్తకాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ ఆలేరు నియోజకవర్గంలో తన సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వికాసం నింపిన ఆపద్బాంధవుడు అయిలయ్య అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదు నెలల్లో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నాడని వివరించారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఆలేరు అభివృద్ధి అయిలన్న తోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికధరకు విత్తనాలు అమ్మితే చర్యలు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని భువనగిరి ఏడీఏ బి.దేవ్‌సింగ్ అన్నారు. రామన్నపేట మండలంలోఇన రామన్నపేట, కక్కిరేణిగూడెం, మునిపంపుల, ఎన్నారం గ్రామలోని ఫర్టిలైజర్ షాపులను మోత్కూరు, రామన్నపేట వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిషాపులో విత్తనాలు, ఎరువుల ధరల పట్టికను అందుబాటులో ఉంచాలన్నారు. నిల్వ స్టాక్ విక్రయించిన స్టాక్ వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు లూజుగా విక్రయించే విత్తనాలను తీసుకోవద్దని సూచించారు. రూ.1.22,00 విలువ గల విత్తన ప్యాకెట్లపై ఉన్న లేబుల్ వివరాలు సరిగా లేనందున విత్తనాలు అమ్మకవం నిలుపుదల చేయడం జరిగిందన్నారు. రైతు ప్రతి కొనుగోలుకు బిల్లు తీసుకోవాలన్నారు. పంట అయిపోయే వరకు భద్రపరుచుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమ్స్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

మిషన్ భగీరథ అమలుపై ఇంటింటా సర్వే చేపట్టండి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఈ నెల 9న గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంత వాతావరనంలో సజావుగా సాగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి టిజిపిఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, అన్ని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సిపిలు, ఎస్పీలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు, విత్తనాలు ఎరువుల సరఫరా, మిషన్ భగీరథ పథకం అమలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ టిజిపిఎస్సీ ఆద్వర్యంలో జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని పేర్కొన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలు ఆయా జిల్లా కేంద్రాల్లో స్ట్రాంగ్ రూముల్లో తగిన భద్రత మధ్య భద్రపరచాలని ఆదేశించారు. ఈ నెల 9న ఉదయం ఐదు గంటలకల్లా ఆయా పరీక్ష కేంద్రాలకు ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలు పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మూడోసారి పరీక్ష రాస్తున్నారని, ఎలాంటి చిన్న మిస్టేక్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లో అనుమతించాలని చెప్పారు.

**విత్తనాలు, ఎరువుల కొరత రావద్దు**

ఈ సీజన్‌లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. అదే విధంగా నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా టాస్క్‌ఫోర్స్ బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఒకే రకం పత్తివిత్తనం వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పంటల సాగులో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

**మిషన్ భగీరథ అమలుపై ఇంటింటా సర్వే చేపట్టండి**

గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పథకం అమలు తీరు తెన్నులపై ఇంటింటా సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు.ప్రతి ఇంట మిషన్ భగీరథ నల్ల నీరు వస్తుందా లేదా అనే అంశంపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వశక్తి మహిళలతో కలిసి సర్వే చేయించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

## బిసిల ఉన్నతిని అడ్డుకుంటున్న బిజెపి




**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** బీసీల అభ్యున్నతిని బీజేపీ పార్టీ అడ్డుకుంటుందని బీసీ సాంస్కృతిక సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ధూలిపాల ధనుంజయనాయుడు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఈడబ్లుఎస్‌లో ఆర్థికంగా వెనుకబడిన ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ అర్హత లేకుండా బీజేపీ ప్రభుత్వం చేసిందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువి.లిఖిత్‌తో పాటు మరో న్యాయమూర్తి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో ఉన్న నిరుపేదలకు కూడా ఈడబ్లుఎస్‌లో అర్హత కల్పించాలని, మెజారిటీకి వ్యతిరేకంగా తీర్పు చెప్పం జరిగిందని, కాని బీజేపీ ప్రభుత్వం ఏనాడూ స్పందించలేదని, బీజేపీ ప్రతిసారి బీసీ రిజర్వేషన్లను బీసీ ఐడెంటిఫికేషన్లను అడ్డుకుంటూ వస్తుందన్నారు. హిందుత్వ ముసుగులో బీసీల ఉన్నతిని బీసీల ఉనికికి బీజేపీ అడ్డుకుంటుందన్నారు. బీజేపీ మిత్రపక్షనమే నితీష్‌కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 65 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తు ఎరుగాలని, ఈడబ్లుఎస్‌తో 10శాతం కలిపి 75శాతం రిజర్వేషన్ బీహార్‌లో అమలు చేస్తున్నారని అన్నారు. దాని ఆధారంగా ఇటీవల రెండు లక్షల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనగణన చేపట్టి ఆయా కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి బీసీ కులాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలన్నారు.

## ప్రజల మనిషి చండ్ర రాజేశ్వర్‌రావు

పల్లా దేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ :** ప్రజల మనిషిగా విరామమేరుగని కమ్యూనిస్టుగా చండ్రా రాజేశ్వర్ రావు జీవితం స్ఫూర్తిదాయకం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పల్లా పర్వత్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వర్ రావు 110వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమయయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు 28 సంవత్సరాల పాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అమరజీవి చండ్ర రాజేశ్వర్‌రావు పనిచేశారని అన్నారు. ఆయనకు ఉన్న వందల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని, పార్టీ కార్యాలయంలో నే ఉంటూ జీవనం కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. భూమిలేని పేదలకు భూ పోరాటం ద్వారా భూమిని సాధించి ఇప్పించారని అన్నారు. తీవ్రవాదానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని అన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సిపిఐ మండల నాయకులు రంగారెడ్డి, వెంకటరాములు, యాదయ్య, శ్రీను, వెంకటయ్య, గోవర్ధన్, నగేష్, మల్లయ్య, లాలయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్, సిపిఐ శ్రేణులకు ధన్యవాదాలు

**ప్రజాపక్షం/డిండి :** నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం శ్రమించి పనిచేసి గెలుపులో భాగస్వాములు అయిన కాంగ్రెస్, సిపిఐ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ జిల్లా నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డి విజయం కోసం పొత్తులో భాగంగా నిర్విరామంగా పనిచేసిన సిపిఐ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో శ్రమించి పట్టుదలతో గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయిలో పనిచేసి రఘువీర్‌రెడ్డిని 5,52,000 ఓట్ల మెజార్టీతో గెలుపొందడానికి కృషి చేసి గెలుపులో భాగస్వాములైన కాంగ్రెస్, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రజాప్రతినిధులు



ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపగా సిఎం గెలిచిన పోరిక బలరాం నాయక్‌కు, ఎమ్మెల్యేలకి అభినందలు తెలిపారు.

## ఈదురుగాలుల బీభత్సం

రెండు చోట్ల పిడుగులు, విరిగిపడిన చెట్లు

బయభ్రాంతులకు గురైన ప్రజలు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లిలో ఉన్నట్లుండి ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. జిల్లాలోని టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్, చిట్యాల మండలం వెంకట్రావుపల్లిలో తాడిచెట్లపై పిడుగులు పడి మంటలు చెలరేగాయి. అది చూసిన స్థానిక ప్రజలు పరుగులు తీస్తు బయాందోళకు గురైనారు. ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా సుమారు గంట పాటు ఉరుములు మెరుపులు ఈదురుగాలులకు ప్రజలు బయభ్రాంతు లకు గురిచేశాయి. కొన్ని చోట్ల చెట్లు విరిగిపడి రహదారులపై పడటంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. జిల్లా వ్యాప్తంగా 11 మండలాలలో ఈదురుగాలులతో ఒక్కసారిగా ప్రజలు ఆందోళనకు గురిచేసింది.భూపాలపల్లి మండలంలో పలు గ్రామాలలో ఈదురుగాలులకు చెట్లు విరిగి పడ్డా యి. ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, రేగొండ, చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్లపల్లి మండలాలలో ఉరుములు మెరుపులతో ఈదురుగాలులకు అతలాకుతలం అయ్యింది.సుమారు గంటపాటు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.

## బరిగలపల్లిలో బడిబాట



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : బడిబాట కార్యక్రమంలో భాగంగా బరిగలపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపిసి చైర్‌పర్సన్ కాయిత రవళి కుమారస్వామి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న బడిబాట ఉద్దేశ్యం, ప్రతి రోజు నిర్వహించాల్సిన కార్యక్రమాలు వివరించారు. తర్వాత అందరిచే ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ మన ఊరు బడిలోనే చేర్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరీష, శివాజీ యూత్ అధ్యక్షులు దాంగే సురేందర్, సాయి కుమార్, తల్లిదండ్రులు సుధ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బడిలో చేర్పిద్దాం



ప్రజాపక్షం/శివ్వంపేట : ప్రభుత్వం చేపట్టిన బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, అందరం కష్టపడి బడీడు పిల్లలందరిని బడిలో చేర్పిద్దామని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని చిన్నగొట్టిముక్కుల జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి ఎంఇఒ బుచ్చనాయక్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా డిఇఒ మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధన కొరత లేకుండా మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బడిబాట కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లా, మండల, గ్రామ కమిటీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. బడిబాటలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, బడి బయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పిద్దామని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సీఎంఒ సతీష్ కుమార్, ఏఎంఒ సుదర్శన్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఎస్ఎంసి ఇందుమతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, నరేందర్, హేమలత, సవిత, రాజేందర్ రెడ్డి, సీఆర్పీ దాసు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపండి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: ప్రైవేట్ పాఠశాలలను విడనాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఎంపీడీవో జెలేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల ప్రజాపరిషత్ పాఠశాల నుండి అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని కావున తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఇంచార్జి హెచ్ఎం పరశరాములు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కె రాములు, జి కిష్టయ్య, వై శ్రీనివాస్, ఆర్ సుమతి, జాన్, కిరణ్, పూర్వ విద్యార్థులు చెన్నూరి మల్లేశం, జి రమేష్, బయిని రమేష్, రాగుల ఉపేందర్, కార్తిక్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు మేడిగడ్డకు మంత్రి ఉత్తమ్‌కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్ : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సందర్శించనున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) మధ్యంతర నివేదిక సూచనల మేరకు కొనసాగుతున్న పనుల పురోగతి ఈ మేరకు ఇరిగేషన్ ఈఎన్‌సి అనిల్ కుమార్, ఆ శాఖ ఇతర అధికారులతో కలిసి సందర్శించనున్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పియర్స్ దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. కాళేశ్వరం నాణ్యత లోపాలపై అధ్యయనం చేసేందుకు నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ.. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఛైర్మన్‌గా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో తాజాగా ఈ నిపుణుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి బ్యారేజీ గురించి కీలక సిఫార్సు చేసింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో పియర్స్ కుంగిన ఏడో బ్లాకులో తెరుచుకోని ఎనిమిది రేడియల్ గేట్లలో రెండింటిని పూర్తిగా తొలగించాలని సూచించింది. మిగిలిన ఆరు గేట్లను పూర్తిగా పైకి ఎత్తి ఉంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపింది. ఇలా చేయడంలో సమస్య వస్తే ఆ గేట్లను కూడా తొలగించాలని సూచించింది. దెబ్బతిన్న సీసీ బ్లాకులు తీసేసి మళ్లీ కొత్తగా అమర్చాలని, ఆప్రాన్‌కు మరమ్మతులు, గ్రౌటింగ్ సహా అనేక పునరుద్ధరణ పనులను వర్షాకాలంలోగా చేపట్టాలని వివరించింది. కాగా, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డపై సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. వారి సూచనల మేరకు వర్షాకాలంలోగా మరమ్మతులు చేయకుంటే బ్యారేజీలకు మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున తక్షణం చేపట్టాల్సిన చర్యలతో మధ్యంతర నివేదిక ఇవ్వాలని నిపుణుల కమిటీని కోరారు.





**బ్యారేజి పరిస్థితి, వాటి మరమ్మతుల ప్రోగ్రెస్‌పైనా..**

నేడు బ్యారేజి పరిస్థితి, వాటి మరమ్మతుల ప్రోగ్రెస్ గురించి తెలుసుకునేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బయలు దేరి వెళ్లున్నారు. ఉదయం 10 గంటలకు హెలీకాప్టర్ (చాపర్) ద్వారా సుందిల్ల కు చేరుకొని మధ్యాహ్నం 1 గంట వరకు సుందిళ్ల బ్యారెజీని పరిశీలించనున్నారు. అనంతరం అన్నారం చేరుకొని బ్యారేజి పరిశీలించిన అనంతరం అక్కడి నుండి మేడిగడ్డ బ్యారేజికి చేరుకోనున్నారు. ప్రస్తుతం రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదల కోసం చేపడుతున్న రక్షణ పనులపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో నిపుణుల కమిటీ అంశాలను మంత్రి ప్రస్తావించనున్నారు.

**నిర్మాణ సంస్థల టాప్ మేనేజ్‌మెంట్లతోనూ భేటీ**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను చేపట్టిన ఎల్ అండ్ టీ, ఆఫ్‌కాన్స్, నవయుగ వర్క్ ఏజెన్సీలతోనూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కమార్ రెడ్డి భేటీ కానున్నారు. బ్యారేజీల మరమ్మతులు, వర్క్ ఏజన్సీలు చేపట్టిన పనులు, ప్రస్తుత బ్యారేజీల పరిస్థితిని నిర్మాణ సంస్థల టాప్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రికి వివరించనున్నారు. 2019 నుంచే కాళేశ్వరం బ్యారేజీలకు నష్టం వాటిల్లడం ప్రారంభమైందని నిపుణుల కమిటీ గుర్తించిన విషయం కూడా ఈ సందర్భంగా చర్చకు రానుంది.

## విద్యాబోధన ఆహ్లాదకరంగా ఉండాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ప్రభుత్వ బడులల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామ పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు. శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఏవో లను ఆదేశించారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు మోహన్, ఎంపిపి నారాయణరెడ్డి, హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో పనులు వేగవంతంగా పూర్తి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజాపక్షం/ఎల్కతుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెకర్ట్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట, జీల్గులలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళ స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళాల స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపిడిఒ విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు



ప్రజాపక్షం/మహబూబాబాద్ : గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడుతో కలిసి మహబూబాబాద్ పట్టణంలోని విత్తన దుకాణం, కిసాన్ అగ్రిమాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలో బాగంగా విత్తన దుకాణంలో వున్న పత్తి, మిర్చి, వరి మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలు స్వయంగా పరిశీలించడం జరిగినది. ధరల పట్టిక ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్, రోజు వారిగా జరిగిన అమ్మకం, రైతుల వివరాలు, రైతు వారిగా అమ్మిన విత్తన రిజస్టర్‌లను పరిశీలించారు. దుకాణంలో అనుమతిలేని విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మే విధంగా చూడాలని తెలిపారు. లూస్ విత్తనాలు అమ్మినా, పి.డి యాక్ట్ కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో డివిజను, మండలాల వారిగా టాస్క్ ఫోర్స్ టీములు అధికారులతో ఏర్పాటు చేసామని, ఈ టాస్క్ ఫోర్స్ టీంలు ప్రతి రోజు విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకొని ప్రతిరోజు రిపోర్ట్‌సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఏసు మృతికి పోలీసులదే బాధ్యత

ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) : జూన్ 3వ తేదీన కొంగాల అడవుల్లో కర్రెగుట్టపై వేట కోసం వెళ్లి బూబీట్రాప్‌ని తొక్కడంతో అది పేలి జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు మరణించాడు. అతని కొడుకు స్వల్పంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో మరణించిన ఇల్లెందుల ఏసు కుటుంబానికి భారత కమ్యూనిస్టు(మావోయిస్టు) పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు పార్టీ కార్యదర్శి శాంత ఒక ప్రకటనలో తెలిపింది. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు ప్రయోజనాల కోసం అడవులను కట్టబెట్టడానికి స్థానిక ప్రజలకు అడవులపై ఎలాంటి హక్కులు లేకుండా చేసి ఆదివాసులను అడువుల నుండి తరిమి వేయాలనే పథకం రూపొందించారన్నారు. కగార్ పేరుతో మావోయిస్టు పార్టీపై, ప్రజలపై దాడులు చేస్తూ నరసంహారం కొనసాగిస్తూ ప్రజల్లో భయంకర పరిస్థితులు కల్పిస్తున్న విషయం ప్రజలందరికి తెలిసిందే. అందులో భాగంగానే వాజేడు వెంకటాపురం ఏరియాలో కూడా మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో దాడులు కొనసాగుతున్నాయి. మా దళాల సమాచారం కోసం కొద్ది మంది లంపెన్ సెక్షన్‌ను స్వల్ప ఆర్థిక ప్రయోజనాలతో ప్రలోభ పెట్ట ఇన్ఫార్మర్లుగా మార్చుకుంటున్నారు. వేటగాళ్ళ వేషంలో ఇన్‌ఫార్మర్లకు సెల్‌ఫోన్‌లు ఇచ్చి అడవుల్లోకి పంపుతున్నారు. వీరిచ్చే సమాచారం ఆధారంగా తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గడ్ పోలీసులు కలిసి నిరంతరం కూంబింగ్‌లు చేపడుతున్నారు. మార్చి 6వ తేదీన వేటగాళ్ళ రూపంలో అడవుల్లోకి వచ్చిన ఇన్‌ఫార్మర్ల ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రేహౌండ్స్ పోలీసులు పిట్టపడా అడవుల్లో మా దళంపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో మా సహచర కామ్రేడ్ అన్నే సంతోష్(సాగర్)త పాటు, మనీరామ్, లక్ష్మణ్‌లు అమరులయ్యారు. ఈ ఘటన తర్వాత మరింత కూంబింగ్స్‌ను పెంచి అడవులను జల్లెడ పడుతూనే ఉన్నారు. మా రక్షణ కోసం ప్రజలు నిత్యం పనులు చేసుకునే స్థలాల్లో కాకుండా ప్రజలు తిరగని ఎత్తైన కొండలపై అనేక ట్రాపులను ఏర్పాటు చేశామని, ఈ విషయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికి అడవుల్లోకి రాకూడదని తెలియజేశాము. దానితో ప్రజలు ఎవరు అడవుల్లోకి వెళ్ళడం లేదు. కానీ పోలీసులు మాత్రం కొద్ది మంది అమాయక ప్రజలను అడవుల్లోకి పంపి తమ రక్షణ కవచంగా ఉపయోగించుకుంటున్నారు. ఈ ఘటనకు పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని, పోలీసులు అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను వ్యతిరేకించమని ఇల్లెందుల ఏసు కుటుంబానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర దోపిడి ప్రభుత్వాలు, ప్రధానంగా బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పాలకులు ఇక్కడి అడవులను, ఖనిజ సంపదను సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు కట్టబెడుతున్న విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ ఐదు నెలల కాలంలో కగార్ పేరుతో పదుల సంఖ్యల సాధారణ ప్రజలను చంపి నరసంహారం సృష్టించారని, దీనితో అనివార్యంగా ప్రజలను యుద్ధంలోకి దింపుతున్నారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు నేడు అభివృద్ధి నిరోధకులు, బ్రాహ్మణీయ, హిందూత్వ వాదులు కొనసాగిస్తున్న క్రూరమైన కగార్ దాడికి వ్యతిరేకంగా పోరాడక తప్పని స్థితి ఏర్పడింది. కనుక ఈ దాడిని ఓడించడం ప్రజలందరి బాధ్యత కూడా, పోరామడని పిలుపునిచ్చారు.

## నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వే

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి : జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ ఆప్లికేషన్ నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా జిల్లా తరుపున హైదరాబాద్ శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ ప్రోజెక్టు ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గూర్చి వివరించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలో అయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడి టీచర్స్, ఆశా వర్కరుల ఇతరులకు 1200 మందికి శిక్షణ రెండు సెషన్లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2లక్షల 17వేల నల్లా కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఈసర్వే జిల్లా జిల్లాలో మిషన్ భగిరథ కనెక్షన్లు ఎన్ని, ఇతర నల్లా కనెక్షన్లు ఎన్ని, నీరు వస్తున్న, రాని కనెక్షన్ల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిండం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి ఆపరేటర్ ఇంటింటికి తిరిగి నల్లా కనెక్షన్ చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను ఈ మోబైల్ అప్లికేషన్‌లో ఎంట్రీ చేయాలన్నారు. ఈ సర్వే అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాల్టీలో ఇంటింటికి ఎక్కువ కనేక్షన్లు ఉన్న యెడల కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన విధంగా ఇంటి యజమానుల వివరాలను ఎంట్రీ చేయాలన్నారు. ఒక కనేక్షన్‌కు ఒకరి వివరాలను మాత్రమే అప్‌లోడ్ చేయాలన్నారు. రెండో కనేక్షన్‌కు కుటుంబంలో వారసుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. మున్సిపాల్టీలో మున్సిపల్ కమిషనర్లు, మేజర్ గ్రామపంచాయతీల్లో ఎంపిడిఒ, ఎంపిఒలు మానిటర్ చేయాలన్నారు. ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పి సిఈఓ రమేశ్, డిపిఓ దేవకిదేవి, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాసచారి, ఈఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు ప్రజలకు ఆప్తుడు అయిలన్న



ప్రజాపక్షం/యాదాద్రి : ఆలేరు ప్రజలకు ఆప్త బాంధవుడు బీర్ల అయిలయ్య అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బీర్ల ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ ఈరసారపు యాదగిరి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అయిలయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి కేక్ కట్ చేయించి మెమొంటోను అయిలయ్యకు ఆయన అందజేశారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని కార్మికులకు కర్షకులకు వృత్తిదారులకు ఆటో డ్రైవర్లకు పేదలకు బడుగు బలహీన వర్గాలకు విద్యార్థులకు యువతకు అనేక సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన మానవతామూర్తి అయిలయ్య అని కొనియాడారు. నిస్వార్ధంగా సేవ చేసిన ఐలయ్యను ప్రజలు గుండెల్లో పెట్టుకొని గత ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించారని గుర్తు చేశారు. అయిలయ్య నాయకత్వంలో ఆలేరు అభివృద్ధిలో పరుగులు తీస్తోందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, గంగాపురం మల్లేశం, ఇల్లందుల మల్లేష్, రఘునాథరాజు, జన్నె సిద్దులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు రెడ్డి తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్ష

కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈ నెల 9న జరగనున్న గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే టిజిపిఎస్సి, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్స్, ఛీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి, గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో పాటించాల్సిన నియమ, నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గ్రూప్ 1 పరీక్ష అత్యంత కీలకమైన పరీక్ష అని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా ఎలాంటి చిన్న తప్పుకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4394 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గ్రూప్ 1 పరీక్ష కోసం 5 రూట్లను ఏర్పాటు చేసి రూట్ల వారిగా 5 గురు రూట్ ఆఫీసర్లను, 5 ఫ్లయింగ్ స్కాడ్‌లను, 17 మంది సి.ఎస్‌లను 17 మంది అబ్జర్వర్లు, 160 మందికి ఒక బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లను, అలాగే ప్రతి పరీక్ష కేంద్రానికి ఇద్దరు చెకింగ్ అధికారులు, ఇద్దరు ఐడెంటిఫికేషన్ అధికారులు, ఇద్దరు పోలీస్ బయోమెట్రిక్ అధికారులు, బయోమెట్రిక్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. 9వ తేదీ ఉదయం 10:30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని అభ్యర్థులు ఉదయం 9 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రీజియనల్ కోఆర్డినేటర్ శ్యాం సుందర్, వర్టికల్ డిఎస్పి నారాయణ, ఏవో మహేష్ బాబు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెట్లు, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు



ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ : సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో సర్వేనంబర్ 643లో గల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎఒ రహెమాన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బెజ్జంకి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 643లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెంచర్ చేసి విక్రయిస్తున్నారని, వారం రోజుల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి కబ్జా చేశారని నిరసన చేపట్టి స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 60 లక్షల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన తహసీల్దార్ చర్యలు చేపట్టనందున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాధు చేశామని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు చేపట్టి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య,వేల్పుల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## భైంసా ఏరియా ఆసుపత్రిలో రోగిని తీసుకెళ్ళే వారే లేరు



**ప్రజాపక్షం/భైంసా:** బైంసా ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడిన..సిబ్బంది సేవలు మాత్రం మెరుగు పడట్లేదు,ముధోల్ నియోజకవర్గంతో పాటు,మహారాష్ట్ర రోగులు సైతం ఎందరో ఇక్కడికి వచ్చి చికిత్స పొందుతారు.ఇక్కడ వైద్య సేవలు మెరుగుపడిన చికిత్స కోసం వచ్చే రోగుల విషయంలో సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదని విమర్శలు వస్తున్నాయి.సిబ్బంది యూనిఫామ్ ధరించకపోవడం,సమయపాలన పాటించకపోవడం లాంటివి ప్రతినిత్యం చూస్తూనే ఉన్నామంటూ పలువురు వాపోతున్నారు.ఆరోగ్య శ్రీ వార్డులో లోకేశ్వరం మండలానికి చెందిన ఓ మహిళ నాలుగు రోజుల క్రితం అడ్మిట్ కాగా,డ్రెస్సింగ్ నిమిత్తం ఫస్ట్ ఫ్లోర్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్ కు తీసుకెళ్లేందుకు సిబ్బంది లేకపోవడంతో,చేసేదేమి లేక రోగి కుటుంబీకులే(పిల్లలు) స్ట్రేచర్ పై నానా ఇబ్బందులతో డ్రెస్సింగ్ రూమ్ కి తీసుకెళ్లమని కుటుంబీకులు వాపోయారు.ఇందులో ఓ పిల్లవాడి కాలుకు గాయమైన గత్యంతరం లేక తీసుక వెళ్లాల్సి వచ్చిందని వాపోయారు.

## పిడుగుపాటుతో గుర్రై యువ రైతు మృతి

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** పిడుగుపాటుకు గుర్రై ఓ యువ రైతు మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలోని కాల్వా గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది.మూడపెల్లి ప్రవీణ్(28) వానాకాలం సాగు కోసం పొలంలో పని చేస్తుండగా భారీ వర్షం కురిసింది.ఒక్క సారిగా పిడుగుపడటంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.మృతుడికి భార్య,సంవత్సరం కూతురు ఉన్నారు.

## పిడుగుపాటుకు ఐదుమేకలు, గొర్రె మృతి




**ప్రజాపక్షం/కడెం:** మండలంలోని అండారిపేట్ గ్రామంలో పిడుగుపాటు ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే అండారిపేట్ కు చెందిన జింక వెంకటేష్ రోజులాగే తన మేకల మందను మేపడానికి గ్రామ సమీపన వెళ్లగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో పిడుగుపాటుకు గుర్రై ఐదు మేకలు,ఒక గొర్రె చనిపోగా మరో రెండు మేకలు గాయపడినట్లు బాధితుడు వివరించారు.మృతి చెందిన వాటి విలువ దాదాపు 80వేల పైన ఉంటుందని బాధితుడు తెలిపారు.ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాలలో తనిఖీలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు, మండలంలోని అమ్మక్కపేట గ్రామంలోని పలువిత్తన, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి దీపిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లోని ఎరువులు, విత్తనాలు నాణ్యత, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న నిల్వలను తెలుపుతూ స్టాక్ బోర్డులో నమోదు చేయాలని, రైతులను కనబడేటట్లు ధరల పట్టిక అమర్చాలని అన్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు తప్పనిసరిగా రశీదు అందించాలని డీలర్లకు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలోని మారుతీనగర్ కి చెందిన ఆవుల కాపరి నూనె కనుకయ్య బుధవారం ఈదురు గాలులతో కరెంట్ వైర్లు తెగిపోవడంతో క,నకయ్య ప్రమాదవశాత్తు ఆ వైర్లను తాకడంతో మృతి చెందాడు. అలాగే తన నాలుగు గేదలు మరణించడంతో గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పోస్టు మార్టం పనులు తొందరగా చేయాలని ఆదేశించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, సత్యనారాయణ, అంజయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కనుకుల గ్రామస్తులు పాల్గొన్నారు.

## బర్త్డే కనుకగా బస్ షెల్టర్ నిర్మాణం



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ కు చెందిన మాసం అనిల్ కుమార్ అనే వ్యక్తి తన పుట్టిన రోజు సందర్భంగా మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరపున ఆదర్శ పాఠశాల, కస్తూరి భా పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం ఆ పాఠశాలల సమీపంలో బస్‌షెల్టర్ ను ఏర్పాటు చేశారు. ఇక ముందు పుట్టిన రోజులు జరుపుకునే వారు ధనాన్ని వృధా చేయకుండా సామాజిక సేవ చేయాలని కోరారు. తన అన్న మాసం కిరణ్ జ్ఞాపకార్థం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## పంట పొలాలలో మట్టి పరిశీలన



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ సింగిల్ విండో, కొరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో కదంబాపూర్, నీరుకుల్ల గ్రామాలలో రైతుల యొక్క పంట పొలంలోని మట్టిని గురువారం అధికారులు పరీక్ష చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేనేజర్ కొరమండల్ కె. రాహుల్ కుమార్, కోఆపరేటివ్ లెక్చరర్ శ్రీరామోజు వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ ముద్దసాని సురేష్ రెడ్డి, క్యాదశి లచ్చయ్య, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, కొరమండల్ మార్కెట్ డెవలప్మెంట్ ట్రేనీస్ సాగర్, రాంబాబు, సంఘ సిబ్బంది ఏ పి రాజు, పి.శ్యామ్ సుందర్, కుమార్, రైతులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలముఠా అరెస్ట్

10 లక్షల రూపాయల సొత్తు రికవరీ వివరాలను వెల్లడించిన ఏసిపి గజ్జి కృష్ణ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** దొంగ తనాలను వృత్తిగా ఎంచుకొని నిత్యం చోరీలకు పాల్పడుతూ జైలుకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ దొంగ తనాలు చేస్తూ అడ్డంగా దొరికిపోయిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారు, వివరాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. గురువారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ తాళాలు తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో భద్రంగా దాచి ఉంచిన బంగారం నగదును దొంగలిస్తూ జల్సాలకు అలవాటు పడిన దొంగలు గుర్రం కోటేశ్వరరావు (29 ) సంవత్సరాలు ఖమ్మం పోలీస్ కాలనీ రోటరీ నగర్‌కు చెందిన వ్యక్తి కాగా మరొకరు షేక్ కాజా గరీబ్ (22 ) సంవత్సరాలు బాపట్ల జిల్లా కర్లపాలెంకు చెందిన వ్యక్తి మరో దొంగ సాకిని వాసు (33) సంవత్సరాలు ఆటో డ్రైవర్ అగ్రహారం ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి ముగ్గురు గ్యాంగ్ గా ఏర్పడి పోత్కపల్లి, సుల్తానాబాద్, జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, ఖమ్మం, లక్షట్ పెట్ ,ధర్మపురి, గంగాధర, ధర్మారం, గ్రామాలలో చోరీలకు పాల్పడ్డారని గతంలో కోటేశ్వరరావు పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై జైలు శిక్ష సైతం అనుభవించి వచ్చాడని వివరించారు.

అలాగే షేక్ కాజా గతంలో గంజాయి కేసులో జైలుకు వెళ్లి శిక్ష అనుభవించారని షాకిని వాసు సైతం గతంలో దొంగ తనాలకు పాల్పడి జైలు శిక్ష అనుభ వించారని ముగ్గురు కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి లలో దొంగతనాలకు పాల్పడడంతో సీసీ పుటేజీల ఆధారంగా రామగుండం సిపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పోలీసు లు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు ముమ్మరంగా చేపట్టామని నిందితులను ముగ్గురిని అదుపులోకి తీసుకొని 10 లక్షల రూపాయల విలువ గల బంగారం నగదు పల్సర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. ఇవే కాకుండా నిందితులు తెలంగాణ తోపాటు ఆంధ్రాలో రకరకాల ల జిల్లాలలో దొంగతనాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసిపి పేర్కొన్నారు, నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పెద్దపల్లి సిఐ కృష్ణ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రీధర్ ఓంకార్ యాదవ్ అశోక్ రెడ్డి లక్ష్మ ణ్ రావు , సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ లను అభినందించారు. అనంతరం ఏఎస్ఐ తిరుపతి , రత్నాకర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కు రివార్డు లను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడి బాట ప్రారంభించిన: కలెక్టర్




**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పొలాస గ్రామంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫాంలు, నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తున్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డా. బి.జగన్ మోహన్ రెడ్డి, డిఆర్‌డివో సంపత్ రావు, డిపివో దేవరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ అధికారి, ఎమ్మార్వో, ఎంఈవో గాయత్రి దేవి, ఎస్‌హెచ్‌జి మెంబర్లు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఎ రామారావు



**ప్రజాపక్షం/బైంసా:** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన ఎంపీ ఈటెల రాజేందర్ ను హైదరాబాదు లో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కలిసి పుష్పగుచ్ఛన్ని,అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరిలో బిజెపి పాగా వేయడం సంతోషకమన్నారు.ఆయనతో పాటు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,తదితరు పాల్గొన్నారు

## విద్యార్థులసంఖ్య పెంచేందుకే బడిబాట: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నదని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్ జిల్లా నిర్మల్ మండలంలోని అక్కాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయి పాఠశాల విద్యార్థినులు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సుమారు 15 రోజుల పాటు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుని చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వినూత్నమైన సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందించడంతో పాటు విద్యా, వైజ్ఞానిక పరమైన పరిజ్ఞానాన్ని కలిగించేందకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కష్టపడాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధనలలో పలు పలు విస్లహాత్మక మార్పులు తీసుకొచ్చి వైజ్ఞానిక పరమైన నవీన పద్ధతులలో బోధన తరగతుల నిర్వహించిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయి ప్రభుత్వ పాఠశాలల నుంచే విద్యార్థులలో ఆయన నైపుణ్యాలను పెంపొందించేలా పాఠ్యాంశాల ఆధారంగా భోధనాలను కొనసాగించాలని కోరారు. పాఠశాల భవనాలలో తగిన విధంగా సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం ఇటీవలే తగిన నిధులు కూటాయించి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలతో పాటు దుస్తులు ఇతర విద్యాభ్యాసకరమైన సామాగ్రిలను ప్రభుత్వమే అందజేస్తున్నదని తెలిపారు. ఈ 15 రోజులలో ప్రభుత్వ పాఠశాలలో పెంచే విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పనితీరును పరిజ్ఞానంలోకి తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ వెంట నిర్మల్ జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, మండల విద్యాధికారి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు

వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజావాణి వంటి కార్యక్రమాలు నిర్వహించే సమయంలో సైతం త్రాగునీటి సరఫరాకు గ్లాసులను వినియోగిస్తున్నామని అన్నారు. జిల్లాలో పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు స్టీల్ బాటిల్లు అందించామని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపుల నిర్వహణలో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో విజయవంతంగా సమ్మర్ క్యాంప్ లు నిర్వసించడంలో వాలంటీర్లుగా పని చేసిన విద్యార్థులు చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా క్యాంపులను నిర్వసిస్తున్న విద్యార్థులను అభినందిస్తు ఏర్పాటు చేసిన పిల్లల సందడి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.భారత్ దేఖో బృందం ఆధ్వర్యంలో మార్చి 25 నుంచి జూన్ 6 వరకు 30 గ్రామాలలో విస్తృతంగా విద్యార్థులు వాలంటీర్లుగా పనిచేస్తూ చిన్నారులకు సమ్మర్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వాలంటీర్లుగా పనిచేసి సమ్మర్ క్యాంపులు నిర్వహించిన విద్యార్థులను సన్మానించి, ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో బృందం సభ్యులు అస్రఫాతిమా, గణేష్ గుడల, మహమ్మద్ మెహరీన్, వై.కోమల్, శ్రీవాణి, మీనాక్షి, విద్యార్థులు, వాలంటీర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యాబోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం పెద్ద బొంకూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 97 శాతం మేర విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని , ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే దిశగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వ్యక్తిగతంగా వారి అభివృద్ధికి పర్యవేక్షిస్తామని, విద్యార్థులు శారీరకంగా అభివృద్ధి చెందేందుకు పాఠశాలలో క్రీడా ప్రాంగణం అందుబాటులో ఉందని, పాఠశాలల్లో అవసరమైన ప్రయోగశాల, ఐ.ఎఫ్.పి ద్వారా డిజిటల్ విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా చేరుతున్నవిద్యార్థులకు అడ్మిషన్ ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సమత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, ఏపీఎం సంపత్, అంగన్వాడీ టీచర్స్ సుధా, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితవైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాపక్షం /సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవ సంఘం అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక శ్రీవాణి జూనియర్ పీజీ కళాశాలలో కరీంనగర్ మేడి కవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 150 మందికి డాక్టర్ల బృందం , ఎండి ఎమర్జెన్సీ ఫిజీషియన్ వేముల సత్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్టారావు చికిత్సలు నిర్వహించారు, రక్త మూత్ర పరీక్షలతో పాటు ఈసీజీ టు డికో పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మాజీ జెడ్పీటిసి అయిల రమేష్ , జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ వల్సా నీలయ్య ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన క్యాంపులో వారు మాట్లాడుతూ పద్మశాలి జిల్లా అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు మహిళలకు వైద్య సేవ అందించాలనే సంకల్పంతో క్యాంపు నిర్వహిస్తున్నామని కార్పొరేట్ స్థాయిలో అందించే వైద్యాన్ని గ్రామస్థాయికి తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు అందించాలనే సంకల్పంతోనే క్యాంపును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, బత్తుల రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర్ల లక్ష్మీ నారాయణ, అడాకు కమిటీ జిల్లా సభ్యులు పెగడ చందు, డి వి ఎస్ మూర్తి, పద్మశాలి సంఘం సభ్యులు కొండ సత్యనారాయణ, ఆడెపు అంబదాస్, పెగడ పరుశరాములు, దేవసాని లక్ష్మీ పతి, గాదాసు రవీందర్, సామల రాజేంద్ర ప్రసాద్, ఎల్లె రాజు, సుంక మహేష్, సుంక శ్రీధర్, లతోపాటు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల తనిఖీ...



**ప్రజాపక్షం/కుంటాల:** మండలంలోని కల్లూరు గ్రామంలో టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం విత్తన దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.డీలర్లు విత్తనాలను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.విత్తనాల బ్యాగులను,రశీదులను పరిశీలించారు.రైతులు విత్తనాలు నాటిన తర్వాత ఆ బ్యాగులను,రశీదులను భద్రపరుచు కోవాలని సూచించారు.విత్తనాలను అధిక ధరలకు విక్రయించి నట్లయితే,నకిలి హెచ్ టి కాటన్ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే డీలర్లపై కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తనాల కొనుగోలు సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు బుక్కులను,స్టాక్ రిజిస్టర్స్,ఇన్వాయిస్ సంబంధిత డాక్యుమెంట్స్ పరిశీలించారు. మండలంలోని విట్టాపూర్ గ్రామంలో ఏఈఓ గణేష్ రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏడిఏ విద్యాసాగర్,టీఎస్,సీడ్స్ మేనేజర అతుల్ కుమార్ జైన్,టెక్నికల్ ఏవో వినోద్,కుంటాల మండల ఏవో సోమలింగారెడ్డి,తదితరులు ఉన్నారు.

## కాజేసిన పంచాయుతీ నిధులపై విచారణ..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నర్సాపూర్ జి మండలంలోని చాక్‌పల్లి గ్రామపంచాయతీలో గురువారం రోజు ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కి వచ్చిన నిధులు కాజేశారని ఓ సామాజిక కార్యకర్త ఫిర్యాదు చేయడంతో నిర్మల్ జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు నిర్మల్ జడ్పి సీఈఓ బైంసా మండల ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ని నియమించారు.దాదాపు మూడు గంటలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపిన అధికారులు చాక్‌పల్లి గ్రామ పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకుని భద్రపరిచి జడ్పి సీఈఓ కార్యాలయానికి తీసుకెళ్లారు.ఈ విచారణకు ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్ హాజరు కావాల్సి ఉండగా,హాజరు కాకపోవడం ముందస్తు సెలవు పై వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ విచారణలో మండల ఎంపీడీవో పుష్పలత,సీనియర్ అసిస్టెంట అనంత విశ్వేశ్వర్ గతంలో కార్యదర్శిగా పనిచేసిన బి.నారాయణ గ్రామ పంచాయతీ చాక్ పల్లి గ్రామ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడురంగుల 'హుజూరాబాద్'

ప్రధానపార్టీలన్నీ 'అధికారమే' అక్కడ
ఎంపిగా ఈటెల గెలుపుతో ఊపు
అధికార కాంగ్రెస్‌దే హవా
బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా కౌశిక్ మార్క్





ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత సైతం తెలంగాణలో హుజూరాబాద్ వైపే ప్రజలు, ప్రజాప్రతినిధుల చూపు నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రణవ్ హవానే కొనసాగుతోంది. ఆయనే అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని స్పష్టమవుతోంది. మరో వైపు ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి తన మార్క్‌ను చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. తాజాగా ఎంపి ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి భారీ మెజార్టీతో ఈటెల రాజేందర్ గెలవడంతో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆయన వర్గంసంబరాల్లో మునిగితేలుతోంది. ఈక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలో మూడుపార్టీల జెండాలు అధికారమేలుతోంది. అధికార, అనధికారికంగా ప్రధాన పార్టీలలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లు హుజూరాబాద్ నియోజకవర్గంలో తమప్రాబల్యాన్ని చాటుకుంటున్నాయి. ఈ మూడు పార్టీల నేతలందరూ ఇక్కడ అధికారికంగానే రాజ్యమేలుతున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ దృష్టి సారించిన విషయం తెలిసిందే.. ఈటల రాజేందర్ బిఆర్ఎస్‌ను వీడడంతో అక్కడ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. కెసిఆర్‌నే సవాల్ చేస్తూ ఈటల బిజెపిలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలైనప్పటికీ వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆ తర్వాత హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ కోటను బద్దలు కొట్టిన తదుపరి అక్కడి రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి వొడితెల ప్రణవ్, బిఆర్ఎస్ నుంచి పాడి కౌశిక్‌రెడ్డి బరిలో నిలవగా అనూహ్యంగా పాడి కౌశిక్‌రెడ్డి గెలుపొందారు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఒడితెల ప్రణవ్ గట్టి పోటీనిచ్చారు. మంచి ఓటు బ్యాంకు సంపాదించి ఓడిపోయినప్పటికీ ప్రజల్లో, కార్యకర్తల్లోనే ఉంటూ తనదైన శైలిలో ముందుకు పోతున్నారు. ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వంతో ఒప్పించి పరిష్కరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో హుజురాబాద్‌లో అనధికార ఎమ్మెల్యేగా ప్రణవ్ కొనసాగుతున్నారు. ప్రజలు ఆయన వద్దకే వెళ్లి సమస్యలు చెప్పుకుంటూ పరిష్కరించుకుంటున్నారు.హుజురాబాద్‌లో ఈటల ప్రాబల్యం తగ్గినట్లేనని నిరుత్సాహపడ్డ కార్యకర్తలకు తాజాగా బిజెపి నుంచి ఎంపిగా గెలవడంతో సంబరాల్లో మునిగితేలుతున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంపై ఈటల రాజేందర్ అభిమానం ఎప్పటికీ చాటుకుంటానని చెప్పుకుంటూ వస్తున్నారు. ఇప్పటికీ ఇక్కడి ప్రజలకు ఆరోగ్యసమస్యలైనా, ఆపద ఉంటే ఆదుకుంటూనే ఉన్నారు. ఈటలను అభిమానించే ప్రజలు తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఎంపిగా గెలిచారంటూ సంబరాలు చేసుకుంటున్నారు. బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి తన ప్రాబల్యాన్ని చాటుకుంటున్నారు. అయితే తాను ఇక్కడ ఒంటరివాడే. కాగా హుజూరాబాద్ నియోజకవర్గంలో మూడు పార్టీల వర్గీయులు, అభిమానులు తాము అధికారంలోనే ఉన్నామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మూడు పార్టీలలో ఎవరికి వారే అధికార దర్పాన్ని చూపిస్తుండడం కొసమెరుపు.

**ఈటలకు కేంద్ర మంత్రి పదవి!!** అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరిలో పార్లమెంటు సభ్యుడిగా భారీ మెజార్టీతో గెలిచిన ఈటల రాజేందర్‌రావుకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఎన్నో అవమానాలకు గురైన ఈటల రాజేందర్‌రావు తిరిగి పదవిని సంపాదించుకున్నారు. కెసిఆర్‌ను టార్గెట్ చేస్తూ ప్రజాసమస్యలపై నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను పరిష్కరించాలంటూ ప్రజలతో కలిసి పోరాడుతున్నారు. బిజెపిలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించి తనదైన శైలిలో ముందుకెళ్లారు. ఆయనను ఎదగనివ్వకుండా ఏదో ఒక చిక్కుల్లో పడేసేలా వ్యవహరించినప్పటికీ తట్టుకున్నారు. తాజాగా ఎంపిగా గెలిచిన ఆయనకు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్రమంత్రి పదవి వచ్చే అవకాశమున్నట్లు తెలిసింది. తెలంగాణ నుంచి బండి సంజయ్‌తో పాటు ఈటల రాజేందర్‌కూ అవకాశముందని చర్చ జరుగుతోంది.

## చంద్రరాజేశ్వర్‌రావు చిరస్మరణీయుడు

సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా



ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : దేశంలో భూపోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు జీవనోపాధి కల్పించిన చంద్ర రాజేశ్వర్‌రావు చిరస్మరణీయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతిని గురువారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడారు. జమిందారీ కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడైన తన యావదాస్తిని పేదలకు పంచిన మహోన్నతుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాంది పలికారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, నాయకులు బత్తుల సురేష్, జహీర్, గుత్తుల శ్రీను, ఇర్ఫాన్, యాకూబ్, ఫ్యాన్సింగ్, సోమయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చరితార్థుడు సిఆర్ : భాగం



ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు(సిఆర్) చరితార్థుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. చంద్ర రాజేశ్వర్‌రావు జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర పోషించిన సిఆర్ ఉద్యమ చీలిక సమయంలో సిపిఐకి దన్నుగా నిలిచారని, జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. దేశ వ్యాప్తంగా పేద ప్రజలకు భూమి దక్కాలని చారిత్రాత్మక భూపోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన ఆశయసాధనకు పునరంకితం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్‌రావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లి ఏసు, ఇటికాల రామకృష్ణ, మేకల రవి పాల్గొన్నారు.

## సమసమాజం కోసం ఉద్యమించిన నేత

నేదునూరి జ్యోతి, బిక్షపతి



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : భూస్వామ్య దోపిడి వ్యవస్థకు వ్యతిరేఖంగా దున్నేవానికే భూమి దక్కాలని సమసమాజం కోసం ఉద్యమించిన గొప్ప నాయకులు చంద్ర రాజేశ్వర్‌రావు అని సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. గురువారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో చంద్ర రాజేశ్వర్‌రావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిక్షపతి, జ్యోతి మాట్లాడుతూ వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేఖంగా పేద ప్రజలను కూడగట్టి దున్నేవాడికే భూమి అన్న నినాదంతో వందల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిన ప్రముఖులలో చంద్ర రాజేశ్వర్‌రావు ఒకరన్నారు. అంతరాలు లేని సమాజం కోసం, అంటరానితనానికి వ్యతిరేకగా సహపంక్తి బోజనాలు పెట్టించి అందరూ సమానమేనని చాటారని, దేశ శాంతి కోసం కుల, మతాలకు అతీతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారన్నారు. ఆయన ఆశయసాధన కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి,కర్రె లక్ష్మ ణ్, జక్కు రాజుగౌడ్, కామెర వెంకటరమణ, బాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి పాల్గొన్నారు.

## చంద్రరాజేశ్వర్‌రావుకు జోహార్లు



ప్రజాపక్షం/నిర్మల్ /అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, సిపిఐ జాతీయ నేత చంద్ర రాజేశ్వరరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజేశ్వర్ రావు చిత్రపటానికి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర రాజేశ్వర్‌రావు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు నళినిరెడ్డి, సభ్యులు కుంటాల రాములు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాటాలకు ఆద్యుడు



ప్రజాపక్షం/నల్లగొండ : నిరుపేదలకు భూమి దక్కాలని భూపోరాటాలకు శ్రీకారం చుట్టిన చంద్ర రాజేశ్వర్‌రావు ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. చంద్ర రాజేశ్వర్‌రావు జయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద వర్గాల కోసం అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మిక, రైతాంగ ఉద్యమాలను నిర్వహించిన గొప్ప కమ్యూనిస్టు యోధులు రాజేశ్వర్‌రావు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, విశ్వనాధుల లెనిన్, ముండ్ల ముత్యాలు, సుజాత, మదార్, యూసూఫ్ తదితరులున్నారు.

## అమరులస్ఫూర్తితో ప్రజాపోరాటాలు

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



ప్రజాపక్షం/ఖమ్మం : అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం దారేడు గ్రామానికి చెందిన సిపిఐ నేత మోహినుద్దీన్ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ మోహినుద్దీన్ జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన సేవలు అజరామరమన్నారు. దారెడు గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావడానికి కృషి చేసిన వారిలో మోహినుద్దీన్ ఒకరన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, సీనియర్ నాయకులు వెంకటరామనర్సయ్య, నువ్వుల మోహన్‌రావు, వేముల రాధాకృష్ణ, ఎంపిటిసి కాళంగి మోహన్‌రావు, గద్దల వెంకటేశ్వర్లు, బత్తిన సీతారాములు, మాజీ సర్పంచ్ సంగయ్య, ఎస్‌కె నూర్‌షా, వెంకన్న, జిలానీ పాల్గొన్నారు.

## అర్హులైనవారికి రేషన్‌కార్డులు మంజూరు చేయండి : సిపిఐ



ప్రజాపక్షం/ఆలేరు : అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా నాయకుడు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కనకయ్య, నాయకులు ఆంజనేయులు, పరశురాములు, కిష్టయ్య, పూలమ్మ, ఆంజనేయులు, నాగమణి, బాలమణి, యాదగిరి పాల్గొన్నారు.

## ఆలేరు ప్రజల రుణం తీర్చుకుంటా

పాలకుడిగా కాదు.. సేవకుడిగా పని చేస్తా : బీర్ల
అయిలన్న జన్మదిన వేడుకలకు హాజరైన రాజన్న
పార్టీ శ్రేణుల రక్తదాన శిబిరం
అంబరాన్ని అంటిన జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/యాదాద్రిప్రతినిధి : రాజకీయ జన్మ ప్రసాదించి సేవచేసే భాగ్యం కలిగించిన ఆలేరు ప్రజల రుణాన్ని లక్ష్మీ నరసింహుడి దైవ సాక్షిగా తీర్చుకుంటానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పాలకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు. గురువారం యాదగిరిగుట్ట బీర్ల నివాసంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మ దిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో అయిలయ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ గద్దర్ తన ఆట పాటలతో అలరించారు. నల్లగొండ గద్దర్ నర్సారెడ్డి పాటలకు అనుగుణంగా జన్మదిన వేడుకలకు హాజరైన కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఆలేరు నియోజకవర్గవ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు యాదగిరిగుట్టకు తరలిరావడంతో బీర్ల నివాసం కిక్కిరిసిపోయింది. ఈసందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని వెల్లడించారు. పేద ప్రజలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు బీర్ల ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఆలేరును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేంత వరకు విశ్రమించనని చెప్పారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. తన జీవితం ఆలేరు ప్రజలకు అంకితం అని ఈ సందర్భంగా తెలిపారు.

### ప్రజల గుండెల్లో బీర్ల : కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ఆలేరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో బీర్ల అయిలయ్య తన సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గుడి కట్టుకున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కరోనా విపత్కర సమయంలో పేదలకు ఆపద్బాంధవుడిగా ఆదుకున్నాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు సేవకుడిగా పనిచేసినందునే గత ఎన్నికల్లో 50వేల ఓట్ల మెజార్టీతో ప్రజలు అయిలయ్యను ఎన్నుకొని శాసనసభకు పంపించారని వెల్లడించారు. ఆలేరు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళుతున్న అయిలయ్యకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టు శాలువ కప్పి పుష్ప గుచ్ఛం అందించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

### సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మ దినోత్సవ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగా సేవ చేయాలని సూచించారు. లక్ష్మీ నరసింహుడి ఆశీస్సులు, దీవెనలతో ప్రజాసేవలో రాణించాలన్నారు. రహదారుల భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లే ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మ ణ్ తదితరులు ఫోన్ చేసి అయిలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### నరసన్న సన్నిధిలో అయిలన్న ప్రత్యేక పూజలు..

జన్మదినోత్సవ సందర్భంగా బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు, వారికి వేదపండితులు స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, చిత్రపటం, లడ్డు ప్రసా దం అందజేసి, ఆశీర్వచనం చేశారు. బీర్ల నివాసం నుంచి కొండ పైకి ర్యాలీగా చేరుకున్న అయిలయ్యకు ఆలయ ఈవో భాస్కర్‌రావు స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఒయు జెఏసి విద్యార్థినేత లోకేష్‌కుమార్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, రేవంత్ సైన్యం వ్యవస్థాపకులు మహమ్మద్ నజీర్, ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు దుంబాల వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, ఇంజ నరేష్, బుడిగె పెంటయ్య, బత్తిని ఉప్పలయ్య, నీలం పద్మ, జనగామ ఉపేందర్‌రెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి, చాడ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్ఎఫ్ డిమాండ్



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఉన్న ఫీజులు నియంత్రించాలని, అనుమతిలేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. గురువారం ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ విద్యాధికారి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగేం మధు, జెరిపోతుల జనార్దన్‌లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి పర్చాలన్నారు. ఆ దిశగా అధికారులు కృషిచేసి, ప్రైవేటు కళాశాలలు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు ఆధునిక టెక్నాలజీ అనుగుణంగా కంప్యూటర్లు లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాలను పట్టించుకోకుండా నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, చట్ల సమ్మయ్య పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్ఐడబ్ల్యు పోరాటాలతోనే మహిళా రిజర్వేషన్లు




మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ

ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెర్వు) : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకరావడంలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) కృషి మరువలేనిదని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జాతీయ సమితి పిలుపు మేరకు ఎన్ఎఫ్ఐడబ్ల్యు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కంచర్ల కామేశ్వరమ్మ, భరతమ్మలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోటీశ్వరులసభ!

(మొదటి పేజీ తరువాయి)

రూ. 10 కోట్ల మధ్య ఉంది. 32 శాతం మంది కోటి నుంచి 5 కోట్ల రూపాయల మధ్య ఆస్తులు కలిగి ఉన్నారు. విజయం సాధించిన వారిలో కేవలం ఒక శాతం మందికి మాత్రమే రూ. 20 లక్షల లోపు ఆస్తులు ఉన్నాయి. కాగా, ప్రధాన పార్టీల్లో బిలియనీర్ల సంఖ్య ఎక్కువగా ఉందని ఎడిఆర్ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తుల విలువ రూ. 442.26 కోట్లతో టిడిపి అగ్రస్థానంలో ఉంది. బిజెపి సభ్యుల సగటు ఆస్తులు రూ. 50.04 కోట్లు, కాంగ్రెస్ సభ్యుల సగటు ఆస్తు రూ. 22.93 కోట్లు. ఇక టిఎంసి (రూ.17.98 కోట్లు), సమాజ్‌వాది పార్టీ (రూ.15.24 కోట్లు) కూడా సగటు ఆస్తుల అంశంలో మెరుగ్గా ఉన్నయి. ధనవంతుల జాబితాలో, రూ. 5,705 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నియోజకవర్గం నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి చంద్రశేఖర్ పెమ్మసాని అగ్రస్థానంలో ఉండగా, తెలంగాణలోని చేవెళ్ల నుంచి విజయం సాధించిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొత్తం రూ.4,568 కోట్ల ఆస్తులతో రెండు, హర్యానాలోని కురుక్షేత్ర నుంచి బిజెపి అభ్యర్థి నవీన్ జిందాల్ రూ. 1,241 కోట్ల ఆస్తులతో మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. ఇలావుంటే, కొంత మంది సభ్యుల ఆస్తులు చాలా తక్కువగా కనిపిస్తోంది. పురూలియా నుంచి ఎన్నికైన బిజెపి అభ్యర్థి జ్యోతిర్మయ్ సింగ్ మహతో మొత్తం ఆస్తులు కేవలం రూ. 5 లక్షలు మాత్రమే. పశ్చిమ బెంగాల్‌లోని ఆరంబాగ్ నుంచి విజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి మిటాలి బ్యాగ్ ఆస్తుల విలువ రూ.7 లక్షలు. ఉత్తరప్రదేశ్‌లోని మచిలీషర్ సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి ప్రియా సరోజ్‌కు 11 లక్షల రూపాయల విలువైన ఆస్తులున్నాయి. ఇక అప్పులను కూడా ఎడిఆర్ తన ప్రస్తావించింది. అత్యధిక ఆస్తులు ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్‌కు రూ.1,038 కోట్లకు పైగా అప్పులు ఉన్నాయి. తమిళనాడులోని అరక్కోణం నుంచి ఎన్నికైన డిఎంకె అభ్యర్థి జగత్రాచకన్‌కు రూ.649 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుకు చెందిన టిడిపి అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి వేమిరెడ్డికి రూ.197 కోట్ల అప్పులు ఉన్నాయి.

**105 మంది విద్యార్హత 12 లోపే..**

ఎన్నికల సంస్కరణ సంస్థ, అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) నివేదికను అనుసరించి, ఈసారి లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యుల్లో 105 మంది (19 శాతం మంది) విద్యార్హత 12 లేదా ప్లస్ 2లోపే ఉంది. కనిష్టంగా 5వ తరగతి, గరిష్టంగా 12వ తరగతి ఉత్తీర్ణులయ్యారు. 420 మంది సభ్యులు (77 శాతం మంది) కనీసం గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 18వ లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల్లో 17 మంది డిప్లమా హోల్డర్లుకాగా, ఒకరికి కేవలం నామమాత్రపు అక్షరాస్యత ఉంది. ఎన్నికల అఫిడవిట్స్‌లో తాము నిరక్షరాస్యులుగా పేర్కొన్న 121మంది అభ్యర్థులు ఓడిపోయారు. 5వ తరగతి వరకు చెదివిన ఇద్దరు గెలుపొందగా, నలుగురు ఎనిమిదో తరగతి పాసయ్యారు. 34 మంది అభ్యర్థులు 10వ తరగతి వరకు, 65 మంది 12వ తరగతి వరకు చదువుకున్నట్లు అఫిడవిట్స్‌లో ప్రకటించారు. మేధావుల బృందం 'పిఆర్‌ఎస్' లెజిస్లేటివ్ రీసెర్చ్ విశ్లేషణ ప్రకారం 543 మంది ఎంపిలలో ఎక్కువ మంది వృత్తి వ్యవసాయం. కొందరు సామాజిక కార్యకలాపాల్లో ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి 91 శాతం మంది, మధ్యప్రదేశ్ నుంచి 72 శాతం, గుజరాత్ నుంచి 65 శాతం మంది ఎంపిలు వ్యవసాయాన్ని తమ వృత్తుల్లో ఒకటిగా తెలిపారు. కాగా, ఎన్నికైన అభ్యర్థుల్లో 7 శాతం మంది న్యాయవాదులు, 4 శాతం మంది వైద్య నిపుణులు ఉన్నారు. ఒకటో లోక్‌సభ నుంచి 11వ (1996–98) లోక్‌సభ వరకూ అండర్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సభ్యుల నిష్పత్తి క్రమంగా పెరిగింది. ఆ తర్వాత కళాశాల విద్యలేని ఎంపిల నిష్పత్తి కూడా పెరుగుతూవచ్చింది. పిఆర్‌ఎస్ నివేదిక ప్రకారం, ఈ సంఖ్య 17వ లోక్సభలో 27 శాతం నుండి 18వ లోక్సభలో 22 శాతానికి తగ్గింది. 18వ లోక్‌సభలో 5 శాతం మంది ఎంపిలకు డాక్టరేట్ ఉంది. వారిలో ముగ్గురు మహిళలు కావడం గమనార్హం. ఈసారి పోటీపడిన 8,390 మంది అభ్యర్థుల్లో 121 మంది అభ్యర్థులు తాము నిరక్షరాస్యులమని, 359 మంది అభ్యర్థులు 5వ తరగతి వరకు చదువుకున్నామని ప్రకటించారు. అధికారిక సమాచారం ప్రకారం, 647 మంది అభ్యర్థులు తమ విద్యా స్థాయిని 8వ తరగతిగా పేర్కొన్నారు.

## ప్రత్యేక హోదా ఇస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేస్తారా? బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆయన మిత్రపక్షం జెడి(యు) అధినేత నితిశ్ కుమార్ పదేళ్ళ క్రితం చేసిన డిమాండ్‌ను నెరవేరుస్తారా? అని అన్నారు. ఈ డిమాండ్లపై ప్రధాని ఎందుకు మౌనాన్ని వీడడం లేదని అన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్, నితిశ్‌కుమార్‌లతో కూడిన మహాఘట్‌బందన్ ప్రభుత్వం కుల గణన నిర్వహించిందని, అదే తరహాలో జాతీయ స్థాయిలో కుల గణన నిర్వహించాలని తాము చేసిన డిమాండ్‌కు నితిశ్ కుమార్ కూడా మద్దతు ఇచ్చారని గుర్తు ఇచ్చారు. బిహార్ తరహాలో దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని ప్రధాని హామీ ఇస్తారా అని జై రామ్ రమేశ్ ప్రశ్నించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State,
Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

సిఎంకు దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి నాయకులు విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్ : గోరక్ష చట్టాలను అమలు చేయాలని దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి నాయకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డిని గురువారం పలువురు దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు.

## సమస్యలపై ఉద్యోగుల ఫిర్యాదులకు ప్రభుత్వ వెబ్‌సైట్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉద్యోగులకు సంబంధించిన జివో 317, 46 సమస్యల పరిష్కానికి ప్రభుత్వం "జివో 317, 46 ఇష్యూస్. తెలంగాణ. జిఒవి.ఇన్" (GO317and46issues.telangana.gov.in) పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసింది. ఉద్యోగుల ద్వారా అందిన ఫిర్యాదులు, సమస్యలను తెలుసుకుని, నిబంధనల మేరకు వాటికి సంబంధింధించిన జాబితాను రూపొందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు సర్క్యూలర్‌ను జారీ చేశారు. జివో 317,46 సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రుల నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన పలు అంశాలపై చర్చించిన సబ్ కమిటీ వెబ్‌సైట్ ఏర్పాటు చేసి, ఉద్యోగుల నుంచి ఫిర్యాదులను, విజ్ఞప్తులను స్వీకరించాలని నిర్ణయించింది. ఈ వెబ్‌సైట్ ద్వారా ఉద్యోగుల నుంచి ఫిర్యాదులను స్వీకరించనుంది.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తిచేయండి : డిఇఒ



ప్రజాపక్షం/షాద్‌నగర్: అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, అమ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు మాట్లాడుతూ జూన్12వ తేది నుండి ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయని, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తాగునీటి సరఫరా, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేయించేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు రసూల్, లక్ష్మణ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో




ప్రజాపక్షం/యాచారం : బడి ఈడు పిల్లలందరికి ప్రతిఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీ అన్నారు. గురువారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటను ప్రారంభించారు. ఈ సంధర్బంగా హెచ్ఎం మాట్లాడుతూ బడికి దూరంగా ఉన్న పిల్లలు బడి మధ్యలో వదిలేసిన వారందరు బడిలో చేరాలన్నారు. గ్రామంలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. పిల్లల బంగారు భవిషత్తకు తల్లిదండ్రులు పునాదులు వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉంటుందన్నారు. బడిబాటలో అందరు బడిలో చేరాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/షాద్‌నగర్: ఫరూక్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 2007–2008బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అనాటి ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పాఠశాల సమయంలో చిన్ననాటి గుర్తులను నెరు వేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు శ్రమశిక్షణతో విద్య నేర్పించారని, దాంతోనే తమ జీవితాల్లో వెలుగులు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా ఆర్థిక సహాయం చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. 16ఏళ్ల తరువాత ఇంతమంది విద్యార్థులు ఒక చోట కలుసుకొని అనాటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గర్వంగా ఉందన్నారు.

## సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య : ఎంఇఒ



ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఫరూఖ్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాయికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఎంఇఓ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థిని, విద్యార్థులను, చిన్నారులను సర్కారు బడుల్లో చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఉచితంగా విద్యను అందించడంతోపాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను సైతం విద్యార్థులకు ఉచితంగా అందిస్తుందని, ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించి ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడి టీచర్లు మమత, సుజాత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు యశోదమ్మ, ఎంపిడిఓ బన్సీలాల్, చింతకాయల వెంకటేష్, మాచగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నీట్‌లో ర్యాంక్ సాధించిన లక్ష్మీప్రియ



ప్రజాపక్షం/షాద్‌నగర్: ఆల్ ఇండియా నిట్‌లో 6650 ర్యాంక్ సాధించిన విద్యార్థినీ లక్ష్మీప్రియను స్థానిక నేతలు సన్మానించారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన మల్చాలం మురళి మేఘనల కుమార్తె లక్ష్మీ ప్రియను గురువారం స్థానిక నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు సత్కరించారు. ఆల్ ఇండియా నీట్ మెడిసిన్‌లో 6650ర్యాంక్ సాధించడం అభినందనీయమని, రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలో సీటు సాధించ డటం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ప్యాట అశోక్, వంశీకృష్ణ, విజయ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, కిషోర్‌రెడ్డి, కరుణాకర్ ఉన్నారు.

# పారదర్శకంగా 'గ్రూప్–1' నిర్వహణకు చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రూప్–1ప్రిలిమినరీ పరీక్షలను పూర్తి పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అదేశించారు. ఈ నెల 9న నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అదేవిధంగా రాష్ట్రంలో విత్తనాలు, ఎరువుల సరఫరా, మిషన్ భగీరథ, గ్రామాల్లో ఇంటింటి సర్వే, జిల్లాల్లో పాఠశాలలకు స్కూల్ యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై సైతం జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గ్రూప్1 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరిస్థితిని నిశితంగా పరిశీలించేందుకు జిల్లావ్యాప్తంగా పోలీసు, ఇతర అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు గ్రూప్– ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లకు సంబంధించి పూర్తి వివరాలన్ను టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి సిఎస్‌కు వివరించారు. రాష్ట్రంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి శాంతికుమారికి తెలిపారు. 31 జిల్లాల్లోని 897 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న ఈ పరీక్షలకు 4.03లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్లతో పాటు ఒక పోలీసు ఉన్నతాధికారిని కూడా నోడల్ ఆఫీసర్ గా నియమించినట్లు చెప్పారు. ప్రతి 20 కేంద్రాలకు ఒక రీజినల్ కోఆర్డనేటర్ను కూడా నియమించినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఏదైనా సమస్య తలెత్తితే తగినసంఖ్యలో బయోమెట్రిక్ పరికరాలను కూడా అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా కలెక్టర్లకు కూడా పరీక్షల ఏర్పాట్లపై తగు ఆదేశాలు జారీ చేశామని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయిందని సిఎస్‌కు టిజిపిఎస్‌సి ఛైర్మన్ మహేందర్‌రెడ్డి వివరించారు.

### కలెక్టర్లను అభినందించిన సిఎస్

బ్లాక్ మార్కెటింగ్, విత్తనాల నిల్వలను అరికట్టడంలో సమర్థవంతమైన చర్యలు తీసుకున్న జిల్లాల కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ప్రత్యేకంగా అభినందించారు, రాబోయే మూడు వారాల పాటు ఇదే నిఘా కొనసాగించాలని సూచించారు. రాష్ట్రంలో సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్యాక్ చేసిన విత్తనాలను కొనుగోలు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు సీజన్ ముగిసే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను భద్ర పరుచుకునేలా చూడాలని తద్వారా అవసరమైతే నష్ట పరిహారం క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని సిఎస్ సూచించారు. కేంద్ర గోడౌన్ల నుంచి మండల స్థాయి వరకు ఎరువుల తరలింపును పర్యవేక్షించి సక్రమంగా అందేలా చూడాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, దుకాణాల్లో నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె కోరారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి నాల్లా కనెక్షన్ ఉందా లేదా అనే విషయాన్ని నిర్ణీత గడువులోగా సర్వే చేయించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు ప్రారంభించే నాటికి ఒక జత స్కూల్ యూనిఫాం విద్యార్థులకు అందేలా చూడాలని కలెక్టర్లకు సిఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖకార్యదర్శి రఘునందన్‌రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ దివ్య, టిజిపిఎస్‌సి కార్యదర్శి నవీన్ నికోలస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. డీజీపీ రవి గుప్తా, ఇతర పోలీసు అధికారులు పోలీస్ అకాడమీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం : రోనాల్డ్‌రోస్



ప్రజాపక్షం/హైదరాబాద్ : మై జిహెచ్ఎంసి యాప్, జిహెచ్ఎంసి వెబ్ సైట్, దయల్ 100, కాల్ సెంటర్‌లకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు. జిహెచ్ఎంసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిహెచ్ఎంసికి సంబంధించి వివిధ సమస్యలపై ఆన్‌లైన్‌లో వచ్చిన ఫిర్యాదులు, పెండింగ్‌లో ఉన్న వాటిపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఉన్నతాధికారులు కె.శ్రీవాత్సవ, స్నేహశబరిష్, ఈఎస్‌సి జియోఉద్దీన్, చీఫ్ ఇంజనీర్ దేవానంద్, అదనపు కమిషనర్‌లు రవి కిరణ్, ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ యాదగిరిరావు, సత్యనారాయణ, నళిని పద్మావతి, మంగతాయారు, సునంద, చీఫ్ సిటీప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, ఓఎస్‌డి అనురాధ పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు

త్రిసభ్య కమిటీ సభ్యులు హామీ




ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ టిజివో, టిఎన్‌జివో ఉద్యోగులకు హామీనిచ్చారు. త్వరలోనే ముఖ్యమంత్రితో టిజివో, టిఎన్‌జివో, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించేలా చూస్తామని తెలిపారు. హైదరాబాద్ లోని టిజెఎస్ కార్యాలయంలో డాక్టర్ చిన్నారెడ్డి, కోదండరామ్‌తో టిజివో,టిఎన్‌జివో ప్రతినిధుల గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారులు, టీ ఎన్ జీ వో లు ఎదుర్కొంటున్న సమస్యలనుటిజివో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టిఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్ ఉద్యోగుల సమస్యలను త్రిసభ్య కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, కోదండరామ్‌కు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తారని వారు తెలిపారు. సమావేశంలో టిజివో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టిఎన్‌జివో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.


### సమస్యలను పరిష్కరించండి : ప్రధాన కార్యదర్శికి వినతి

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ నేతృత్వంలో టిజివో, టిఎన్‌జివో ప్రతినిధులు హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల పెండింగ్ డిఎ,హెల్త్‌కార్డులు, 317 జివో, సిపిఎస్ రద్దు, ఎపిలో పనిచేస్తున్న 144మంది ఉద్యోగులను తిరిగి ఎపికి తీసుకురావడం, గచ్చిబౌలి ఇండ్ల స్థలా లు, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మంజూరు, నూతన జిల్లాలకు అదనపు క్యాడర్ స్ట్రెంత్ మంజూరు తదితర సమస్యలను వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నరహరి రావు,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, డ్రైవర్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# 'దోస్త్'లో 76,290 సీట్ల కేటాయింపు

ఈనెల 12లోపు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు ఛాన్స్

18వ తేదీన రెండవ విడత సీట్ల కేటాయింపు




ప్రజాపక్షం/హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడతలో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కళాశాలల్లో 76,290 విద్యార్థులకు సీట్లను కేటాయించారు. రెండవ విడతలో ఈ నెల 14 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఈ నెల 18వ తేదీన సీట్ల కేటాయించనున్నారు. దోస్త్ మొదటి దశలో కేటాయించిన సీట్లను దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, ఉన్నతావిద్యామండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ వి. వెంకట రమణ,ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ తో కలిసి విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం విడుదల చేశారు. దోస్త్ మొదటి దశలో 1,04,784 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 81,769 మంది వెబ్‌ఆప్షన్ ఇచ్చారు. తక్కువ చాయిస్ ఇవ్వడంతో 5479 మంది సీట్లను పొందలేకపోయారు. రెండవ, ఇతర ప్రాధాన్యతలో 21,166 మంది సీట్లను పొందారు. సీట్లను పొందిన విద్యార్థులు ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు రూ.500 లేదా రూ. 1000 లనుచెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వాలని సూచించింది. సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వని వారికి సీట్ల కేటాయింపును రద్దు చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 76,290 సీట్లను కేటాయించగా, ఇందులో ఆర్ట్స్ గ్రూపుల్లో 7,766(10.18 శాతం), కామర్స్ గ్రూపుల్లో 28,655(37.56 శాతం), లైఫ్ సైన్సెస్ గ్రూపుల్లో 15,301(20.06 శాతం), ఫిజికల్ సైన్సెస్ గ్రూపుల్లో 14,964(19.61 శాతం), డేటా సైన్స్ గ్రూపుల్లో 2,502(3.28 శాతం),డి ఫార్మసీ గ్రూపుల్లో 90(0.12 శాతం), ఇతర గ్రూపుల్లో 7,012(9.19 శాతం) విద్యార్థులు సీట్లు పొందారు. కాగా మొత్తం సీట్ల కేటాయింపులో ఇంగ్లీష్ మీడియంలో 72,431 సీట్లు, తెలుగు మీడియంలో 3,341 మంది, హిందీ మీడియంలో 5, ఉర్దూ మీడియంలో 540 కేటాయించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,066 డిగ్రీ కళాశాలలో 4,49,449 సీట్లు ఉన్నాయి. ఇందులో 135 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు,86 రెసిడెన్షియల్,డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. గతంలో 3,89,049 సీట్లు ఉంటే, 2.05 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ఏడాది నాలుగు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో ప్రవేశపెట్టిన సెక్టార్ స్కిల్ కోర్సులను పలు కాలేజీల్లో విస్తరించారు. ఈ ఏడాది జూలై 8 నుంచి ఫస్టియర్ క్లాసులు ప్రారంభమవుతాయి

## కబేళాకు తరలుతున్న ఆవుల పట్టివేత

ప్రజాపక్షం/యాచారం : యాచారం మండలం నుండి అక్రమంగా కబేళాకు తరలుతున్న పశువులను పట్టుకున్నట్లు యాచారం సిఐ శంకర్‌కుమార్, ఎస్ఐ వెంకట్‌నారాయణ తెలిపారు. ఈ సంఘటనకు సంబధించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశువుల వ్యాపారులు రమేష్, నరేందర్ నల్గొండ జిల్లా మల్లేపల్లి మండల కేంద్రం నుండి మాల్ మీదుగా హైద్రాబాద్‌కు పశువులను తరలించడానికి వస్తున్న వాహనాన్ని మాల్ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. టిఎస్ 05 జెడి 1506 నంబర్ గల డిసిఎంలో 11 అవులు, 3 లేగదూడాలను తరలిస్తుండడంతో పట్టుకున్నామన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా పశువులను తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. డిసిఎం డ్రైవర్ శివతో, వ్యాపారులు రమేష్, నరేందర్‌లపై కేసు నమోదు చేశామన్నారు. పశువులను శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని గోశాలలో వది లేశామన్నారు. అనుమతి లేకుండా పశువుల అక్రమ రవాణ చేపడితే కఠిన చర్యలుంటాయన్నారు. 17వరకు చెక్‌పోస్టు వద్ద తనిఖీలుంటాయన్నారు.ఈ విషయాన్ని వ్యాపారులు అర్థం చేసుకోవాలన్నారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/హయత్‌నగర్ : జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజాసమస్యలను త్వరితగతిన పూర్తి చేసినందుకు కృషిచేయాలని మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం మన్సూరాబాద్ డివిజన్‌లో పర్యటించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, పద్మారావు, రాజశేఖర్, జైపాల్‌రెడ్డి, నర్సింహ్మాచ జవాన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాపక్షం/ నార్సింగి : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ వింగ్ ట్రాఫిక్ నిబంధనలపై నార్సింగి టీ గ్రిల్ జంక్షన్ వద్ద రోడ్ సేఫ్టీ అవేర్నెస్ గురువారం నార్సింగి ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ గౌడ్, ఈవెంట్ కోఆర్డినేటర్ కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ సభ్యులు నితా వద్దేరి, దిలీప్ కక్కడ్, రాజశేఖర్‌రెడ్డి, నోయెల్ జయకర్, శ్రీనివాస్ గోరితి, మహేష్ కుమార్, నాగేష్, కల్యాణి, శ్రీకాంత్, పాల్‌రాజ్, వైభవ్, ఒబేద్‌మాషి, అఫ్తాబ్ అహ్మద్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్య



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : నిత్యం పత్రికల్లో చూసే రాజకీయ నాయకులు, ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు ప్రభుత్వ బడులలో చదువుకున్న వారే అని, ఉన్నత విద్యను అభ్యసించి, ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ను చేర్పించేలా అవగాహన కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే సంకల్పంతో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ శశాంక ముఖ్యఅతిధిగా పాల్గొని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. బడిబాట కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. బడి బయట పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 9.7 శాతం సాధించిన నర్కుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్తీక వీణా, అనుష్కలను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శంషాబాద్ తహసీల్దార్ నాగమణి, ఎంపిడీఓ మున్నీ, సిడిపిఒ షబానా, ఎంఇఒ రాంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మౌనికతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

### గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, రాష్ట్ర డిజిపి రవిగుప్తా,టిజిపిఎ ఎస్‌సి చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి ఇతర అధికారులతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు,ఎస్‌పిలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లాలో 55,692 మంది అభ్యర్థులు గ్రూప్1 పరీక్ష రాయనుండగా, వారి కోసం 93 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాఫీగా నిర్వహించేలా, అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పంజుగులలో బడిబాట

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మండలపరిధిలోని పంజుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్ అధ్యక్షతన పాఠశాలలో గ్రామంలోని అమ్మ ఆదర్శకమిటి, యూత్‌కమిటి, విద్యాకమిటి, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంగన్‌వాడి, మధ్యాహ్న బోజనకమిటి విద్యార్థుల తల్లిదండ్రులతోకలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్ మాట్లాడుతూ ఈసంవత్సరం పంజుగుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామప్రజలు,ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందరూ కూడా సహకరించి గ్రామంలోని పాఠశాలని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించడంతోపాటు గ్రామంలో వీధులవెంట ర్యాలీగా తిరుగుతూ గ్రామంలో పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోనిగణేష్, అమ్మ ఆదర్శసంఘం అధ్యక్షురాలు స్రవంతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాండయ్య, తిరుపతమ్మ, అంగన్‌వాడిటీచర్లు అలివేల, కళావతి,శ్రీవాణి, షబ్బిర్, బాల్‌రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** హైదరాబాద్‌లోని ఓవైసి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సీనియర్ మున్సిపల్ కార్మికులు, దిలీప్‌లను గురువారం మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం వారి ఆరోగ్యస్థితిని డాక్టర్‌లతో తెలుసుకున్నారు. అన్నివిధాలుగా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.



## నీట్ ఫలితాల్లో సత్తాచాటిన కల్వకుర్తి విద్యార్థులు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని వడ్డెరబస్తికిచెందిన నిరుపేద కుటుంబానికిచెందిన చంద్రమౌళి రమణమ్మ దంపతుల కుమార్తె డేరంగులనందిని అలిండియానీట్ ఫలితాల్లో సత్తాచాటింది. నీట్‌ఫలితాల్లో నందిని ఆల్‌ఇండియాస్థాయిలో 413మార్కులతో మంచి ర్యాంకుసాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థినిని తెలంగాణలెక్చరర్స్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, న్యూఎరా కళాశాలప్రిన్సిపాల్ సత్యం శాలువా, బొకేతో సన్మానించారు.

### మ్యాకల అనూషకు 526మార్కులు



నీట్ పరీక్షలలో 720 మార్కులకుగాను పట్టణానికిచెందిన మ్యాకల అనూష 526మార్కులు సాధించి తన ప్రతిభచాటింది. అదేవిధంగా ఎంసెట్‌పరీక్షలలోసైతం 2025ర్యాంకు సాధించింది. చిన్నప్పటినుండి అనూష చదువుపట్ల ఎంతోచురుకుగా ఉండేదని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. నీట్‌తోపాటు ఎంసెట్‌లో ప్రతిభకనబర్చడంతో పద్మశాలికులసంఘం నాయకులు, కుటుంబసభ్యులు అనూషను అభినందించారు.

## టిడిపి చారిత్రక విజయం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశంపార్టీ కూటమి 164సీట్లతో అఖండవిజయం చరిత్రలో నిలిచిపోతుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికారప్రతినిధి కొప్పులరమేష్ హర్షం వ్యక్తంచేశారు. జగన్ అహంకారానికి నియంత పాలనకు చెంపపెట్టు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 4వసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబునాయుడు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారని తెలుగురాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. రానున్నరోజుల్లో తెలంగాణలో టిడిపిపార్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. తెలుగుదేశంకూటమిని గెలిపించినందుకు ప్రజలకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



## కళాశాల ప్రహరీ పునర్‌నిర్మించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పట్టణంలోని నెల్లికొండ సమీపంలో ఉన్నటువంటి సైన్స్‌డిగ్రీ, పిజికళాశాల ప్రహరీగోడ గురువారం కూలిపోయింది. ఈసందర్భంగా బహుజన్‌సమాజ్‌పార్టీ అసెంబ్లీ సహాయకార్యదర్శి సి.కల్యాణ్, బహుజన విద్యార్థిసమైక్యజిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణలు మాట్లాడుతూ కళాశాలయొక్క ప్రహరీగోడ నిర్మించిన అతితక్కువ సమయంలోనే కూలిపోవడం చాలా దారుణమన్నారు. ప్రహరీగోడ నిర్మించేక్రమంలోనే వాస్తుదోషం అనేపేరుతో కోట్లువిలువచేసే సుమారు ఎకరం స్థలం ప్రైవేట్‌వ్యక్తులకు కట్టబెట్టారన్నారు. అదేవిధంగా నిర్మాణానికికాంపౌండ్‌వాల్‌కు సంబంధించిబిల్లులు సైతం రెండేళ్లకిత్రమే మంజూరైనట్లు ఆరోపణలుకూడా ఉన్నాయి. కావున ఈప్రహరీ నిర్మాణంలో కాంట్రాక్టర్ , అధికారులపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్లు కేవలం బిల్లులకోసం ప్రభుత్వధనాన్ని తమ జేబులునింపుకునేందుకోసమే పరిమితమైందన్నారు. కావున తక్షణమే ప్రహరీగోడకూలిపోవడానికి కారణమైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బహుజనసమాజ్‌పార్టీ నాయకులు, నాగర్‌కర్నూల్‌టౌన్ అధ్యక్షుడు బుషపాగమధు, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

## సిఎంను సన్మానించిన నాయకులు



**ప్రజాపక్షం/వంగూర్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం ఆయన స్వగృహంలో కాంగ్రెస్‌మండల నాయకులు కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండోచైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
### కల్తీవిత్తనాలు అమ్మితే కఠినచర్యలు
### జూన్ 12నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు సిద్ధం
### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** హైదరాబాద్‌నుండి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గురువారం గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ, ఖరీఫ్ కార్యాచరణప్రణాళిక , ఎరువులు, విత్తనాల లభ్యత, మిషన్‌భగీరథయొక్క ఇంటిఇంటిసర్వే, పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియోసమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు పాల్గొన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్ జిల్లాలో తీసుకున్న చర్యలగురించి రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారికి వివరించారు. జిల్లాలో గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు అన్ని వసతులను సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 18గ్రూప్1 పరీక్షకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 5221మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలోస్టాక్ నిల్వలలోతేడా, ఇతర వివరాల నమోదు లోటుపాట్లు కలిగిన దుకాణ డీలర్‌పై కేసు నమోదుచేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతోకూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. నకిలి నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడకూడా ఏఒక్క రైతునష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈమేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా అన్నిచర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలల పునఃప్రారంభంజూన్ 12నాడే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళాసంఘాలతో యూనిఫామ్స్ స్టిచ్చింగ్‌పూర్తిచేసి సిద్ధంచేస్తామన్నారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో ఆయాశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక స్వావలంబన అభివృద్ధిపై యువతకు అవగాహనా సదస్సు

**ప్రజాపక్షం/జడ్చర్ల :** బాదేపల్లి పట్టణంలో గురువారం స్వయం ఆర్థిక అభివృద్ధి పై నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కోసం యువత ఆర్థిక అభివృద్ధి కోసం దిశ లక్ష్యం ప్రణాళిక స్వయం అభివృద్ధి కోసం యువత కోసం అవగాహన చేయడం జరిగింది. వృత్తి విద్య నేర్చుకున్న యువతి యువకులకు శిక్షణ పొంది వారికి సర్టిఫికేట్ కోర్సు ఉన్న వారికి నిరుద్యోగత స్వయం ఉపాధి కల్పన ఆర్థిక అభివృద్ధి పొందవచ్చని కోరడం జరిగింది. ఆల్ ఇండియన్ మైక్రో ఫైనాన్స్ కన్వీనర్ ప్రకాశ్ రాథోడ్ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సమాజ కార్యకర్త మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి జనతా రోలర్ డెవలప్‌మెంట్ వ్యవస్థాపకుడు జహంగీర్ పాషా సాంస్కారం భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, మహ్మద్, అఖిల్, ఆకుల చంద్రమౌళి వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన సురేష్ శెట్టికి సత్కారం

**ప్రజాపక్షం / మానవపాడు :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపూరం గ్రామ నివాసి ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన వ్యక్తి పూరి సురేష్ శెట్టి. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి కరోనా టైంలో కరోనా పేషెంట్ దగ్గరకు వెళ్లి ఆయన ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా వానికి సంబంధించిన మందులను నిత్యవసర సరుకులు హాస్పిటల్ లోమాస్కుల పంపిణీ రైతులకు ఆహార పొట్లాల పంపిణీ , పాఠశాలలకు పదో తరగతి విద్యార్థి విద్యార్థులు పరీక్ష రాయడానికి మెటీరియల్ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. శ్రీవాసవి సేవా సమితి జాతీయ గౌరవ చైర్మన్ కర్నూల్ టీజీ వెంకటేష్ హకీం రాజేష్, కోన హనుమాన్ బాబు, రాయపూడి, ఆశాలత భానూరు నాగేంద్రం, శ్రవణ్ కుమార్, సామ శ్రీధర్ కోట, వెంకటేశ్వర్లు నంగునూరు సత్యనారాయణ వీరితోపాటు ఇంకా చాలా మంది ఆర్యవైశ్యలతో నేను చేపట్టిన కార్యక్రమాలకు సహకరించినందుకు వారకి ధన్యవాదాలు తెలుపుతూ వీరి సహకారంతో ఎన్ని కార్యక్రమాలు చేపట్టినందుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు రాష్ట్రం వారుపూరి సురేష్ శెట్టికి డాక్టరేట్ ఇవ్వడం జరిగినది? ఈ సందర్భంగా పలుపురు మాట్లాడుతూ మన స్వగ్రమం జల్లాపురం గ్రామానికి సంబంధించిన వ్యక్తికి డాక్టర్ రావడం అభినందనీచముని పలుపురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూరి రమేష్, ఉపేందర్ రెడ్డి, శాంత కుమార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలయ్య గుట్ట ఆంజనేయస్వామికి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు. పెద్దగూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, సునీత కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం , భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతూ ఉంటాయని, భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామస్తులు ,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేతనాలు లేక కార్మికుల తిప్పలు

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటి సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటియూసి ప్రతినిధి బృందం గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేఘారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీపై విచారణ పేరుతో ఆసుపత్రి కార్మికుల వేతనాలు అందించడంలో తీవ్రమైన ఆలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. సంబంధిత అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులను అనేక పర్యాయాలు అడుగుతున్న దాటా వేసే సమాధానం చెబుతున్నారని అన్నారు. విచారణకు వేతనాలకు సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రమేష్ , ఏఐటియూసి జిల్లా నాయకులు కురుమయ్య, కొండన్న తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

**ప్రజాపక్షం / చిన్నంబావి :** మండల పరిధిలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాల కేంద్రాలలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని మండల ఇంచార్జీ వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని అగ్రోస్ కేంద్రం లావణ్య ట్రేడర్స్ , వెలగొండ గ్రామంలోని శ్రీ హనుమాన్ ట్రేడర్స్ శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ విత్తన దుకాణాలపై మండల టాస్కోఫోర్స్ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన కంపెనీ విత్తనాలను విక్రయించాలని , సీడ్స్ దుకాణాలలో విత్తన ప్యాకెట్లపై కంపెనీ పేరు తయారీ తేదీ గడువు తేదీలను పరిశీలించి రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, గడువు ముగిసిన విత్తనాలను , నకిలీ విత్తనాలు అమ్మితే దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామిన అన్నారు. ఎవరికైనా లూజూ విత్తనాలు అమ్మినట్లయితే రైతులు వెంటనే 08545 / 233525 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ , కానిస్టేబుల్ మహేందర్ పాల్గొన్నారు.

## నీట్‌లో అయ్యవారిపల్లి విద్యార్థి ప్రతిభ



**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని నీట్ ఎంట్రన్స్‌లలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రహర్ష తన తల్లి ఒక సాధారణ కాంట్రాక్టు ఎంప్లాయి కూడా పట్టుదలతో తనకు ఉండే వసతులతో గవర్నమెంట్ స్కూలు , గవర్నమెంట్ కాలేజ్‌లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చి నీట్ ఎంట్రెన్స్‌లో అత్యుత్తమ మార్కులను సాధించినందున ప్రహర్షను ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వారి తల్లి సమక్షంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెగారెడ్డి మాట్లాడుతూ ప్రహర్ష తన జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని అందుకు తనవంతు సహాయం ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ , వెంకటేష్ సాగర్ , సురేందర్ గౌడ్ , వేణుగోపాల్ , లక్ష్మణ్ పాల్గొని విద్యార్థిని ప్రహర్షకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటినుంచి పొలంపనుల్లో రైతులు బిజీ

**ప్రజాపక్షం/రాజోలి :** నేటి నుంచి మృగశిర కార్తె ప్రారంభం కానుండడంతో రైతులు పొలం పనులను ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మృగశిరను పంటల సాగుకు శుభసుచకంగా భావించి రైతులు పండుగ జరుపుకోవడం అనాధిగా వస్తున్న ఆచారం, రోహిణికార్తెలో ఎండలతో సతమతమైన జీవకోటికి ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపవనాలతో వాతావరణం పూర్తిగా చల్లబడి ఎంతో ఉపశమనం లభిస్తుంది. మృగశిర కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారు. ఏరువాక అంటే నాగటి సాలు అని అర్థం. ఈ కాలంలో తొలకరిజల్లులు పడగానే పొలాల్లో దుక్కులు దున్ని పంటలు వేయడం మొదలు పెడుతారు. రైతులు. ఈ ఏడాది మృగశిరకు ముందే తొలకరిజల్లుల కురవడంతో రైతన్నలు పొలం పనుల్లో బిజీగా ఉన్నారు. హేమంత రుతువులో వచ్చే మొదటి నెల కావడంతో దీన్ని అనుసరించి సౌరమానం ప్రకారం ధనుర్మాసమని, చంద్రమానం ప్రకారం మార్గశిరమాసమని అంటారు. మృగశిర కార్తె ప్రవేశాన్ని వర్షాకాలనికి సూచనగా భావిస్తూ రైతులు కొత్తపంటల సాగును ప్రారంభిస్తారు.

**మృగశిర కార్తె నిర్వహించుకునే విధానం, ఆచారాలు**

మృగశిరకార్తె మొదటి రోజును పలు ప్రాంతాల్లో పలు రకాలుగా జరుపుకోంటారు. మృగశిర, మృగం, మిర్గం, మిరుగు పేర్లతో మృగశిర కార్తె రాకను పండుగ నిర్వహించుకుని దేవతామూర్తిలకు నైవేద్యాలు సమర్పిస్తారు. మృగశిర రోజున బెల్లంతో ఇంగువను కలిపి తింటే ఇంగువ శరీరంలోని వేడిని అధికం చేసి వర్షాకాలంలో సోకే జలుబు, ఇతర వ్యాధులను నియంత్రిస్తుందని ప్రజల నమ్మకం అంతే కాకుండా మృగశిర రోజున చేపలు, ఇతర మాంసాహారం తింటే ఎలాంటి వ్యాధులు సైతం దూరమవుతాయని ఇక్కడి ప్రజల్లో నమ్మకం కూడా ఉన్నది. మేక, కోడి మాంసంతో పోల్చితే మృగశిర రోజున చేపలను తినడానికి ప్రజలు అమితాసక్తి చూపుతారు. దీంతో మృగశిర రోజున ఎక్కడ చూసినా చేపల కుండే డిమాండు అంతా ఇంతకాదు. ఉబ్బసం వ్యాధిగ్రస్తులకు వర్షాకాలంలో కొంత ఇబ్బంది ఎక్కువగా ఉంటుంది. దీన్ని గమనించి ఉబ్బసం అస్తమా వ్యాధిగ్రస్తులకు మృగశిరకార్తె సందర్భంగా కొన్నేండ్లుగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపలమందును పంపిణీ చేస్తున్నారు.



## పేదలకు అండగా మెగా సర్జికల్‌క్యాంపు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** నల్లమల నిరుపేదలకు పట్టణంలో నిర్వహిస్తున్న మెగాసర్జికల్ క్యాంపు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో గతరెండురోజులనుంచి అచ్చంపేటలోని వంద పడకల ఆస్పత్రిలో మెగా సర్జికల్ ఆపరేషన్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈక్యాంపుకు ఇంతవరకు 1400లకుపైగా కేసులు నమోదయ్యాయని వైద్య సూపరిండెంట్ ప్రభు వెల్లడించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. మొదటిరోజు 77మందికి ఆపరేషన్లు చేశారు. గురవారం ఇప్పటివరకు 80 ఆపరేషన్లు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లావైద్యాధికారి సుధాకర్‌లాల్, వైద్యబృందం పాల్గొన్నారు.

## ఆచారి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలకేంద్రంలోని జాతీయ ఓబిసిమాజీ కమీషన్ సభ్యులు తల్లోజుఆచారి జన్మదిన వేడుకలను బిజెపిశ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేకులుకట్‌చేసి ఆచారికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ అన్నంశేఖర్‌రెడ్డి, ఆచారిమిత్రమండలి అధ్యక్షుడు మట్టపరమేశ్వర్‌గౌడ్, మాజీసింగిల్‌విండోవైస్‌చైర్మన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇంట్లోకి వచ్చిన చుక్కలదుప్పి



**ప్రజాపక్షం/అచ్చంపేట :** అమ్రాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో చుక్కలదుప్పి బుధవారంరాత్రి ఒక ఇంట్లోచొరబడింది. దానిని బంధించి గురువారం ఉదయం అమ్రాబాద్ ఫారెస్టు అధికారులకు సమాచారం అందించగా రేంజ్‌అధికారి ఆదిత్య దుప్పినితీసుకొని వెళ్లి అడవిలోవదిలారు. వన్యప్రాణులకు పశుగ్రాసం లేకపోవడం వలన గ్రామీణప్రాంతాల్లోకి రావడం తరుచుగా మారింది.


## చెంచులకు పెట్రోల్‌బంక్ మంజూరు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** గిరిజనులకు ఉపాధికల్పించేందుకు పెట్రోల్‌బంక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు గిరిజనసహకారసంస్థ రీజినల్‌మేనేజర్ సీతారాం తెలిపారు. మన్ననూరు గ్రామంలో డిసిసి కార్యాలయంను గురువారం సందర్శించారు. ఈందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులు తగ్గిపోతున్న దృష్ట్యా పెట్రోల్‌బంక్ ఏర్పాటుచేసి గిరిజన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మన్ననూర్ బ్రాంచ్‌మేనేజర్ సంతోష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. గురువారం జిల్లాకలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, రిజినల్‌కోఆర్డినేటర్ మధుసూదన్‌శర్మ కలిసి గ్రూప్1పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరిండెంట్,రూట్ ఆఫీసర్స్‌ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు, బాధ్యతలగురించి తెలియజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు 18కేంద్రాలను ఏర్పాటుచేశామని 5221 అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నట్లు, పరీక్షకేంద్రం పరిసరాలలో 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షరాయబోయే అభ్యర్థులు పరీక్షకేంద్రాలకు గంటముందుగానే చేరుకోవాలని , ఉదయం 9గంటలకు పరీక్షకేంద్రంలోకి అనుమతిస్తామని, 10గంటలకు పరీక్షకేంద్రం యొక్క గేట్లనుక్లోజ్‌చేస్తామని, నిమిషం ఆలస్యమైన పరీక్షకేంద్రంలోకి అనుమతించమని తెలిపారు.



## నీట్‌లో వీపనగండ్ల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట్ పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను చాటారు. వీపనగండ్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జోల్లు గంగన్న శ్యామల కుమారుడు అఖిల్ 720 మార్కులకు 645 మార్కులు, మేడిపల్లి నాగేశ్వర్ రెడ్డి శ్వేత కుమార్తె యామిని రెడ్డి 568 మార్కులు, మునిగొండ గోపీ మాధవి కుమార్తె అఖిల 444 మార్కులు సాధించి ఎంబిబిఎస్‌లో సీటు పొందటానికి అర్హత సాధించారు. విద్యార్థులు నీట్‌లో మంచి మార్కులతో ప్రతిభ చూపడం ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా వీపనగండ్లకు చెందిన పలువురు విద్యార్థులు నీట్ పరీక్షలో ప్రతిభ కనపరుస్తూ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో సీట్లు సాధించడం గ్రామానికి గర్వకారణంగా ఉందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీట్‌లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులను ప్రజా ప్రతినిధులు , అధికారులు , గ్రామస్తులు అభినందించారు.



## లక్ష్మీ కాంత్‌చార్యులును సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ప్రజాపక్షం / పెబ్బేరు :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర దూప దీప నైవేద్య పథకం సహాయ కార్యదర్శిగా అలాగే జ్యోతిష్య రత్న బిరుదు అందుకున్న వనపర్తి జిల్లా డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు పివి లక్ష్మీకాంతాచార్యులను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కి శ్రీనివాస్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ , మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ , రామన్‌గౌడ్ , మల్లేష్ యాదవ్ , కురుమన్న, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై అధికారుల నజార్



**ప్రజాపక్షం /కొడంగల్:** ఎన్నికల కోడ్ ముగియడం తో రాష్ట్రంలో ప్రజాపాలన అమలులోకి వస్తుందని రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంపై గురువారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సి. నారాయణరెడ్డి అదేశాలమేరకు అధికారులు సమయాత్తం పాటిస్తే ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించి పెండింగ్‌లో ఉంచకుండ త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనే అదేశాల మేరకు తహశీల్దార్ విజయ్‌కుమార్ నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ధరణి సమస్యలు, ప్రజావాణి సమస్యలు, మీ సేకు సంబందించిన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, రికార్డ్ అసిస్టెంట్‌లు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జయంతి



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** స్వతంత్ర సమరయోధులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ రావు 111వ జయంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో గురువారం జగద్గిరిగుట్ట కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, సహాయకార్యదర్శి దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, సహదేవరెడ్డి, రాములు, యువజన నాయకులు బాబు, సీపీఐ నాయకులు ఇమామ్, నర్సింహులు పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వరరావు ఆదర్శంగా పోరాటాలకు సిద్ధం కావాలి

మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** భూమి కోసం, భుక్తి కోసం ప్రజా పోరాటాలతో పాటు తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తిగా సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శనీయుడని పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి అన్నారు. వినాయకనగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టి మండల కార్యదర్శి టి.యాదయ్య అధ్యక్షతన గురువారం చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసారన్నారు. సుదీర్ఘ కాలం పాటు సిపిఐ జాతీయ కార్యదర్శిగా పని చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని వామపక్ష పార్టీలు రానున్న కాలంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పార్టీ నాయకులు బి.యాదగిరి, ఆర్.వెంకటేష్ గౌడ్, అజీజ్, ఎస్‌డి యూసూఫ్, జె.వెంకటరమణ, జి.రాములు, కృష్ణ, ఎం.తిరుపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

జిల్లా విద్యాధికారి విజయాకుమారి



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** బడిబయట ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాధికారి విజయాకుమారి అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో బాగంగా విద్యార్థులచే నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. ఉపాద్యాయులు బడిబయట ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేరేటట్లు కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థికి స్కూల్ యూనిఫామ్ అందేవిదంగా ఉపాద్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేశవరంలోని మహిళా శక్తి సంఘాల ఆద్వర్యంలో కుట్టుశిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఇప్పటివరకు ఎన్ని యూనిఫామ్‌లు కుట్టారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శామీర్‌పేటలో జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వేణు ఆద్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఎఎస్ పిడి రమేష్, ఎంఈవో వసంతకుమారి, సెక్టోరియల్ అధికారి హేమలత, మ హిళా శక్తి సంఘాలు, ఉపాద్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంట్వారంలో బడి-బాట

**ప్రజాపక్షం/బంట్వారం :**మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజే నామ మాత్రపు ప్రోఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్ర మం నిర్వహించారని బంట్వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం యాదగిరి అన్నారు.ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లో బడి బాట కార్యక్రమంలో మొదటి రోజున పాఠశాల ఉపధ్యాయ బృం దం గ్రామంలో బడి బయట పిల్లలను, ప్రైయివేట్ పాఠశాల చదువుకునే విద్యార్థుల బడిలో చెర్పించేదుకు తల్లిదండ్రులకు ప్రభుత్వం వారి పిల్లలకు నైపున్యత కల్గిన ఉచిత విద్య యూనిఫాం మధ్యాహ్న బోజనం అందిస్తుందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేదుకు అవగహన కల్పించేది పోయి నామ మత్రంగా పాఠశాల గేట్ ముందు ఫోటోలకు పోజులియ్యా దం తప్ప గ్రామల్లో వేళ్ళి అవగహన కల్పించకపోవడం విచారకరమని వి ద్యాశాఖ పని తీరును ప్రశ్నించారు.మొక్కు బడిగా ప్రారంభించిన బడి బాట కార్యక్రమానికి స్థానిక మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ,ఎంపిటిసి,లు గైర్హాజయినారు.

## కొడంగల్‌లో బడిబాట ప్రారంభం

**ప్రజాపక్షం / కొడంగల్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కొడంగల్ మండల ఇన్‌చార్జి ఎంఈవో రాంరెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మున్సిపల్ కమిషినర్, మేఫ్మా సిబ్బంది, ఐకేపి సిబ్బందిలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఇన్‌చార్జి ఎంఈవో మాట్లాడుతు బడీడు, బడిమానేసిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. గురువారం గ్రామాల ఆర్గనైజేషన్‌లతో సమావేశాలు ఏర్పాటు చేయడం, నేడు ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలను గుర్తించడం, 8 నుంచి 10వ తేది వరకు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రుల్లో చదువుపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లలను బడికి పంపేలా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 11వ తేది గ్రామ సభలు ఏర్పాటు చేసి 30 నుంచి 10 వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని 12వ తేదిన పండుగ వాతావరణంలో పాఠశాలలను పునఃప్రారంబించి నూతన విద్యార్థిని విద్యార్థులకు ఘన స్వాగతం పలికేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కోన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషినర్ బలరాం నాయక్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మేఫ్మా సిబ్బంది, ఐకేపి సిబ్బంది తదితరులున్నారు.

## నవగ్రహ పాశుపత హోమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ పాశుపత హోమం కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ , డిసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యేరామ్‌మోహన్ రెడ్డి తో కలిసి హోమగుండంలో పూర్ణహుతి సమర్పించారు. అలయ అర్చకులు స్పీకర్‌ను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యానారయణ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ రామచంద్రరెడ్డి , కౌన్సిర్లు మురళి ,గాయత్రి లక్ష్మి ణ్ ,తదితరులు పాల్గోన్నారు.

# కల్తీ కల్లుపై ఉక్కుపాదం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఎన్నికలు వచ్చాయంటే చాలు ప్రభుత్వ యంత్రాంగం కంటిపై కునుకులేకుండా పని చేయాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణ యంత్రాంగం పనులు ఎలా ఉన్నా.. పోలీస్, అబ్కారీ పోలీసులు శాంతి భద్రాతలతోపాటు మద్యం అక్రమంగా సరిపతిరాపై గట్టి నిఘా పెట్టాల్సి ఉంటుంది. ఎన్నికలు జరిగిన మే నెలలో తెలంగాణ వ్యాప్తంగా అబ్కారీ శాఖ యంత్రాంగం చేపట్టిన తనిఖీలు మంచి ఫలితాలను రాబట్టడంతో అబ్కారీశాఖ కమిషనర్ ఇ. శ్రీధార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డిల ప్రసంశలు పొందారు. గతంలో ఎన్నడు లేని విధాంగా తనిఖీలు నిర్వహించి నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌తోపాటు గంజాయి, డ్రగ్స్‌ను, నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపడంతో అబ్కారీశాఖ యంత్రాంగంలో మరింత ఆత్మసైర్థ్యం పెరిగింది. మే నెలలో జరిగిన ఎన్నికల్లో అబ్కారీ యంత్రాంగం ఎక్కువగా నాటుసారా తయారీపై , అక్రమంగా దిగుమతి అవుతున్న మద్యంపై దృష్టి సారించారు. నాటుసారా బట్టిలను ధ్వంసం చేయడానికి అబ్కారీ యంత్రాంగం వ్యవసాయదారుల రీతిలో పార, గునపం పట్టి చేమటోర్చారు. రహస్య ప్రదేశాలు, జనవాసాలకు దూరంగా, నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాలను ఎంచుకొని నాటుసారా తయారీ చేస్తున్న వారిని పట్టుకోవడం, బట్టిలను ధ్వంసం చేసి నాటుసారా తయారీకి వినియోగించే బెల్లంపానకాన్ని నేలపాలు చేయడం, తయారీకి వినియోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం చేశారు. ప్రధానంగా ఆదిలాబాద్, నల్లగొండ, కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, భూపాలపల్లి, నిజమాబాద్, కొడంగల్, పరిగి, భద్రాచలం ప్రాంతాల్లోని 26 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ, వినియోగం ఎక్కువగా ఉంటుందని గుర్తించిన అబ్కారీశాఖ ఈ ప్రాంతాల్లో దాడులను ముమ్మరం చేసింది. మే నెలలో 3380 కేసులు నమోదా చేసి 16,951 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, 14,83,600 లీటర్ల బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. అంతే కాకుండా 19,477 క్వింటాళ్ల బెల్లం , 1617 కేజీల అలంను పట్టుకున్నారు. 211 వాహనాలను సీజ్ చేశారు. 24 చోట్ల నాటుసారి బ ట్టిలను ధ్వంసం చేసి 1159 మందిని అరెస్టు చేశారు. ఒకటికి రెండుమార్లు నాటుసారా తయారీ, అమ్మకాలు సాగిస్తున్న వారి నుంచి రూ. 4.45 లక్షల జరిమానాలను వసూలు చేశారు.

**నాన్ డ్యూటి లిక్కర్ పెయిడ్:** మే నెలలో 100 కేసులు నమోదు చేసి 1396 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి 34 మందిని అరెస్టు చేశారు. ఎప్పుడు లేని విధాంగా రూ. రెండు కోట్ల విలువ చేసే రెట్టి పెత్తైడ్ స్పిరిన్ పట్టుకున్నారు. మత్తు మందు అమ్మకాలు, దిగుమతుల రవాణపై కూడ ఎక్సైజ్ పోలీసులు చాల కసరత్తు చేశారు. మే నెలలో 71 కేసులు నమోదు చేశారు. అంతే కాకుండా 43 వాహనాలను సీజ్ చేసి 121 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రధానంగా గంజాయి, నల్ల మందు , ఓపీఎం, ఎండిఎంఎ లాంటి మత్తు వస్తువులను పట్టుకొని రికారు సృష్టించారు. కల్తీ కల్లు తయారీదారులపైనా కేసులు నమోదు చేయడం, కల్తీ కల్లులో వినియోగించే సీహెచ్ లాంటి పదార్థాలను కూడ పట్టుకోవడంతో ఎక్సైజ్ యంత్రాంగం చాల కృషి చేసింది. ఎన్నికల సందర్భంగా మే నెలలో ఎక్సైజ్ యంత్రాంగం చేపట్టిన పనులకు కమిషనర్ ఇ శ్రీధార్, డైరెక్టర్ కమలాసన్ రెడ్డిల నుంచి అభినందలను అందుకున్నారు.

## అవగాహనతో 2,884 ఇంకుడు గుంతల నిర్మాణం

జలమండలి రెవెన్యూ డైరక్టర్ వి.ఎల్.ప్రవీణ్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వాటర్ ట్యాంకర్ల డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం కోసం జలమండలి చేస్తున్న సర్వే కొనసాగుతోంది. ఇంకుడు గుంతల సర్వేపై ప్రధాన కార్యాలయంలో గురువారం రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్ సమీక్షించారు. ఈ వేసవిలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో దాదాపుగా 30 వేలకు పైగా కుటంబాలు అధికంగా వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకున్నారు. ఆ ప్రాంతాల్లో మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు మొత్తం 18 స్వచ్ఛంద సంస్థల ద్వారా జలమండలి ఇంకుడు గుంతల సర్వే చేపట్టింది. ఈ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు ఇప్పటికే 4736 కుటుంబాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే చేశారని రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరంతా ఆయా కుటుంబాలకు ఇంకుడు గుంతల నిర్మాణం ఆవశ్యకత, అవగాహన కల్పించారన్నారు. ఫలితంగా 2884 కుటుంబాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారని చెప్పారు. 296 కుటుంబాలు వినియోగంలో లేనివాటికి మరమ్మతులు చేసుకున్నట్లు వివరించారు. మిగిలిన 1852 కుటుంబాలు నిర్మించుకోవాల్సి ఉందన్నారు. వీరంతా నిర్మించుకునేలా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో ఇంకుడు గుంతల మాజీ ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ, సింగిల్ విండో సెల్ జీ.ఎం. దామోదర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలలు తెరిచేలోగా సిద్ధంగా ఉండాలి :కలెక్టర్ గౌతమ్




**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతి-నిధి:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యమైన ప్రమాణాలతో ఉండాలని, పాఠశాలల్లో చేపట్టే పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల తీరు తెన్నులపై గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా 286 పాఠశాలల్లో చేపట్టిన విద్యుత్ సౌకర్యం, బల్లలు, తాగు నీరు, మరుగుదొడ్లకు సంబంధించి అవసరమైన మరమ్మత్తు పనులు ఏ మేరకు కొనసాగుతున్నాయన్న విషయమై అధికారులను అడిగి ఆయన తెల్సుకొన్నారు. పాఠశాలలు తెరచే లోగా ప్రభుత్వ విద్యార్థినీ విద్యార్థులందరికి యూనిఫారాలు, పుస్తకాలు అందించే ఏర్పాట్లు చేసుకోవాలని, దీని కోసం ప్రణాళికాయుక్తంగా ముందుకు సాగాలన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫారాలు కుట్టే బాధ్యతలను అప్పగించిన స్వయం సహాయక సంఘాలు ఇప్పటి వరకు ఏ మేరకు సిద్ధం చేసారన్న విషయాలను తెల్సుకొని సంబంధిత అధికారులు ఏ మాత్రం జాప్యం లేకుండా యూనిఫారాలు సిద్ధమయ్యేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్‌అభిషేక్ ఆగస్త్య,డిఆర్‌డిఓ పిడి సాంబశివరావు, జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, మెప్మా అధికారి అనీల్ కుమార్ తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల సాధనకు మరిన్ని ఉద్యమాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసిల న్యాయపరమైన రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం మరింత పెద్ద ఎత్తునపోరాటాలకు సిద్ధం కావాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కామారెడ్డి డిక్లరేషన్‌సమగ్ర కులగణన అనే అంశంపై బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం అధ్యక్షతన రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్. కృష్ణయ్య, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ సంజీవ్ నాయక్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, ఎలక్ట్రానిక్ మీడియా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, అడ్వాకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, బీసీ ఐక్యవేధిక చైర్మన్ కాటం నర్సిహ్మా యాదవ్ తదితరులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రకటించారు.ఈ నెల 15న ఇందిరా పార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి బీసీ కుల, సంఘాల ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

## మాదిగ జనసభ పోస్టర్

ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఈ నెల 7 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మాదిగ జనసభ పోస్టర్‌ను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు. మాదిగ జనసభ కార్యక్రమం జులై 7 నుంచి పాల్వంచలో ప్రారంభమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలో వీటిని నిర్వహిస్తామని, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా ఈ జన సభలు ఉంటాయని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి వివరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, బిఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ ప్రెసిడెంట్ నక్క మహేష్, ఉపాధ్యక్షులు పాత కోటి కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాకట్టుపెడితే అమ్మేస్తారు జాగ్రత్త..!

దంపతుల నయా మోసం

రూ.కోట్లలో నష్టపోయి లబోదిబోమంటున్న బాధితులు

తలలుపట్టుకుంటున్న సిసిఎస్ పోలీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''మీ ఆస్తులు మా వద్ద తనఖా పెట్టండి..డబ్బు అప్పుగా ఇస్తాం'' అని అంటారు. తనఖా పెట్టిన పక్షం రోజుల తరువాత డబ్బులు సమకూరుస్తామంటారు.తనఖా పెట్టిన మరుక్షణమే ఆ ఆస్తులను ఇతరులకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్న దంపతుల నయా మోసం ఇ ది. హైదరాబాద్ కేంద్రంగా చేస్తున్న ఏడాది కాలంగా ఈ దందాను నడిపిస్తున్న ఈ దంపతుల చేతిలో ఎపి, తెలంగాణకు చెందిన సుమారు 50 వరకు బాధితులు ఉన్నారు. వీరి వలలో చిక్కి కోట్లాది రూపాయలను పోగోట్టుకున్న బాధితులు ల బోదిబోమంటున్నారు. వీరిపై హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, సరూర్‌నగర్, ఎపి సిఐడి లో పలు కేసులు నమోదైనా దందాను మాత్రం ని రాఘాటంగా కొనసాగిస్తునే ఉన్నారు. రోజుకో బా ధితుడు బయటకి వచ్చి ఫిర్యాదు చేసినప్పుడల్లా పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. తాజాగా ఓ రియల్‌ఎస్టేట్ వ్యాపారికి రూ.6 కోట్లు అప్పుగా ఇస్తామని నమ్మించిన దంపతులు అతనికి చెందిన ఐదెకరాల భూమిని అమ్మేసిన దంపతుల ఉందంతం మరోసారి వెలుగు చూసింది. దీంతో హైదరాబాద్ పోలీసులు మరో కేసు నమో దు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, రైతు పి.రంజిత్‌రెడ్డికి అదే గ్రామంలో ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. తన వ్యాపారాల అవసరాల నిమిత్తం రూ.6 కోట్లు అప్పు కా వాలంటూ బంజారాహిల్స్‌లోని 'విబిజె క్యాప్‌స్టో న్ బిల్డర్ సంస్థ' కార్యాలయాన్ని సంప్రదించాడు. ఈ సంస్థ ఎండిగా కె.వి.ప్రసాద్‌గుప్తా, డైరెక్టర్‌గా ఉన్న అనురాధలు రూ.6 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. అందుకు ప్రాసెస్ ఫీజు కింద ఒక శా తం డబ్బులు చెల్లించాలనటంతో రంజీత్‌రెడ్డి రూ .6 లక్షలు చెల్లించాడు. తమపేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేసిన 15 రోజుల తరువాత రూ.6 కోట్ల నగదు ఇచ్చేటట్లు రంజీత్‌రెడ్డి వారితో ఒప్పంద ప త్రం రాసుకున్నాడు. వారి పేరుపై తన ఆరు ఎకరాల భూమిలో ఐదెకరాలను వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేశాడు. 15 రోజులలో తనకు రావాల్సిన రూ.6 కోట్ల అప్పు రాకపోవడంతో పలుమార్లు ప్ర సాద్ గుప్తా, అనురాధాలను నిలదీశాడు. వీరిపై అనుమానం రావడంతో తన భూమి తనకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని కోరాడు. అందుకు కూడా వారు నిరాకరించడంతో అనుమానం వచ్చిన రంజీత్‌రెడ్డి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా తనఖా పెట్టిన తన భూమిని కోటి రూపాయలకు పి.లక్ష్మి దేవికి విక్రయించినట్లు తేలింది. దీంతో ఆశ్చర్యానికి లోనైన బాధితుడు రంజీత్‌రెడ్డి సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేశారు. గతంలోనే ఈ దంపతులు పోర్జరీ పత్రాలతో భూ విక్రయాలు చేసి రూ.12 కోట్లు కొల్లగొట్టిన కేసులో జైలుకు కూడా వెళ్లారు.ఈ దంపతులపై తరచు కొత్త కేసులు వెలుగు చూడడంతో ఎపి, తెలంగాణ పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

# పెండింగ్ పనులు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ని ప్రభుత్వ కార్యాలయల్లో అధికారి నుండి అటెండర్ వరకు పనిచేసే సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పరిపాలన పరంగా కార్యాలయంలో పెండింగ్ ఉన్న పనులన్నిని పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను అదేశించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు అధికారులందిరికి అభినందనల తెలిపారు. అధికారులు పరిపాలన పరంగా విదుల నిర్వహణలో అలసత్వం వహించరాదని కార్యాలయాల్లో రెగ్యులర్‌గా చేసే పనులపై దృష్టి పెట్టాలని ,పరిపాలన పరంగా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసే బాద్యత మన అందరిపై ఉందని అన్నారు. అధికారులు సిబ్బంది అటెండెన్స్ యాప్ ను ఉపయోగించాలని ,అందరికి ఉద్యోగుల హజరు శాతాన్ని చెక్ చేస్తామన్నారు. పెండింగ్ ఉన్న ఫైల్స్ అన్ని డిస్పోసల్ విషయంలో సమన్వయము తో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా స్కూల్స్ కళాశాలలు ప్రరంభం అవుతున్నందున పిల్లకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా శానిటేషన్ త్రాగు నీరు, అన్ని సౌకర్యాలు ఉండేలాయ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిరన త్రాగు నీరు ,మైనర్ ,మెజర్ రిపేర్స్ టాయిలెట్స్ ,విద్యుదీకరణ టాయిలెట్స్, తదితర అంశాలపై , ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులను లక్ష్యం నిర్దేశించుకొని 10లోపు పూర్తి చేయాలని అదేశించారు. అమ్మ అదర్శ పాఠశాలలలో చేపట్టిన వసతుల కల్పనలో భాగంగా పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు ఉన్నమండలం వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జున్ 3 నుండి పెద్ద ఎత్తున బడి బాట కార్యక్రమం మొదలైనదని ముఖ్యంగా బడి బాట కార్యక్రమం మొదలైనదని ముఖ్యంగా బడి ఈడు పిల్లలకు మండలస్థాయిలో ఏంపిడిఓలు.ఎంఇఓలు ప్రేమరీ స్కూల్ హెడ్ మస్టర్లు ,అంగన్వడి తదితరులు చార్యలు తీసుకోవాలన ఆన్నారు. పాఠశాలల ప్రారంభం రోజు విద్యార్థులకు అన్ని అందించిలని అన్నారు.వికారాబాద్ జిల్లాలో వికలాంగుల సదరం క్యాంపు కు సంబంధించిన జున్ 7 ఉదయ 11గంటల నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలపారు. క్యాంపులు జున్ 11,13,21,27,29 తేదీల్లో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిల్లో నిర్వహించే క్యాంపులకు స్లాట్ చేసుకున్నా అంగవైకన్యం ,బుద్ధి మాంద్యత ,చెవుడు మూగ వరు హజరు కావలని అన్నారు. 10 ,11,18,26తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగవైకల్యం అందులు , హజరు కావలని అయన తెలిపారు. ప్రస్తుతం 590 స్లాట్స్ అందుబాటులో ఉన్నాయనిఒ కలెక్టర్ తెలిపారు.

## అక్రమనిర్మాణాలకు అధికారుల అండ



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు,షెడ్లు విచ్చలవిడిగా నిర్మించేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మరియు టిపిఓ చర్యలకు వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ ఫంక్షన్ హాల్ ఎదురుగా మున్సిపల్ అనుమతులు లేకుండా భారీ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ ఉన్నత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో మున్సిపల్ అధికారులు నిర్మాణాలను ఆపలేని దుస్థితి ఏర్పడిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణాలపై పలు ఫిర్యాదుల అందిన అధికారులు చర్యలు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది టెక్ మహీంద్రా ఎదురుగా సాగుతున్న అక్రమనిర్మాణాలపై పలువురు సీడీఎంఏలో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదుల పై స్పందించిన సీడీఎంఏ అధికారులు అక్రమనిర్మాణాలను తొలగించాలంటూ ఆదేశాలు జారీచేసే నెల రోజులు గడుస్తున్నా మున్సిపల్ అధికారులు నోటీస్‌ల పేరుతో కాలయాపన చేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. అదేవిధంగా సర్వేనెంబర్ 168 కోర్టు పరిధిలో ఉన్న సరే దాదాపు 15 బహుళ అంతస్తు నిర్మాణాలు చకచగా చేసేస్తున్న మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తు నోటీసులు అందజేస్తాం. అంటూ కాలయాపన చేస్తూ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపణలు మిన్నంటుతున్నాయి. నేటికైనా దుండిగల్ మున్సిపల్ కమిషనర్,టీపిఓ చర్యలకు శ్రీకారం చుట్టాలని పలువురు కోరుతున్నారు.

క్రీడ

# ఫారిన్ జట్లలో భారత ప్లేయర్లు

## వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియాకు ప్రత్యర్థులే!

టీ20 వరల్డ్ కప్ 2024 భారీ అంచనాలతో మొదలైంది. యువ క్రికెటర్లు తమ టాలెంట్ నిరూపించుకునేందుకు టోర్నమెంట్‌లో అడుగుపెట్టారు. ఓపెనింగ్ మ్యాచ్‌లోనే కొత్త జట్టు యుఎస్ఎ, కెనడాను ఢీ కొట్టింది. తాజాగా గురువారం మ్యాచ్‌లో పపువా న్యూగినియాతో జరిగిన మ్యాచ్‌లో ఉగాండ నెగ్గి పొట్టి ప్రపంచకప్ టోర్నీలో తొలి విజయం నమోదు చేసింది. అయితే ప్రతి ఐసిసి టోర్నీలో చాలా జట్లలో భారత మూలాలున్న ప్లేయర్లు ఆడడం సహజంగా మారిపోయింది. గతేడాది జరిగిన వన్డే వరల్డ్‌కప్‌లోనూ రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్, తేజ నిడమనూరు (నెదర్లాండ్స్) లాంటి దేశాలకు ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు తాజా టీ20 వరల్డ్‌కప్ లోనూ భారత మూలాలున్న పలువురు ఆటగాళ్లు ఇతర దేశాల తరపున బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు.

**సౌరభ్ నేత్రావల్కర్ (యుఎస్ఎ) :** ముంబయిలో పుట్టిన సౌరభ్ నేత్రావల్కర్ ఒక లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్. 32 ఏళ్ల సౌరభ్ 2010 అండర్19 వరల్డ్ కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, సందీప్ శర్మతో కలిసి ఆడాడు. ముంబయి తరపున దేశీవాలీ క్రికెట్‌లో కూడా ఆడి టీమ్‌ఇండియాలో అవకాశాలు రాకపోవడం వల్ల యుఎస్ఎకు వెళ్లి ఇంజినీరింగ్ చదువుకున్నాడు. అక్కడ క్రికెటింగ్ కెరీర్ బాగుండటంతో యూఎస్ఏ టీమ్‌లో సీనియర్లతో కలిసి ఆడుతున్నాడు.

**నిసర్గ్ పటేల్ (యుఎస్ఎ) :** యుఎస్ఎ జట్టులో ఇంకో సభ్యుడు నిసర్గ పటేల్. అహ్మదాబాద్‌లో పుట్టిన నిసర్గ 2018 నుంచి యుఎస్ఎకు ఆడుతున్నాడు. అతడు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, రైట్ హ్యాండెడ్ బ్యాటర్. ఇప్పటివరకూ అమెరికా తరపున 41 వన్డేలు, 21 టీ20లు ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో అమెరికా జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

**మోనాంక్ పటేల్ (యుఎస్ఎ కెప్టెన్) :** యుఎస్ఎ కెప్టెన్ మోనాంక్ పటేల్ కూడా భారత్‌కు చెందిన వ్యక్తే. గుజరాత్‌కు చెందిన ఇతడు వికెట్ కీపర్ కూడా. ఇప్పటివరకూ 23 టీ20లు ఆడిన పటేల్ 457 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**దినేశ్ నక్రానీ (ఉగాండా) :** అమెరికాతో పాటు ఉగాండా కూడా ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో అరంగ్రేటం చేసింది. అందులో కూడా ఇతర దేశాల ప్లేయర్లను చేర్చుకుంది. ఉగాండా టీమ్‌లో దినేశ్ నక్రానీ కూడా గుజరాత్‌కు చెందిన వ్యక్తే. ఇతడు ఛెతేశ్వర్ పూజారాతో దేశీవాలీ క్రికెట్ కూడా ఆడాడు.

**నవనీత్ ధాలీవాల్ (కెనడా) :** టీ20 వరల్డ్ కప్ 2024తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మరో టీమ్ కెనడా. కెనడియన్ జట్టులో ఉన్న కొద్ది మంది క్రికెటర్లలో నవనీత్ ధాలీవల్ ఒకడు. చండీగఢ్‌లో పుట్టిన నవనీత్ మిడిలార్డర్ బ్యాటర్, రైట్ ఆర్మ్ మీడియం పేసర్. టీ20 వరల్డ్ కప్ 2024లో తొలి మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలో దిగి 61 పరుగులతో రాణించాడు.

# రిటైర్మెంట్ వయసులో సంచలన రికార్డు




ఉగాండ ప్లేయర్ ఫ్రాంక్ న్సుబుగా సంచలన రికార్డు నమోదు చేశాడు. 43 ఏళ్ల వయసులో చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్2024లో అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డులకెక్కిన ఫ్రాంక్ చరిత్రలో నిలిచేలా అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేశాడు. గయనా వేదికగా పపువా న్యూ గినియాతో జరిగిన మ్యాచ్‌లో ఉగాండ మూడు వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పపువా న్యూ గినియా 19.1 ఓవర్లలో 77 పరుగులకు ఆలౌటైంది. హిరి హిరి (15; 19 బంతుల్లో, 2 ఫోర్లు), లెగా సియాక (12; 17 బంతుల్లో, 1 ఫోర్), కిప్లిన్ (12; 20 బంతుల్లో, 1 సిక్సర్) మినహా మిగిలనెవరూ రెండంకెల స్కోరు అందుకోలేదు. ఉగాండ బౌలర్లలో అల్పేష్ రంజానీ, కాస్మస్, జుమా మియాగీ, ఫ్రాంక్ న్సుబుగా తలో రెండు వికెట్లు తీశారు. 43 ఏళ్ల న్సుబుగా నాలుగు ఓవర్లలో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. రెండు ఓవర్లు మెయిడిన్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఇదే అత్యంత ఉత్తమ ఎకానమీ (1.00) బౌలింగ్ ఇదే. అంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా బౌలర్ బార్ట్‌మన్ (2.25) పేరిట ఉండేది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఛేదనలో ఉగాండ 18.2 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. అయితే ఉగాండ ఆదిలోనే పీకల్లోతు కష్టాల్లో పడింది. 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. రియాజత్ అలీషా (33; 56 బంతుల్లో, 1 ఫోర్), జుమా మియాగీ (13; 16 బంతుల్లో)తో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించారు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 35 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఉగాండకు ఇదే తొలి విజయం కావడం విశేషం. కాగా, ఉగాండపపువా న్యూ గినియా మ్యాచ్ ఓ అరుదైన రికార్డు నమోదుచేసింది. టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో అత్యంత తక్కువ రన్ రేటు నమోదైన మ్యాచ్‌గా రికార్డులకెక్కింది. ఈ మ్యాచ్‌లో 4.13 రన్‌రేటుతో పరుగులు నమోదయ్యాయి.

# లాస్ట్ గేమ్ ఆడేసిన సునీల్ ఛెత్రి 19ఏళ్ల కెరీర్‌కు ఎండ్ కార్డ్

భారత ఫుట్‌బాల్ టీమ్ కెప్టెన్ సునీల్ ఛెత్రి తన కెరీర్‌లో ఆఖరి మ్యాచ్ ఆడేశాడు. ఫిఫా 2026 వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా కువైట్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌తో 19ఏళ్ల ఛెత్రి కెరీర్ ముగిసింది. మ్యాచ్ అనంతరం ఛెత్రికి ప్రేక్షకులు గ్రాండ్‌గా స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఆ సమయంలో సునీల్ కాస్త భావోద్వేగానికి లోనయ్యాడు. ఇక అంతర్జాతీయ కెరీర్ నుంచి తప్పుకుంటున్నట్లు ఛెత్రి ఇటీవల ప్రకటించాడు. 2005లో ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్‌లో కెరీర్ ప్రారంభించిన ఛెత్రి భారత్ తరపున 95 గోల్స్ చేశాడు. కాగా, వరల్డ్‌వైడ్‌గా అత్యధిక గోల్స్ చేసిన లిస్ట్‌లో క్రిస్టియానో రొనాల్డో (128 గోల్స్), అలీ డే (108), మెస్సీ (106) తర్వాత ఛెత్రి నాలుగో స్థానంలో ఉన్నాడు.








# ఒక్క ట్వీట్‌తో కొత్త ఊపిచ్చిన ఎన్టీఆర్

నిన్ననే ఏపీలో భారీ విజయాన్ని ఎన్డీయే కూటమి సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికలతో సినీ రంగానికి సంబంధించిన పలువురు స్టార్ హీరోలు ప్రముఖులు కూడా మిళితమై ఉన్నారు. దీనితో సినీ ప్రేమికుల్లో కూడా ఈ ఎన్నికల ఫలితాలు ఆసక్తి రేపాయి. అయితే నిన్న చంద్రబాబు, లోకేష్ సహా సినీ తారలు నందమూరి బాలకృష్ణ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌లు కూడా గెలుపొందారు. దీనితో అనేకమంది సినీ ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అయితే మన సినిమా రంగం నుంచి తెలిపే అభినందనలు ఇంకొంచెం స్పెషల్‌గానే ఉంటాయి. పైగా ఓ రాజకీయ పార్టీ సంబంధించిన హీరో అయితే అది ఇంకా ప్రత్యేకం. అలా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ట్వీట్ కోసం అభిమానుల్లో ఒక అంతర్మథనమే జరిగింది. ఈ క్రమంలో నిన్న కాకుండా ఈరోజు ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్‌తో ఒక్కసారిగా అందరిలో ఒక కొత్త ఊపుని తీసుకొచ్చింది. చంద్రబాబు, లోకేష్, బాలయ్య అలాగే పురందరేశ్వరి గార్లకి కూడా అభినందనలు చెప్పడం నారా, నందమూరి అభిమానుల్లో ఓ రేంజ్‌లో హై ని ఇచ్చింది. దీంతో వారి ఆనందానికి ఇప్పుడు అవధులు లేవు. మొత్తానికి అయితే ఒక్క ట్వీట్ తో తారక్ టోటల్ అభిమానులకి క్రేజీ హై ని అందించాడు అని చెప్పాలి.

లీల




# ‘గేమ్ ఛేంజర్’ను పది రోజుల్లో ముగించనున్న గ్లోబల్ స్టార్..?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘గేమ్ ఛేంజర్’ మూవీలో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా మూవీగా భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో చరణ్ ఓ ఐఏఎస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. ఇప్పటికే మెజారిటీ షూటింగ్ ను ముగించుకున్న ఈ సినిమాపై తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ వార్త వినిపిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ను రామ్ చరణ్ మరో 10 రోజుల్లో ముగించేందుకు ప్లాన్ చేస్తున్నాడట. దీంతో ఆయన పాత్రకు సంబంధించిన పూర్తి షూటింగ్ ముగుస్తుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఆయన పాత్ర పవర్ఫుల్ గా ఉండనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాలో అందాల భామ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోండగా, అంజలి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఎస్.జె.సూర్య ఈ మూవీలో విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో భారీ క్యాస్టింగ్ ఉండనుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు భారీ బడ్జెట్ తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి జరగండి.. జరగండి.. అనే సాంగ్ రిలీజ్ కాగా దానికి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది.

# బ్రహ్మాజీ.. ఆ తప్పు చేయొద్దట!

ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం ఏదో తేలిపోయింది. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అయితే, ఈ క్రమంలో టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. పండగ చేసుకుంది చాలు.. వెళ్లి పని చేసుకోవాలంటూ ఆయన చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం ఆయన పుష్ప 2 షూటింగ్ లో బిజీగా ఉన్నట్లుగా తెలిపారు. ప్రజలు కూడా తిరిగి తమ పనులకు వెళ్లాలని.. అందరికీ కావాల్సిన ఫలితాలు వచ్చేశాయని.. ఎంజాయ్ చేసింది చాలని.. ఏపీ ప్రస్తుతం సేఫ్ హ్యాండ్స్ లో ఉందని.. అందరూ తమ భవిష్యత్తుపై ఫోకస్ చేయాలని.. ఓడిన వారిని ట్రోల్ చేయడం మానేయాలని అన్నారు. వాళ్లు తప్పు చేశారని.. మళ్లీ మీరు అదే తప్పు చేయకూడదు కదా.. అంటూ బ్రహ్మాజీ తన ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. అయితే ఎన్నికల ఫలితాలు ముగిశాక ఇంకా ట్రోలింగ్ చేస్తున్న వారిని ఉద్దేశించిన బ్రహ్మాజీ ఈ ట్వీట్ చేశారు.



# ‘అగ్నిపథ్’ను సమీక్షించాలి



**న్యూఢిల్లీ :** కేంద్రంలో మూడోసారి టిడిపి, జెడియు మద్దతుతో ఏర్పాటు చేయబోతున్న బిజెపికి బీహార్ సిఎం నీతీశ్ కుమార్ పార్టీ నుంచి అప్పుడే భారీ డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ పథకాన్ని సమీక్షించాలని జెడియు నేత కెసి త్యాగి అన్నారు. ఆ పథకాన్ని చాలా మంది వ్యతిరేకించారని చెప్పారు. ఎన్నికల్లో దాని ప్రభావం పడిందని తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో కెసి త్యాగి ఈ వ్యాఖ్యలు చేశారు. ‘అగ్నివీర్ పథకంపై ప్రజలకు అభ్యంతరాలు ఉన్నాయి. ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించాయి. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారు’ అని త్యాగి గుర్తు చేశారు. యూనిఫాం సివిల్ కోడ్‌కు జెడియు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ వివిధ పార్టీల నేతలను సంప్రదించి తీర్మానం చేయాలని కోరారు. దీంతో పాటు బీహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలపైనా జెడియు తన డిమాండ్లను బిజెపి అధిష్ఠానం ముందు ఉంచినట్లు సమాచారం. కాగా, దేశంలోని ఏ పార్టీ కూడా కులగణనను వ్యతిరేకించలేదని కెసి త్యాగి తెలిపారు. ఈ విషయంలో బీహార్ అన్ని రాష్ట్రాలకు మార్గం చూపిందని చెప్పారు. ప్రధాని కూడా వ్యతిరేకించలేదని, కులగణన అవసరమని వెల్లడించారు. దానిని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్తామని పరోక్షంగా తెలిపారు. బీహార్‌కు ప్రత్యేక హోదా దక్కాలనేది తమ హృదయాల్లో ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు.

# కర్నాటక మంత్రి రాజీనామా



**బెంగళూరు :** ప్రభుత్వ కార్పొరేషన్ నుండి అక్రమంగా నిధులు బదిలీ చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్నాటక యువజన సాధికారత, క్రీడల శాఖ మంత్రి బి.నాగేంద్ర తన మంత్రి పదవికి రాజీనామ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు గురవారం రాజీనామా లేఖను అందజేశారు. రాజీనామా చేయాలని తనపై ఎవరూ ఒత్తిడి తీసుకురాలేదని, తన ఆత్మసాక్షికి అనుగుణంగా, ప్రజలు తప్పుదోవ పట్టొద్దనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు నాగేంద్ర వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌కు , తమ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు ఇబ్బంది కలిగించవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నానని మీడియాకు తెలిపారు. ఇప్పటికే సిట్ దర్యాప్తు చేస్తుందని, స్వేచ్ఛగా దర్యాప్తు జరగాలనే తానంతట తాను తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. బళ్ళారి రూరల్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎంఎల్‌ఏగా ఉన్న నాగేంద్ర పేరు కర్నాటక వాల్మీకి షెడ్యూల్డు ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి అక్రమంగా నిధులు బదిలీ అంశం, ఆత్మహత్య చేసుకున్న ఆ సంస్థ సూపరింటెండెంట్ పి.చంద్రశేఖర్ రాసిన ఆత్మహత్య లేఖ ద్వారా వెలుగులోకి వచ్చింది. కార్పొరేషన్‌కు చెందిన రూ.187 కోట్లు అక్రమంగా బదిలీ అయ్యాయని, అందులో రూ.88.62 కోట్లు ప్రముఖ ఐటి కంపెనీల ఖాతాలకు, హైదరాబాద్ కేంద్రంగా పని చేసే సహకార బ్యాంకుకు బదిలీ అయ్యాయని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. మంత్రి మౌఖిక ఆదేశాల మేరకు నిధుల బదిలీ జరిగిందన్నారు.

# సుప్రీం ఆదేశంతో ఢిల్లీ ప్రజలకు తాగునీరు

## నేడు హిమాచల్ నుండి మిగులు జలాలు విడుదల




**న్యూఢిల్లీ :** తీవ్రమైన మంచినీటి సమస్యతో సతమతమవుతున్న ఢిల్లీ నగరానికి 137 క్యుసెక్కుల మిగులు నీటిని శుక్రవారంనాడు విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారంనాడు ఆదేశించింది. మంచినీరు విడుదల చేసే విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేదనీ, రాజకీయాలు చేయవద్దని కూడా జస్టిస్ పి.కె.మిశ్రా, జస్టిస్ కె.వివిశ్వనాథన్‌లతో కూడిన వేసవికాల ధర్మాసనం స్పష్టం చేసింది. ఒక క్యుసెక్కు నీరు అంటే 28.317 లీటర్ల నీరు. ఒక సెకనుకు ఒక క్యూబిక్ అడుగు వంతున ప్రవహిస్తుంది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మిగులు నీటిని విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిందని ధర్మాసనం పేర్కొంది. “ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మిగులు నీరు విడుదల చేయడంలో ఎలాంటి అభ్యంతరం లేదనందువల్ల, ప్రభుత్వం మిగులు నీరు విడుదలకు సిద్ధంగా ఉన్నందువల్ల 137 క్యుసెక్కులు విడుదల చేయాలని తాము ఆదేశించినట్లు ధర్మాసనం పేర్కొంది. ఎగువన ఉన్న హిమాచల్ ప్రదేశ్ ను డి ఈ నీరు వజీరాబాద్ ద్వారా ప్రవహించి హత్నికుండ్ బ్యారేజీకి, ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ విషయాన్ని అత్యవసర అంశంగా పరిగణించిన ధర్మాసనం ఈ తక్షణ ఆదేశాలు జారీ చేసింది. అప్పర్ యమునా రివర్ బోర్డు (యువైఆర్‌బి) హత్నికుండ్‌కు వచ్చే నీటిని లెక్కగట్టాలని ఆదేశించింది. ఢిల్లీ ప్రజలకు త్రాగునీరు ఈ విధానం వల్ల సులభంగా అంబాటులోకి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు కార్యాచరణ నివేదికను కూడాఈనెల 10వ తేదీ నాటికి కోర్టుకు సమర్పించాలన కూడా ఆదేశించింది. ఢిల్లీకి త్రాగు నీరు కొరత ఏర్పడిందనీ, అందువల్ల హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు పై విధంగా ఆదేశాలు ఇచ్చింది. ఈనెల 3న కేసు విచారణ సందర్భంగా, ఈ సమస్య పరిష్కారానికి వెంటనే 5వ తేదీన అత్యవసర సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అప్పర్ యమునా రివర్ బోర్డుకు ఆదేశించింది. 1995లో ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ నదిలో ప్రవహించే నీటిని సంబంధిత రాష్ట్రాలకుఈ బోర్డు సమానంగా పంచుతుంది.

### ఇది ప్రజా విజయం: అతిష్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 137 క్యుసెక్కుల మిగులు నీటిని విడుదల చేసేందుకు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించడం ప్రజల విజయమని ఢిల్లీ రాష్ట్ర నీటి వనరుల శాఖామంత్రి అతిష్ వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పు ప్రజా విజయమని అన్నారు. ఎక్స్ వేదికగా అతిష్ ఒక పోస్టింగ్ పెడుతూ, “గౌరవనీయ సుప్రీంకోర్టుకు ఇవే నా వందనాలు. ఈ అసాధారణమైన త్రాగునీటి సమస్య సమయంలో సుప్రీంకోర్టు ఢిల్లీ ప్రజల పక్షాన నిలబడింది, అన్నిటికీ అతీతంగా అందరూ సమన్వయ కృషి చేయడానికి ఇదే తగిన సమయం, ఈ తీర్పు ఢిలీ ప్రజల జలహక్కును ప్రతిబింబించింది” అని పేర్కొన్నారు. హర్యానా ప్రభుత్వం ఢిల్లీ నగరానికి నీరు విడుదల చేయడం లేదనీ, మిగులు నీటిని తన వద్దనే పెట్టుకుందనీ, దీనివల్ల ఢిల్లీ సమస్యలో పడిందనీ తొలుత మంత్రి విమర్శించారు.

# ‘కోటా’ లో మరో ఆత్మహత్య

## తొమ్మిదో అంతస్తు నుండి దూకిన బాలిక

**కోటా (రాజస్థాన్):** కోచింగ్ కేంద్రాలకు నిలయమైన రాజస్థాన్ కోటా నగరంలో 18 ఏళ్ళ బాలిక తొమ్మిదో అంతస్తునుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నీట్‌లో సీటు కోసం పోటీ పడుతున్న బాలిక కోటాలో శిక్షణ పొందింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఏ) నీట్-యుజీ ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో బగిషా తివారీ (18)కి మొత్తం 720 మార్కులకుగాను 320 మార్కులు మాత్రమే వచ్చాయి. బుధవారం నాడు బాలిక ఇనిస్టిట్యూట్‌కు వెళ్ళి వచ్చిన తర్వాత మధ్యాహ్నం మరణించింది. ఈ ఘటనతో ఈ ఏడాది ఈ విధంగా కోటాలో ఆత్మహత్యలుగా సందేహిస్తున్న విద్యార్థుల మరణాలసంఖ్య పదికి చేరుకుందని పోలీసులు గురువారం చెప్పారు. మధ్యప్రదేశ్ రేవా నుండి వచ్చిన బగిషా తివారీ కోటలో గడచిన మూడు సంవత్సరాలుగా నీట్ శిక్షణ పొందింది. ఫలితాలు వెల్లడయ్యాక ఆమె నివసిస్తున్న భవంతి పైనుండే దూకి మరణించింది. ఈ భవంతిలో బాలిక తన తల్లి సోదరుడుతో కలిసి ఐదవ అంతస్తులో నివసిస్తున్నది. బగిషా తొమ్మిదవ అంతస్తుకువెళ్ళి అక్కడి నుండి కిందకు దూకింది. మూడు సంవత్సరాలుగా మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్‌కోసం ఆమె శిక్షణ పొందుతున్నది. బాలిక 12వ తరగతి చదువుతున్నది జెఇఇ సీటును ఆశిస్తున్నదని జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరినారాయణ్ శర్మ పిటిఐకి చెప్పారు. ఘటన అనంతరం ఆమెను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. చికిత్స చేస్తుండగా గంట వ్యవధిలోనే మరణించింది. పోస్టుమార్టం అనంతరం పోలీసులు ఆమె మృతదేహాన్ని బంధువులకు స్వాధీనం చేశారు. బాలిక మరణవాంగ్మూలం రాసిందా? అనే విషయాన్ని పోలీసులు ఇంకా తెలుసుకుంటున్నారు. మార్చురీ వెలుపల బాలిక తండ్రి వినోద్ తివారీ మాట్లాడుతూ, ఫలితాలు వచ్చాక బాధ పడవద్దని, ధైర్యంగా ఉండమని తాను ముందుగానే హితవాక్యాలు చెప్పానని పాత్రకేయులతో అన్నారు. ఐతే బాలిక ఆత్మహత్య చేసుకున్న సిసిటివి ఫూటేజీలను స్థానిక వార్తా ఛానళ్ళు ప్రసారం చేయడంతో వారిపై క్రిమినల్ కేసులు పెడతామని కోటాసిటీ పోలీస్ సూపరింటెండెంట్ అమృత దుహాన్ హెచ్చరిక చేశారు.

# మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి విదేశీ నేతలు

**న్యూఢిల్లీ :** దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ మహోత్సవానికి విదేశీ నేతలు హాజరుకానున్నారు. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ అధినేతలకు మన ప్రభుత్వం నుంచి ఆహ్వానాలు అందవచ్చని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షులు రణిల్ విక్రమ్ సింఘే, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ 'ప్రచండ', భూటాన్ ప్రధాని షెరింగ్ తొబ్గే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్‌నాథ్, హాజరు కానున్నట్టు తెలుస్తోంది. శ్రీలంక అధ్యక్షులు రణిల్ విక్రమ్ సింఘేకు ఇప్పటికే ఆహ్వానం అందిందని శ్రీలంక అధ్యక్షుడి మీడియా కార్యాలయం వెల్లడించింది. దానిని తమ అధ్యక్షుడు అంగీకరించారని తెలిపింది. అలాగే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో మోడీ ఫోనులో మాట్లాడారని ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారని దౌత్యవర్గాలు తెలిపాయి. పొరుగు దేశమైన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు మాత్రం ఇంకా మోడీ నుంచి ఆహ్వానం అందలేదు. జూన్ 10 వరకు చైనా పర్యటనలో షెహబాజ్ ఉంటున్నందున జూన్ 8 నాటి ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరు కాలేకపోవచ్చని తెలుస్తోంది. 2014లో మోడీ మొదటిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌తోపాటు సార్క్ నేతలంతా పాల్గొన్నారు.

### అమెరికా అధ్యక్షుడు బైడెన్ నుంచి మొట్టమొదటి అభినందనలు

ప్రపంచ అగ్రనేతల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ మొట్టమొదట ప్రధాని మోడీని అభినందించారు. మూడో సారి ప్రధానిగా విజయం సాధించడంపై మోడీకి, బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఉభయ దేశాల మధ్య సంబంధాల్లో కొత్త ప్రభుత్వం నుంచి మరింత ఊపు అందుకోగలదని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అమెరికా తరఫున బైడెన్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివాన్ హాజరు కానున్నారు. ఏప్రిల్‌లోనే భారత్‌లో పర్యటించాలనుకున్న సుల్లివాన్ ఇరాన్-ఇజ్రాయెల్ సంక్షోభం, పన్నూన్ సంఘటన కారణంగా పర్యటన వాయిదా పడింది. ఈమేరకు శ్వేతభవనం మోడీ విజయం చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ ఫోన్ ద్వారా ప్రకటించింది.

### కెనడా ప్రధాని ట్రూడో అభినందనలు

ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడీ విజయం సాధించడంపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అభినందనలు తెలియజేశారు. ‘ఎన్నికల్లో విజయం సాధించినందుకు ప్రధాని మోడీకి అభినందనలు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత ముందుకు వెళ్లేలా మోడీ ప్రభుత్వంతో కలిసి కెనడా ప్రభుత్వం పనిచేస్తుంది. మానవ హక్కులను , వైవిధ్యాన్ని, చట్టాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తాం’ అని ట్రూడో తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ట్రూడో మోడీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# నష్ట పరిహారం ఇచ్చినంతమాత్రాన శిక్ష తగ్గదు : సుప్రీం

**న్యూఢిల్లీ :** బాధితుడికి నష్ట పరిహారం చెల్లించినంత మాత్రాన నేరంచేసిన వ్యక్తికి శిక్ష తగ్గదని సర్వోన్నత న్యాయస్థానం గురువారంనాడు స్పష్టం చేసింది. నష్టపరిహారం చెల్లించిన నేరస్థుడికి శిక్ష తగ్గించే విషయాన్ని ఒకవేళ పరిశీలించినట్లయితే ‘నేరన్యాయ పాలనావిధానం’పై అది వినాశకరమైన ప్రభావం చూపిస్తుందని జస్టిస్ జె.బి.పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఒక క్రిమినల్ కేసులో బాధితుడికి నష్టపరిహారం చెల్లించడం అంటే నష్టపోయిన లేదా గాయపడిన వారికి దాడి చేసిన లేదా నష్టం కలిగించిన వారు పునరావాసం కల్పించేందుకు సహాయం చేయడంతప్ప శిక్ష తగ్గించడానికి అది పరిష్కారం కాదని పేర్కొంది. ఒకవేళ ఈ లెక్కన చూస్తే బాగా పర్సులో డబ్బులు ఉన్న ధనవంతులు తమ జీవన మార్గంలో నేరాలు చేసినప్పుడు న్యాయాన్ని కొనుగోలు చేస్తారని, ఇదంతా నేర నియంత్రణకు, నేర విచారణకు జరిగే మౌలికమైన ప్రయోజనాలను ఓడించడమే అవుతుందని ధర్మాసనం పేర్కొంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి)లోని సెక్షన్ 357 ప్రకారం శిక్షలు విధించేందుకు తీర్పులు చెప్పేసమయంలో బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలనే ఆదేశాలు ఇవ్వడానికి కోర్టుకు హక్కులు ఉంటాయని ధర్మాసనం పేర్కొంది.

# ఎస్‌పి, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రియాంక గాంధీ ధన్యవాదాలు

**న్యూఢిల్లీ :** ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఐక్యంగా పోరాడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన ఇండియా కూటమిలోని ఎస్‌పి, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఆయన సతీమణి డింపుల్ యాదవ్, ఎస్‌పి రాజ్యసభ సభ్యులు రామ్‌గోపాల్ యాదవ్‌కు ‘ఎక్స్’ ద్వారా ఆమె అభినందనలు తెలిపారు. కష్టపడి పని చేసిన సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో మనం కలిసి చారిత్రక యుద్ధం చేశామని, క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్, ఎస్‌పి కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం, రాజ్యాంగంపై గొంతు విప్పారని అన్నారు. బెదిరింపులు, అణిచివేతలను ఎదుర్కొని ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో ఐక్యంగా నిలబడి , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించారని తెలిపారు. మీ అందరి కష్టం ఫలితంగా ప్రజలు తమ నిబద్ధత, ఐక్యతపై విశ్వాసం చూపించారని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఇండియా కూటమి 43 స్థానాలు (ఎస్‌పి–37, కాంగ్రెస్ – 6), ఎన్‌డిఎకు 36 స్థానాలు( బిజెపి–33, ఆర్‌ఎల్‌డి – 2, అప్నాదళ్(ఎస్) – 1) గెలుచుకున్నాయి.